

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

24-30, జనవరి, '86
రూ. 2-50



విచిత్ర యదార్ధ గాథ

మీ పాపాయి భావి పెరుగుదలకు ఆధారం మొదటి ఏడాది అతడికి లభించే పౌష్టిక ఆహారం.



పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం మీ పాపాయి యొక్క సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదలకు అవసరమైన పోషణ అందజేస్తుంది.

పాపాయికి అతడి మొదటి ఏడాది లభించే పోషణ అత్యంత మహత్వపూర్ణమైనదని డాక్టర్ల మరియు పౌష్టిక ఆహార శాస్త్రవేత్తల అభిప్రాయం.

మీ పాపాయి పోషణ అవసరాలను దృష్టిలో వుంచుకొని గ్లాక్సోవారు ప్రత్యేకంగా తయారు చేశారు పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం

ఫారెక్స్ పాపాయి పెరుగుదలకు ఎంతో అవసరమైన ప్రొటీన్లతో సమృద్ధమైనది ఇందులో ఆరోగ్యవంతమైన రక్తం కోసం అదనంగా ఐరన్ కలదు సరియైన నిష్పత్తిలో కాల్షియం మరియు ఫాస్ఫరస్ కల్గివున్నది—గట్టి పళ్లు మరియు ఎముకలకోసం ఇవి అత్యావశ్యక తత్వములు

దాదాపు నాల్గవ నెల నుండి మీ పాపాయికి పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం ఇవ్వండి

రుచికరమైన ఫారెక్స్‌ను మీ పాపాయి ఎంతో ఇష్టపడుతాడు. రోజు-రోజు ఎలా సంతోషంగా పెరుగుతాడో గర్వంగా చూడండి




ప్రేమతో గ్లాక్సో నుండి!


ఈనాటి సాంకేతిక నిపుణుల
అత్యంత అధునాతనమైన
మహాద్భుతసృష్టి
కాలానుగుణ్యంగా, రూపొందించిన
అద్భుత సృష్టి – డిజియానా.
అందరికీ అందుబాటులో వున్నై!
డిజియానా
స్పష్టతకు ప్రాణం! ఉత్కృష్టతకు జీవం!!
ron/ai/85

ఉత్పత్తి కంటే లాభాలే పెరిగాయి!

న్యూఢిల్లీ లేఖ




డా. జయదుబాషి

విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ని చూస్తే నాకు జాలి వేస్తున్నది ఆయనకి ఏమైందో నాకు తెలియటం లేదు బహుశ మతిచెడి ఉండవచ్చు తమకి పరిస్థితులు అనుకూలించనప్పుడు రాజకీయవాదులు అప్పుడప్పుడు కొన్ని పనులు చెయ్యడం మామూలే పరిస్థితులు ఆయనకి అనుకూలంగా లేవన్నది మాత్రం వాస్తవం ఆర్థిక వ్యవస్థ తిరిగి మామూలు స్థితికి వచ్చిందని ఆయన వెళ్ళిన చోటల్లా చెబుతున్నారు అంటే దానికి అర్థం తమ నాయకుడి తల్లి హయాంలో అది సరిగాలేదనే కదా'దరలు అదుపులో ఉన్నాయంటున్నారాయన సంవత్సరం పూర్తయిపోయిన ఈ సమయానికి పరిస్థితి ఎలా ఉన్నది ఆయనకి తెలిసే ఉండాలి దరలు తప్ప ఆర్థిక వ్యవస్థ ఏమాత్రం అభివృద్ధి చెందలేదని ఆయనకి ఈపాటికి తెలిసే ఉంటుంది వాణిజ్యవేత్తలకి ముఖ్యంగా పెద్ద పెద్ద వాణిజ్య సంస్థలకి ఆయన చేసిన సహాయానికి బదులుగా తీవ్రమైన ఆశాభంగం కలిగిందాయనకి అందుకే ఆయన వాటిపై ధ్వజమెత్తారు ఇక్కడొక దాడి అక్కడొ దాడి తమ రెవెన్యూ కలెక్టర్ల పైన ఆదాయపుపన్ను అధికారుల మీద కూడా దాడులు జరిపించారు ఇదంతా తమ నిజాయితీని లోకానికి చాటటానికే

శ్రీ సింగ్ నిజాయితీ పరులు కాకపోతే ఈ దాడులకి ఒకే ఒక కారణం ఉందని చెప్పేవాడిని ఆ కారణం మామూలుగా ఉండేదే అదే అంతకన్నా ఇంకేమిటి ఉంటుంది? ఈ దాడులు అనుమానాన్ని కలిగించే రీతిలో అస్సాం ఎన్నికల ముందు కాంగ్రెసు శత వార్షికోత్సవాల పేరున బొంబాయిలో జరిగిన తమాషాకి ముందుగా నిర్వహించబడినాయి అస్సాంలో వోటరుకి రు 5 చొప్పున లెక్క వేసినా ఎంత అయి ఉంటుందో ఆలోచించండి బొంబాయి తమాషాకి దాదాపు 50 కోట్ల రూపాయలు ఖర్చు ఉంటుంది ఈ డబ్బంతా ఎక్కడి నించి వచ్చిందో? మామూలుగానే వాణిజ్యవేత్తల నించే వచ్చి ఉంటుంది అందులో సందేహం లేదు అయితే అది ఈ దాడుల వల్ల రాలేదు కిర్లోస్కర్‌లు కాంగ్రెసుతో ఎప్పుడూ అంత స్నేహంగా లేరు కానీ అయిష్టం గానే తాము అధికార పార్టీకి డబ్బు ఇచ్చినట్లు శ్రీ కిర్లోస్కర్ చెప్పారు బజాజ్ విషయం నాకు తెలియదు అయితే రామకృష్ణ బజాజ్ తండ్రి మహాత్మాగాంధీకి చాలా సన్నిహితంగా ఉండేవారు ఆయన అంటే నెహ్రూకి ఇష్టం ఉండేదో లేదో నేను చెప్పలేను బజాజ్ కిర్లోస్కర్‌లు నెహ్రూ కుటుంబంతో కన్నా మొరార్జీదేశాయితోనే సన్నిహితంగా ఉన్నారు ఈ దాడుల వెనుక రాజకీయ దురుద్దేశం ఏమీ లేదని శ్రీ సింగ్ స్వయంగా చెప్పారు అధికార పక్షానికి మద్దతుదారులైన ప్రముఖ మద్య పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యా ప్రఖ్యాత కన్నడ నటుడు రాజ్‌కుమార్‌ని కూడా ఈ దాడులనించి మినహాయించలేదు శ్రీ సింగ్ ఏమి చెప్పినప్పటికి వాళ్ళు బహుశ ఇంతకు పూర్వంలా ముందుకు రాకపోవటమే దానికి కారణం అయి ఉండవచ్చు ప్రభుత్వం పెద్ద వాణిజ్య సంస్థలని నమ్మటం లేదు అలాగే వాణిజ్య సంస్థలు కూడా ప్రభుత్వంపై విశ్వాసాన్ని ఉంచటం లేదనుకోవచ్చు ఈ సంస్థల అధినేతలు ప్రభుత్వానికి అనుకూలంగా లేరన్న అనుమానమే దానికి కారణం అయి ఉండవచ్చు

తమ సరికొత్త ఆర్థిక విధానం సత్ఫలితాలని ఇవ్వకపోవటం శ్రీ సింగ్‌కి చాలా బాధ కలిగించింది ఇప్పటి పరిపాలనలో ప్రతిది కొత్తే సూర్యుడు తూర్పున ఉదయించినా వాళ్ళు అదొక కొత్త విషయంగా చెప్తారు ఎక్కువ వివరాలతో నేను పాఠకులకి విసుగు పుట్టించదలుచుకోలేదు కాని రాజీవ్‌గాంధి దాదాపు సున్నా స్కోరుతో సంవత్సరాన్ని ప్రారంభించారు ఆహారధాన్యాల విషయంలో అసలు అభివృద్ధి అన్నదే లేదు అధికారులు తప్పుడు లెక్కల తయారీలో తీరిక లేకుండా ఉండటమే అందుకు ఒక నిదర్శనం 1984-85 లో పండినది 15 కోట్ల టన్నులు కాదని 14.6 కోట్ల టన్నులేనని ఈమధ్యే వాళ్ళు అన్నారు అందువల్ల 1985-86 అంతకంటే మెరుగుగా ఏమీ ఉండదు ఇంకా నాసిగానే ఉంటుంది మొత్తం జాతీయ ఉత్పత్తి అభివృద్ధి రేటు ఈ ఏడాది దాదాపు 2 శాతం కంటే ఎక్కువ ఉండకపోవచ్చు అందువల్ల తలసరి లెక్కలని బట్టి చూసినా ఎటువంటి అభివృద్ధి లేనందువల్ల ఈ ఏడాది చివరికి సగటు భారతీయుడి స్థితి మరింత దిగజారిపోతుంది ఇదే ఆర్థికపరమైన అద్భుతం అయితే అలాంటివి మనకి సాధ్యమైనంత తక్కువగా ఉంటేనే మంచిది

ప్రపంచం సగటు లెక్కల సూత్రాల మీద నడవదు కొద్దిమంది చేతి నిండా డబ్బు చేసుకోవటం గొప్పే కావచ్చు వారిలో ఎక్కువ మంది అధికార పక్షంలోని రాజకీయవాదులు వారి బంధువులు ఉంటారు సంపన్నులకి ఇటువంటి మంచి అవకాశం ఎప్పుడూ రాలేదు వాళ్ళిప్పుడు శ్రీ వి. పి. సింగ్ బడ్జెట్ దయవల్ల ఇదివరకటి కన్నా తక్కువ పన్నులు కడతారు తలుచుకున్నప్పుడల్లా విదేశయానాలు చేస్తారు దిగుమతి విధానాలని కూడా సడలించడం వల్ల ఇప్పుడు వాళ్ళింతకు ముందు కంటే ఎక్కువగా విదేశీ వస్తువులని కొంటారు దాదాపు ప్రపంచం అంతా వారి కాళ్ళ




వచ్చిన పొట్టను వదిలించుకోండి సులభంగా. అసహ్యంగా కనిపించడం మానేసి నాజూగ్గా అవండి.

కొత్తది! భారత దేశంలో మొదటిసారిగా

బుల్‌వర్కర్ వారి **కొత్త టమ్మీ ట్రిమ్మర్** పెరిగిన పొట్టను తగ్గించేందుకు 3 విధాల వేగంగా పనిచేసి మీ రూపాన్నే మార్చేస్తుంది! ఇది నిజం! ఉబ్బే మీ పొట్టను చదును చేసుకోవచ్చు! అందుకు రోజుకు 5 నిమిషాలు చాలు!



ఇదిగో రుజువు!



ముందు



తర్వాత

100% డబ్బు వాపస్‌కు గ్యారంటి

మీకు ప్రపంచమంతా పరీక్షింపబడిన ఈ ట్రిమ్మర్ పై నమ్మకం కలిగేందుకోసం, మా బాధ్యత మీద మీ ఇంట్లో దీన్ని గ్యారంటీగా, ఉచితంగా పరీక్షించమని సవాలు చేస్తున్నాం టమ్మీ ట్రిమ్మర్‌తో పనిని రోజుకు ఓ 5 నిమిషాలపాటు. 14 రోజులు చేసి చూడండి ఆ తర్వాతగానీ, మీకు నాజూగ్గా, హాయిగా, యవ్వనం చిందిస్తున్నట్టు అనిపించకపోతే మీరు చెల్లించిన ధర పూర్తి వాపస్ (పోస్టేజి, రవాణా ఖర్చులు మినహా) కొరకు మాకు అన్నింటినీ తిరిగి పంపెయ్యండి ఏ ప్రశ్నలూ మేం వెయ్యం!

రోజుకి కొద్ది నిమిషాలు వచ్చే తేలికైన ఐసోదోనిక్ కదలికల విప్లవాత్మకమైన కార్యక్రమమే **కొత్త టమ్మీ ట్రిమ్మర్** మీ రూపంలో అనవసరంగా ఎదిగినట్టనిపించే భాగాలను నాజూగ్గా రూపొందించి మీలో యవ్వనానుభూతిని, ఆరోగ్యానుభూతిని, నాజూగ్గా రూపొందామన్న అనుభూతిని—ఈ మధ్య సంవత్సరాలలో ఎన్నడూలేని ఆ అనుభూతిని—ఇంచుమించుగా హఠాత్తుగా పొందే అవకాశం! ఇది రుజువైన నిజం!

మామూలు పద్ధతులకన్న **టమ్మీ ట్రిమ్మర్** ఫలితాలను త్వరితంగా ఇస్తుందని పరీక్షలు రుజువు చేసాయి

టమ్మీ ట్రిమ్మర్ మీ పూర్తి రూపాన్ని తీర్చిదిద్దుతుంది పొట్టను చదును చేస్తుంది తొడలను నాజూగ్గా రూపొందిస్తుంది. మీరు మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. మీలో గొప్ప నమ్మకం కలిగించేలా మీ ఆకృతిని మారుస్తుంది. అన్ని వయస్సులలో పురుషులకూ, స్త్రీలకూ కూడా అమోఘంగా పనిచేయగలదిది.

టమ్మీ ట్రిమ్మర్ కొత్త, అమోఘమైన, సులభంగా చేయదగిన కార్యక్రమం మొట్టమొదటి నాటి నుండే చూసి అనుభవించి, కొలుచుకో గల ఫలితాలనిచ్చే కార్యక్రమం

ఏ గొడవా లేకుండా ఒక 14 రోజులపాటు వాడి చూడండి ఆ 14 రోజులలో **టమ్మీ ట్రిమ్మర్** బజార్లో దొరికే వాటిలో త్వరితమైన అమోఘమైన కార్యక్రమం అని మీకు నమ్మకం కుదరకపోతే దానిని మాకు వెంటనే డబ్బు వాపస్ (రవాణా, నిర్వహణ ఖర్చులు మినహా) వాపస్ కొరకు పంపెయ్యండి ఏ ప్రశ్నలూ వేయబడవు

అన్ని స్పోర్ట్స్ దుకాణాలలో దొరుకును లేక వి.పి.పి ద్వారా రూ 224/- కు దొరికే చోటు
బుల్‌వర్కర్, డిపార్ట్‌మెంట్ టిటి-311 ఆర్ ఆర్/88 మెహతా మహల్ 15 మేథ్యూ రోడ్ బొంబాయి 400 004



ఉచితంగా దీన్ని 14 రోజులు ఇంట్లో వాడి రుజువు చేసుకోండి.

నేడే ఈ కూపన్‌ని పోస్ట్ చేయండి

TT 311 RR
SW 49

బుల్‌వర్కర్ మెహతా మహల్ 15 మేథ్యూ రోడ్ బొంబాయి 400004

నాకు వెంటనే ఇంట్లో ఉచితంగా 14 రోజులు పరీక్షా సదుపాయం క్రింద టమ్మీ ట్రిమ్మర్‌ని పంపండి ఫలితాలతో నాకు పూర్తి సంతృప్తి కలగకపోతే పరీక్షా సమయం ముగిసేలోగా అన్నింటినీ తిప్పి పంపి వెంటనే డబ్బు వాపస్ (రవాణా నిర్వహణ ఖర్చులు మినహా) కొరకు నేను కోరవచ్చును

సరైన గడిలో ☑ టిక్ చేయండి

☐ రిజిస్టర్డ్ పోస్ట్ పార్సిల్‌లో పంపండి నేను రూ 224/-కు (బుల్‌వర్కర్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిందిగా) డ్రాఫ్ట్/ఐ పి ఓ /ఎం ఓ ద్వారా పంపుతున్నాను దాని నం తేదీ

☐ వి పి పి ద్వారా పంపండి అందుకోగానే నేను పోస్ట్‌మ్యాన్‌కి రూ 224/- చెల్లిస్తానని హామీ ఇస్తున్నాను

పేరు ______________________

ఎడ్రసు ______________________

____

పిన్ ____________ సంతకం ____________



కలల అలల మంచు తెరలంత పల్చన

పొగమంచుకన్నా పల్చన ఎగిరే ఈకకన్నా తేలిక, అదే మీరు కోరే నిశ్చింత నిస్తుందిక డ్యూరెక్స్ ఫెదర్ లైట్ అంతఃరరాష్ట్రీయ కాండోము లిప్పుడు ఇండియాలో లభిస్తున్నాయి

ప్రపంచానికి తెలిసిన అతి తేలికైన, సున్నితమైన సంరక్షణను తెలిసికోవడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము



అతి పల్చనిది

ఫెదర్‌లైట్

ఇది జగమెరిగిన గొప్ప అనుభవం



MAA (S) LRDF 2

న్యూఢిల్లీ లేఖ


దగ్గరికి వస్తుంది బడ్జట్ కూడా ఈ వర్గం వారికి లాబసాటిగా ఉండేందుకే రూపొందించబడి ఉంటుంది ఉత్పత్తికి అబివృద్ధికి అది దోహదకారి అవుతుందని బావింపబడింది కానీ అలాంటిదేమి జరగలేదు పారిశ్రామిక ఉత్పత్తిలో అబివృద్ధి దాదాపు శూన్యం అయినా లాబాలు మాత్రం బాగా పెరిగాయి షేర్ మార్కెట్ కళకళలాడటమే అందుకు నిదర్శనం ఉత్పత్తి కోసం వినియోగింపబడని ఈ డబ్బు ఎక్కడికి పోతున్నదన్నది ఎవరికైనా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది


ఈ డబ్బులో ఎక్కువ బాగం దేశం నించి బయటిక పోతున్నది తమ డబ్బుకి ఇక్కడ బద్రత లేదని సంపన్నులు బావించినప్పుడు అలాగే జరుగుతుంటుంది కొండలా పేరుకుపోయిన అప్పు బ్రెజిల్ మెక్సికో వంటి దేశాల ఆర్థిక వ్యవస్థని అణగదొక్కుతున్నదని మనం వింటూ ఉంటాము అబివృద్ధి పేరిట ఈ దేశాలు ప్రపంచ బాంక్ మరికొన్ని ఇతర అంతర్జాతీయ సంస్థల నించి అప్పు తీసుకొంటాయి అలా తీసుకొన్న డబ్బు రాజకీయవాదులు వాణిజ్యవేత్తల ద్వారా దేశంలో నించి బయటికి వెళ్లి న్యూయార్క్ జ్యూరిచ్‌లలో ఉన్న బాంక్‌లలో జమ అవుతున్నది బారతదేశంలో కూడా అదే జరుగుతున్నది ఒక అంచనా ప్రకారం బారతీయులకి విదేశాలలో రు 25 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం ఉన్నట్లు తెలుస్తున్నది అంటే అది మన అదికారికమైన విదేశీ మారకద్రవ్యం నిల్వల కన్నా నాలుగు రెట్లు ఎక్కువ మన మొత్తం విదేశీ ఋణం కంటే కూడా అదికం విదేశాలలో కూడా మనకి నల్లడబ్బు ఉన్నది అందులో చాలా బాగం వాళ్ల అదృష్టం ఎప్పుడు తిరగబడుతుందో తెలియనటువంటి రాజకీయవాదులు వాణిజ్యవేత్తలకి చెందినదే


వాణిజ్య సంస్థల మీద అదికారుల పైనా దాడులు జరుగుతున్నాయే కానీ రాజకీయవాదుల మీద జరగటం లేదన్న విషయాన్ని మీరు గమనించే ఉంటారు ఇది నిజంగా ఆశ్చర్యకరమైన విషయం ఇద్దరి దగ్గరా నల్లడబ్బు ఉంటుంది వాళ్లిద్దరూ దాన్ని తమ వ్యాపారానికి వాడుకుంటారు అదికారంలో కొనసాగుతూ ఉండటమే రాజకీయవాదుల వ్యాపారం శతవార్షికోత్సవాల తమాషాకి అయిన జమాకర్చుల వివరాలని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ప్రకటిస్తుందా? ఏది ఎలా ఉన్నా విశ్వనాద్ ప్రతాప్‌సింగ్‌గారు మురళీదేవ్‌రా కార్యాలయాలపై దాడి జరుపుతారా? మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లుగా మూడురోజుల పాటు ఆ నగరం యాభై వేల మందిని బరించాల్సి వచ్చింది ఆ కర్చుని ఎవరు బరిస్తారు? ఆ రాజకీయవాదులందరూ బొంబాయిలో ఉన్న సమయంలో ఢిల్లీలోని వారి ఇళ్లపై శ్రీ ఎంగ్ యంత్రాంగం దాడులు జరిపి ఉన్నట్లయితే కొత్త సంవత్సరం శుబప్రదంగా ప్రారంబం అయిందని మనం అనుకోడానికి అవకాశం ఉండేది □

రాజ కయ్యాలు

—శంకు









శుభాకాంక్షలు

మా పాఠకులు, రచయిత(త్రు)లు ఏజంట్లు, ప్రకటనకర్తలందరికి రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు –సం

కథలు

మా అభిమాన అందాల అపురూప లావణ్యవతి నటి బానుప్రియ ముఖచిత్రంతో వెలువడన పత్రికలో కాకాని కమలగారి పుష్ప విలాపం కథ మా హృదయాన్ని ఆకట్టుకుంది

బందిగి బాలరాజు నారాయణపేట

సీరియల్స్

22 28 నవంబరు ఆంద్ర సచిత్ర వారపత్రికలో వెలువడిన అందాల తార కుమారి రాద సర్వాంగ సుందరంగాను శోబాయమానంగాను రమ్యంగా మా హృదయాలను రంజింపజేసింది ఇందులో కొత్తగా ప్రారంబమైన నీడలు నిజాలు సిరియల్ మమ్ములను ఆకట్టుకుంది

గాది కృష్ణారెడ్డి కువాయిట్

* * *

నీడలు నిజాలు సిరియలు చాలా బాగుంది రచయిత్రి విన్నకోట సుశీలాదేవికి నా కృతజ్ఞతలు

ఎ పరమేశ్వరాచారి
ఒద్దిపడగ

బాంబు ఎవరి మీద వెయ్యాలి?

నవంబరు 22 28 పత్రికలోని న్యూడిల్లీ లేఖ పూర్తి సబ్జెక్టివ్ సెన్సుతో నియంతృత్వంగా ఉంది ద ఆ పై ఆంక్షలు విదించాలన్న నస్సావ్ ఒప్పందాన్ని అందరూ హర్షిస్తుంటే దాన్ని పరిహసించి ముగాబేని దృష్టిలో పెట్టుకుని మార్క్సిస్టులని దొరకని దొంగలుగా చిత్రించడం బరించరానిది తన వద్ద అణు బాంబే ఉంటే ప్రిటోరియాలోని అద్యక్ష బవనంపై వేస్తానన్నారు కాని అది వేయవలసింది ఈ దేశపు దన కామాందుల కుహనా రాజకీయ నాయకుల గుండెలపై అని మరచినట్టున్నారు

రేపు మనమీద ఎవరైనా దాడి చేస్తే దేముడెవరైనా రక్షించాలని దుబాషిగారు ఆశపడుతున్నారేమో కాని మనదేశం వైపు కన్నెత్తి చూసే ధైర్యం జియాకు లేదని గ్రహించాలి

స్త్రీల హక్కులు బిడ్డల సంరక్షణ వ్యాసంలో సాంఘిక న్యాయం క్రింద 15 16 నిబందనలు జాతి కుల మత స్త్రీపురుష బేదాలు లేవన్నారు కాని వాటి క్లాజులు అన్ని బేదాలు చూపిస్తున్నాయి

సిద్దినేని వెంకటేశ్వరరావు సంగంజాగర్లమూడి

న్యూఢిల్లీ లేఖ

6 12 డిసెంబర్ 1985 పత్రిక చదివాము ఆ సంచికలోని న్యూడిల్లీ లేఖ రష్యా పట్ల వామపక్ష దేశముల పట్ల ద్వేషంతో కూడుకొన్నట్టిది ఆఫ్ఘనిస్తాన్‌లోని ముజహదీన్‌లకు అమెరికా వారు అనేక కోట్ల డాలర్ల మేరకు ఆయుదాలు సరఫరా చేసి ఆఫ్గన్ పౌరులపై అప్రకటిత యుద్ధం జరుపుతున్నారు ముజహదీన్‌లు ఏం చేస్తున్నారు? అనేక వేల స్కూళ్ళు మసీదులు కార్యాలయాలు ధ్వంసం చేస్తున్నారు అటువంటి పరిస్థితులలో బారతప్రబుత్వం అనుసరిస్తున్న వైఖరి సమంజసమైనదే

జయ్‌దుబాషిగారు కర్మాల్ ఆఫ్ఘనిస్తాన్‌ను బోదా యొక్క దక్షిణాఫ్రికాతో సమానంగా చూడటం చాలా ఘోరమైన విషయం ఇది ఆయన కమ్యూనిస్టు వ్యతిరేకత వైఖరిని మాత్రమే తెలియజేస్తుంది తోటి మానవుల్ని జంతువులకన్నా హీనంగా చూసె అనాగరికత దక్షిణాఫ్రికాది కాగా ముస్లిం చాందస శక్తుల ఫ్యూడల్ శక్తులకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర విప్లవాన్ని ప్రజోపయోగ సంస్కరణలను తీసుకువస్తున్నది కర్మాల్ ఆఫ్ఘనిస్తాన్

మనదేశపు రాజ్యాంగ వ్యవస్థను దిక్కరించేవారిని మనం చూస్తూ ఊరుకుంటామా? నక్సలైట్లపై చర్యలు తీసుకోడంలేదూ? సఖరోవ్‌పై రష్యా ప్రబుత్వ చర్యను ఆడిపోసుకునే జయ్‌దుబాషీగారు నక్సలైట్లపై మన ప్రబుత్వం తీసుకునే చర్యలను విమర్శించవచ్చును గదా!

ప్రతి దేశం తన రాజ్యాంగాన్ని తన సార్వబౌమత్వాన్ని తన వ్యవస్థను కాపాడుకుంటూ ఉంటాయి దానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన విదంగా చర్యలు తీసుకుంటూ ఉంటాయి జయ్‌దుబాషీగారికి స్వర్గమైన అమెరికాలో ఎంతోమంది వామపక్షీయులను ఆ ప్రబుత్వం వేటాడి చంపుతున్నది రోజెన్‌బర్గు దంపతులను అమెరికా ప్రబుత్వం దారుణంగా కరెంటు కుర్చిలకు బలిచేయ లేదా!

పెట్టుబడిదారి విదానపు సంకెళ్ళను తెగ్గొట్టుకుని రష్యా శ్రామిక రాజ్యాన్ని సాదించుకుని సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నది అటువంటి శ్రామిక ప్రజల రాజ్యాన్ని వ్యవస్థని దిక్కరించే వారిని తగిన విదంగా చర్యలు తీసుకోవడం ఆ దేశ ప్రజల ప్రయోజనాల కొసమే దినినే జయ్‌దుబాషీగారు గొంతు చించుకుని మానవ హక్కుల ఉల్లంఘన అనియు మన ప్రబుత్వం వీటిని పట్టించుకోవడం లేదనియు వాపోవడం వారి యొక్క కరుడుగట్టిన కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరికి నిదర్శనం మాత్రమే

యస్ శివరామప్రసాద్ పాపవినాశనం □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)

24 30 జనవరి 86
శ్రీ క్రోదన నామ సం పుష్య శు చతుర్దశి
సంపుటము 78 సంచిక 20

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-50
పోస్టులో 6 నెలల చందా	రు	71-50
పోస్టులో 12 నెలల చందా	రు	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధినగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

హిందినటి పారా
(ఫోటో ఎ రవిచందర్)

కథలు

సీరియల్ నవలలు

వ్యాసాలు, శీర్షికలు



కాటుక వెన్నెల

— ఎమ్. ఆర్. ప్రసాద్

అది ఒక పెద్ద బవనం

ప్రజల సొమ్ముతో ప్రజలచే ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మింపబడిన ఆ బవనం మొహాన గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ అని తాటి కాయలంత అక్షరాలతో ఆంగ్లంలో ఒక బోర్డు వ్రేలాడుతోంది

చుట్టూ ఎత్తైన ప్రహరిగోడ గోడ మీద ఇనప తీగల ముళ్ళు బవనంపై ముల్లు తిరగని గడియారం లోపలికి వెళ్లటానికి రెండు గేట్లు ఆపీసుకి వెళ్లే గేటు దగ్గర ఆపీసర్లని మటుకు రానివ్వటానికి ఒక గూర్ఖా రెండో గేటు క్యాజువాలిటీకి అవతలగా వుంది అక్కడ ఖాకీ దుస్తులు లేకపోయినా కండలు తిరిగిన మనిషొకడు నిలబడి వుంటాడు అతని ఎడమ చేతిలో పొడవాటి కర్ర కుడి చెయ్యి మటుకు ముందుకు చాచి వుంటుంది దానికున్న అరగిపోని అరచెయ్యి అర్ధ రూపాయకు తక్కువ ముట్టుకోదు అర్ధ రూపాయ అందకపోతే గేటు అవతలి శాల్తీ అవతలే వుంటుంది దక్షిణ లేని ప్రవేశం శిక్షణార్హమవుతుంది బక్షణ శిక్షణ అలవర్చుకున్న ఆ అరచేతి నుండి క్షమను జాలువార్చుకోవాలంటే ప్రోనర్సుకి రెండు స్టాప్ నర్సుకి రెండు – కేవలం నాలుగు రూపాయలు మాత్రమే సమర్పించుకొని పాసు నందుకోవాలి

ఇక ఆ బవనం – మూడు అంతస్థులది

అందులోని మనుష్యులు కూడ మూడు తెగలే వారిలో రెండు తెగలు – సొమ్ము చేసుకొనే వారు – సొమ్ములమ్ముకొనే వారు

అందంగా కుత్తుకలు ఆపరేట్ చేసేవారు – అమాయకంగా అందించే వారు అదికారం హుందా చూపే వారు – అణకువతో అణిగి చచ్చేవారు చీదరించుకుని చిర్రుబుర్రులాడేవారు– చీదరింపులకి చితికిపోయేవారు వాళ్ళు డాక్టర్లు నర్సులు వార్డుబోయ్‌లు– పేషెంట్లు వాళ్ల తల్లి తండ్రులు బొమ్మలు బార్యలు బొమ్మరుదులు

మూడో తెగ – సందాన కర్తలు!

నీతిక అవినీతికి లాబానికి నష్టానికి కుచ్చుటోపి తొడిగి రాజకీయ విన్యాసాలతో రమ్యంగా రంగులు మార్చి –

డాక్టర్లకి పేషెంట్ల డబ్బు పేషెంట్లకి గవర్నమెంటు మందు గవర్నమెంటుకి పంగనామాలుంచే పెద్దలు వీళ్లని టౌట్లు అంటారు వీళ్ల జెబులు ష్టవుట్‌గా వుంటాయి వీళ్ళు అటు డాక్టర్ల ఇటు రోగుల నమస్కారాలందుకోగలరు వీళ్లకి చాల పరపతి వుంది డాక్టర్ల నుండి స్టోరులోకి దిగుమతి అయ్యే మందులని మెయిన్ గేట్ గుండానే ఎదురుగా వున్న మందుల కొట్లలోకి చేర వేయించగలరు నర్సులకి సెలవులిప్పించి విహారాలకి తీసుకెళ్ల గలరు ప్రొబేషన్లు పొడిగించగలరు – ప్రొమోషన్లు యిప్పించగలరు కాకపోతే వీళ్లని గుర్తు పట్టడం కష్టం వీళ్ల ఒంటికి ఖద్దరుండదు నెత్తిన గాంది టోపి వుండదు వీరితో పరిచయం కావాలంటే మీకు రోగ మొచ్చి ఆస్పత్రిలో చేరి అక్కడ మిమ్మల్ని అడిగే దిక్కులేక కుక్క చావు చస్తారని తెలీగానే డబ్బు అనే బ్రాంతి మీద అలంకారాన్ని మీరు వొంటికి పట్టిన జిడ్డులా వదుల్చుకుందుకు సిద్ధమై చీప్‌తో మాట్లాడే దమ్ములేనప్పుడు సిరికింజెప్పదు విష్ణుమూర్తిలా మీ ముందు చిరునవ్వుతో ప్రత్యక్షమవుతారు

టానిక్ బదులు డెట్టాల్ త్రాగించారని కన్ను బదలు కాలు ఆపరేట్ చేశారన్న కాని వాళ్ల కారు కూతలు నమ్మరాదు ఆస్పత్రిలో పినాయిల్ తప్ప డెట్టాల్ సాదారణంగా దొరకదు ఇక ఒక కన్ను బదులు మరో కన్ను పీకేశారంతే ఒక కాలు బదులు మరో కాలు అంప్యూట్ చేశారు ఈ కాని వాళ్లే టెలిఫోను ఎక్స్చేంజికి ప్రక్కగా గోడ మీద బూతుల బోర్డొకటి వ్రేలాడ దీసినట్లున్నారు అందులో వైద్యాన్ని న్యాయంగాను చట్టబద్ధంగాను సమాజానికి మేలు కలిగేలా ఉపయోగించాలంటూ ఆచరణ సాధ్యం కాని అవాకులు చెవాకులూ వ్రాసి వున్నాయి తెలిసిన వాళ్ళు దాన్ని హిపోక్రసీ అంటే తెలియని వాళ్ళు హిపోక్రైటిస్ ఓత్ అంటారు

ఈ ఆస్పత్రిలో అనేక శాఖలున్నాయి ప్యాథాలజీ పార్మకాలజీ గైనకాలజీ మొదలైన పార్యబాగాలని చదివి ఆ తెలిసీ తెలియని విద్యతో పరిశోధనలు చెయ్యటానికి వార్డుల్లో చచ్చేన్ని శాల్తీలున్నాయి

ఇదుగో – ఇక్కడ కాన్పులు చెయ్యబడును

ఇక్కడ ఎముకలు అందంగా అతకబడును

"కాటుక వెన్నెల"

ఇక్కడ శవాలు చక్కగా పేర్చబడును

ఇదిగో – ఇది ఇ ఎన్ టి

అది లేడీ ఎ ఆర్ ఎమ్ ఓ గారి క్వార్టర్సు అటు ప్రక్కది ఆర్ ఎమ్ ఓ గారి క్వార్టర్సు

నిజానికి సమయం ఎనిమిది గంటలైనా ఆస్పత్రి టవర్ క్లాక్ ఆరు గంటలు చూపుతున్న సమయంలో – ఆనవాయితీ ప్రకారం –

మిసిమి బంగారు ప్రాగ్దిశ ముసుగు లందు ఉదయలక్ష్మి మేల్కొంచె నునునగవుల

అళివరా కోకిలంబ లతాంతచయమ

ఇక్షువా జవరాల యోద్రాక్షలతిక

జలజమా సత్కవికుమార మలయ పవన

స్వాగతంబిచ్చి మేల్కొల్పు పల్కుడింక

ఉదయల లక్ష్మికి

హృదయలక్ష్మి లేడిస్ హవుస్ సర్జన్ క్వార్టర్సు నుండి ఇవతలికింకా ఊడిపడలేదు బయట ఆమె కోసం పడిగాపులు కాస్తున్న క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ రాదాకృష్ణ విసుక్కున్నాడు!

లేడిస్ హౌస్ సర్జన్ క్వార్టర్సుని రెండు చేతులతో కౌగలించు కుంటున్నట్లు రెండుగా చీలిన నల్లటి తారు రోడ్డు స్టెతస్కోపు రబ్బరు గొట్టాల్లా వుంది ఎక్కడి నుంచో ఫినాయిల్ వాసనని మోసుకొని వీస్తున్న గాలికి రెపరెప లాడుతున్న ఎండు మర్రి ఆకుల చప్పుళ్ళు రోగి తాలూకు గుండె చప్పుళ్ళలా వున్నాయి రాత్రి కురిసిన వాన తాలుకు చల్లతనం మలేరియా జ్వరం లా వణికిస్తోంది మూసిపారేసిన ఆవుల గేటు అవతలి ప్రక్క హైరోడ్లోంచి కారు హారన్లు రిక్షామోతలు లీలగా వినబడుతున్నాయి ఇవతల ఊడలు లేని మర్రి క్రింద చింకి గుడ్డలతో పీక్కు పోయిన మొహంతో ఓ దరిద్ర దేవత కూర్చుని వుంది ఆమె చేతిలోని చీకి పారేసిన టెంక లాంటి పసికందు నోట్లోంచి శృతి విహీనమైన ఏడ్పు వినవస్తోంది

క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ రాదాకృష్ణకు దరిద్రులంటే దరిద్ర మంత మంట అధికారులంటే అసహ్యం మెడికల్ రెప్రెజెంటెటివులన్నా లేడీ హౌస్ సర్జన్లు అన్నా ఇష్టం అందులోను అందంగావున్న లేడి హౌస్ సర్జన్లంటే మరీను అందుకే ప్రస్తుతం అతనిక్కడ నిల్చొని వుంది ఆ తెల్లటి సూటి ముక్కు అమ్మాయి ఎప్పుడు ఆకుపచ్చ టెర్లిన్ చీర అదేరంగు స్లీవ్‌లెస్ జాకెట్ వేసుకొని వీపు దాకా విరగ బోసుకున్న జుత్తు బయటికి కనబడేలా ఓవరాల్‌ని ఎడమ ముంజేతి మీద వేసుకొని కుడిచేతి ముని వ్రేళ్ళతో అతి సుకుమారంగా స్టెత్‌ని అందుకుని హైహీల్సు టకటక లాడిస్తూ వయ్యారంగా నడచి పోయే ఆ అతివ తనని చూసి సర్జికల్ చాకు మెరవులా ఫ్రిజ్‌లోని బీరుబాటిలంత చల్లగా పేషెంట్ ఉబ్బెంత తియ్యగా నవ్వింది మొన్న మొహమాటానికి పోకుండా క్యాంటీన్‌కి **వస్తారా అన్నాడు** ఓ కే అంది ఆ ఓ కే సినిమాల దాకా వెళ్ళింది షికార్లు కొట్టింది

కానీ అదే ఓ కే తనని యిక్కడ వెయిట్ చేయిస్తోంది

అమ్మాయిల కోసమైనా అందున అందంగా వున్న లేడి హౌస్ సర్జన్లకోసమైనా వెయిట్ వేయటమంటే రాదాకృష్ణ విసుక్కుంటాడు అసిస్టెంట్ భారతిదేవి కోసం ఎమ్ డి చేస్తున్న కమలకోసం నాలుగో సంవత్సరం చదువుతున్న నాగరత్నం కోసం ఆఖరికి నల్లటి నర్సు నర్సమ్మ కోసం వెయిట్ చేసినప్పుడు యిలాగే విసుక్కున్నాడు తనని అరగంట వెయిట్ చెయించి ఆరడి పెట్టే ఈ అతివలు తరువాత తనకోసం ఎలా వెయిట్ చేస్తారో గుర్తుకు వచ్చి రాదాకృష్ణ నవ్వుకున్నాడు మూడేళ్ళు వెయిట్ చేసి ఇంకా వెయిట్ చెయ్య గలననుకునే భారతీ దేవికి బదిలీ అయింది ఎమ్ డి కమల ఎమ్ ఎస్ విశ్వనాదాన్ని పెళ్ళాడింది నాగరత్నం ఆత్మహత్య చేసుకుంది నర్సు నర్సమ్మ అబార్షన్ చేయించుకొంది

తననిన్ని అవస్థలు పెడుతున్న ఈ ఆకుపచ్చ చీర సూటి ముక్కు అమ్మాయి కూడ ఇలాగే తన కోసం యిలాంటి బాధ పడక తప్పదు తను రోగులను చదరించుకుంటూ వార్డులోకి నడిచే చప్లా దిమాగా నడచి పోక తప్పదు ఇందులో తన తప్పేముంది? ఆ అమ్మాయికి తెలీదా తనకి లక్షన్నర ఆస్తి మోసుకొచ్చిన పెళ్ళాముందని మూడేళ్ళ సుపుత్ర రత్నమున్నాడని చాన్సు దొరికితే స్టేట్సుకి వెళ్ళి పోగలడని?

సిగరెట్ ముట్టించాడు రాదాకృష్ణ

స్టెరిలైజేషన్ విభాగం నుండి వస్తున్న ట్రాన్సిస్టర్ మోత ఆగిపోయింది ఎవరో గాన కళాధురీనుడు సిగ్గెందుకే అన్న సినిమా పాట అందుకున్నాడు

సార్ మీరిక్కడ వున్నారా!

తలెత్తి ఎదురుగా వున్న హవుస్ సర్జన్ కమలాకరాన్ని విసుగ్గా చూశాడు రాదాకృష్ణ

ఇంకెక్కడ తగలడమంటావు హాస్పిటల్‌లో యింతకంటె చక్కటి ప్రదేశం లేదు

అదికాదు సార్ అర్జెంటు కేస్ ఒకటి వచ్చింది గంట సేపటి నుండి మీ కోసం వెతుకుతున్నాం

రామమోహనరావు ఎక్కడ చచ్చాడు?

రావుగారు వున్నారండి ఆయనే మీరిక్కడ వుండవచ్చునని చెప్పారు హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఐ కూడా వచ్చారు

ఏం? – హత్యా? ఆత్మహత్యా?

హత్య కాదండి ఆత్మహత్య అవునో కాదో తెలీదు పేషెంట్ స్పృహలో లేదు రావుగారు సెలైన్ ఎక్కించటానికి వెయిన్ కట్ చేయాలంటున్నారు


పోలీసులని పిలిచిందెవరు?– రామమోహన రావేనా?

ఎవరూ కబురు పెట్ట లేదండి వాళ్ళే వచ్చారు!

అవునవును వాళ్ళ కెవరూ కబురు పెట్ట నక్కర్లేదు ఇట్టే వాసన పసి కట్టెయ్య గలరు డబ్బులు చేసుకోటానికి మంచి అవకాశం!

మీరు తొందరగా రావాలి సార్ కెరసిన్ నించి పేషెంట్ వళ్ళంతా కాలిపోయి వుంది

చావలేక పోయింది! మరింత కిరసన్ పోసుకోవటం మర్చిపోయి వుంటుంది ఆ రామమోహన రావు కాస్త స్పిరిట్ పోసి అగ్గిపుల్ల గీసెయ్య కూడదూ? విసుక్కున్నాడు రాదాకృష్ణ రామమోహన రావు కెప్పుడు పాడు బుద్ధులే! తన ఆనందాన్ని చక్కని చిక్కని మూడ్స్‌ని పాడు చెయ్యటం చాల యిష్టం! తనా అమ్మాయిల **నాకట్టుకో** లేడు– సరికదా అసూయతో మాడి







సమృద్ధ పరిమళము
సరియైన ధరతో

ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు

"గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును"

జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ

చస్తుంటాడు

వస్తారా? కమలాకరం అడిగాడు

తప్పుతుందా– నడుమరి – ఆకుపచ్చ చీరలో అదేరంగు జాకెట్‌లోని తెల్లటి సూటి ముక్కు అమ్మాయిని మనసులో తలచుకుంటూ ముందుకు అడుగులు వేశాడు ఆమెకి అపాలజీ చెప్పి వెళ్లాలనిపించలేదు అతనికి అపాలజీలు అలవాటు లేదు రాధాకృష్ణకు

రోడ్డు మీద పేరు తెలియని పూల తాలూకు ఎర్రని రేకులు బురదలో దొర్లు తున్నాయి స్టెరిలైజేషన్ విభాగం నుండి గానకళానిధి కంఠం మరింత బిగ్గరగా వినబడుతోంది గైనిక్ వార్డు లోంచి నల్లటి కుక్క ఒకటి బ్రెడ్ ముక్కని నోటకరచుకొని వేగంగా పరుగిడి ఎక్సరేశాఖ వేపు మాయమైంది క్రొత్తగా కడుతున్న కట్టడాల తాలుకు దుమ్ము వరండాలో మేఘమాలలని సృష్టిస్తుంటే వేగంగా నడచి క్యాజువాలిటీ చేరుకున్నాడు రాధాకృష్ణ

క్యాజువాలిటీ కంపు కొడుతోంది!

రోగులు రొచ్చు గుంటల్లోని రొయ్యల్లా వున్నారు

వారి మొహాల్లో భయం– వారి మొహాల్లో దిగులు!

వాళ్లు దిష్టి బొమ్మల్లా వున్నారు

దిష్టి బొమ్మలకే దిష్టి కొట్టేలా వున్నారు

అయ్యో– నా– కొడకా అంటూ గుండెలు బాదు కొంటోంది ఓ ముసల్ది

అతనే ఆ అమ్మాయి భర్త! అన్నాడు కమలాకరం

ఏ అమ్మాయి?

ఇందాక చెప్పలేదూ ఒళ్లు కాలిపోయిందని

అటుగా చూశాడు రాధాకృష్ణ క్యాజువాలిటీ వరండాలో వేసిన ఖాళీలేని బెంచీల దగ్గర ఓ ముప్పై అయిదేళ్ల యువకుడు నుంచొని వున్నాడు అతని కళ్లలో బాధ మొహంలో నిస్సహాయత జుత్తు రేగిపోయి వుంది దుస్తులు నలిగి పోయి వున్నాయి అతనికి యిరువైపులా యిద్దరు కుర్రాళ్లు నిల్చొని వున్నారు ఒక అబ్బాయికి ఏడేళ్లు వుండవచ్చు మరొకడికి అయిదేళ్లు వుంటాయేమో పెద్దబ్బాయి కళ్లలో నీరు కారుతోంది చిన్నబ్బాయి అర్థంకాని బిత్తర చూపులు చూస్తున్నాడు

లోపలికి నడిచాడు రాధాకృష్ణ

మంచాలకి యివతలిగా రిజిష్టర్ పెట్టిన బల్లకి ఎడంగా వాలు మధ్యలో రెండు బల్లలు బల్లల చుట్టు కుర్చీలు కుర్చీల్లో రామమోహనరావు హెడ్ కానిస్టేబిల్ ఎస్ ఐ వాళ్ల మొహాల్లో విసుగు నోళ్లలో సిగరెట్లు!

గుడ్మార్నింగ్

కాదు వెరీ బ్యాడ్ మార్నింగ్!

ఎందుకూ?

ఇలాంటి కేస్ పట్టుకొచ్చినందుకు!

కాదు కేసే మమ్మల్ని పట్టుకొచ్చింది

ఎస్ ఐ నవ్వు!

హెడ్ నవ్వు!

చేయూత

కులమతబేధాలను
కూకటి వేళ్ళతో
పెకలించి వేయ్యి
మానవత్వపు
విత్తునాటి
మంచితనపు
నీరుపోసి
ఆశయాల
పందిరి వేసి
చెలిమితో
చేయూతనియ్యి

–మంతెన విజయలక్ష్మి

"కాటుక వెన్నెల"

తాలింపు లాంటి అందాల నర్సు– అందమైన నవ్వు!

రామమోహనరావు వేపు తిరిగాడు

ఎలా వుంది?

లాభం లేదు మొహం తప్ప ఒళ్లంతా కాలి పోయింది బ్రతికితే ఒక పూట!

సూయిసైడేమోనని అనుమానం! హెడ్ కానిస్టేబిల్ అన్నాడు

స్పృహ వచ్చాక వాగ్మూలం తీసుకోటానికి ప్రయత్నిద్దాం అంతవరకు ఆవిడ భర్తను ఆ చాయలకి రానివ్వకండి అసలా రోగ్ని అరెస్టు చేస్తే సరి! ఎస్ ఐ అన్నాడు గంభీరంగా

రాధాకృష్ణ ఆక్సిడెంట్ రిజిష్టర్ ఒకసారి చూసి స్వింగ్ డోర్ తెరచుకొని ప్రక్క గదిలో అడుగు పెట్టాడు గాలి వెలుతురు దారాళంగా రావటానికి వీలున్న గది ఆది గది గోడలకు పసుపు పచ్చని రంగు మధ్యలో మంచం మంచం మీద–

కాలిపోయిన బొగ్గుల రాశిలా
ఫ్రై చేసిన చికెన్‌లా
చివికి పోయి చితికి పోయి
నజ్జుగా గుజ్జుగా
కండలు వ్రేలాడుతు ఎముకలు ఎగదన్నుతు
ఒక ఆకారం
మనిషి కాదది కాబోయే శవం
కాల్చటానికి కర్రలక్కర్లేని కాష్ఠం
జనరల్ కండిషన్? – హోప్‌లెస్
బి పి రికార్డు? – నో గుడ్!
పల్స్ రేట్? – ఫ్!

దగ్గిరకు నడిచాడు రాధాకృష్ణ ఒంటిమీది తెల్లటి గుడ్డ తొలగించాడు దారుణం! రెండు తొడలు కాలిపోయి వున్నాయి కుడికాలికి వున్న పాదం ఉఫ్ మంటే ఊడిపడుతుంది గుండె దగ్గిర బొబ్బలు వెళ్ళు కొచ్చాయి కుడిచేతి రెండు వ్రేళ్లు మసియై దారిలోనే పడిపోయి నట్లున్నాయి కాలకుండా మిగిలి వున్న భాగం ఆమె మనిషని నిరూపించటానికి ఫలానా మనిషే కాలింది అనటానికి వీలుగా వున్న మొహం అది కూడ పొగ చూరిన చూరులా వుంది కనుబొమలు మాడిపోయి వున్నాయి నెత్తిన జుత్తు కాలి వుంది కుడి బుగ్గ మీద ఎర్రని చార వుంది నుదట సిందూరం మాత్రం యింకా ఎర్రగానే కనబడుతోంది

ఆమె మొహం చూస్తుంటే రాధాకృష్ణకు ఏదో విచిత్రమైన అనుభూతి కలుగుతోంది అర్థంకాని భావ మాత్రపు జాలి ఏదో ఫెమిలియారిటీ!!!

ఎడమకాలి పాదం దగ్గిర వెయిన్ కట్ చేసి సెలైన్ డ్రిప్ ఏర్పాటు చేశాడు మళ్లీ బి ఎ పల్స్‌రేట్ తీసుకున్నాడు ఒక సి ఎ లీటాకార్ఫిల్ కార్టిజోన్ ఇంజెక్షను చేశాడు డి ఎ పి కి కబురు పెట్ట మన్నాడు

ఈలోగా నర్సు భాగ్యమ్మ నైటింగేల్ లాంటి తన కంఠం విప్పి సోలోలా విషాదగీతిక ఆలపిస్తోంది

ఆ కాలిపోయిన ముద్ద ఆవిడకి తెలుసట బయట దివాందంలా నుంచున్న ఆమె భర్త తెలుసట! ఆవిడంటే అతనికి పంచ ప్రాణాలుట! పువ్వుల్లో పెట్టి పూజించే వాడుట పాతిక ఎకరాల మాగాణిని కాలదన్ని ఆమెను స్వీకరించాడుట నెలకో చీర కొని పెట్టేవాడట వారానికో సినిమాకి తీసుక వెళ్లేవాడట ఆమెకి సైతం అతనంటే భాగ్యమ్మకి పాలకోవాపై వున్నంత ఇష్టంట!

ఆమె అతని కోసమే అవతరించిన రంభ

అతను ఆమెకై– కేవలం ఆమెకై జన్మించిన నలకూబరుడు

ఇక వాళ్ల ప్రేమ అసిస్టెంటుకు ఆండాళ్ళుకు వున్న లాంటిది కాదు ఆ ఎర్రగా బుర్రగా వుండి జపాన్ డాల్‌లా తలూపుతు నడిచే నర్సు– దాని సిగ తరగ– దానికి ఫైనల్ యియర్ కుర్రోడికి వున్న దానిలా క్షణికం కాదు పాకిదాన్ని ఒగ్గేసి– కూలి దాన్నట్టుక పోయిన వొర్డు బొయి ప్రేమలా కంపు కొట్టదు అది అచంచల మైంది!

స్థిరమైంది! –దృఢ మైంది అది లైలా మజ్నూల ప్రేమని రోమియో జూలియట్ల అనురాగాన్ని దేవదాసు పార్వతుల ప్రణయాన్ని పుణికిపుచ్చుకొని నవయవ్వనంగా నిత్య కళ్యాణంగా నవనవో– న్మేషరాగాలను పదును పరుస్తూ శృతి పెట్టిన వీణలా నవరసాల నీనే రాగమంజరి!

మరి వాళ్ల పిల్లలో –బంగారపు తున కలు! వాషింగ్ సోడా పెట్టి కడిగిన ముత్యాలు మరి అల్లాంటి అయ్యగారి కథ అమ్మగారికథ– వాళ్లిద్దరి కలియక కథ ఇల్లా తెలుగు సినిమా ట్రాజడీలా ముగిసిందంటే ఇది ప్రారబ్ధమనాలా ఖర్మ అనాలా? –దేముడో కదున్నాడా అని సంశయం రాదూ?

అసలేం జరిగిందో తెలుసా? ప్రొద్దున ఆరింటికే పనుందని ఆ అయ్యా ఎటో ఎల్లిండు చిన్న బుడతడు పెద్ద బుడతడు పాలకోసం, పాల దాని ఇంటికెల్లిండ్రు అమ్మగారు రాత్రి కట్టుకొని

పడుకున్న టెర్లిన్ చీరలోనే వొత్తుల స్టవ్ మీద నిల్చొడదామని ఎల్లింది అంతే!– ఆ తరువాత ఇరవై నిముషాల్లో తిరిగొచ్చిన బుడతలిద్దరు బెరుమన్నారు పక్కింటోళ్లు వచ్చారు అంబులెన్స్‌కి కబురెట్టారు అతగాడిని పిలి పిచ్చారు

ఏటి?– ఆత్మహత్యా? అలకా నాయనా? నీ చవక బారు నాసిరకం బుద్ధి పోనిచ్చు కున్నావు కాదు ఆయమ్మ ఏటికాత్మహత్య చెసుకుంటది! అడ్డమైన గడ్డి మేసే నువ్వు చేసుకోవాల ఇంటి కాడికి పైసా పంపక నీరాముంతలు తాగే నిన్ను చూసి అదరుట్టానికి మురిసిపోయి నీ యబ్బ చేసుకోవాల! కట్టుకున్న దాన్నొగ్గేసి సానిదానితో తిరిగే నీ ఎదవ మొహం చూసి నీ పెళ్లాం చేసుకోవాల– పెళ్లి కాకుండా కడుపు ముందేసుకున్న నీ అప్ప చేసుకోవాల లంచాలు పట్టి దొరికి పోయిన మీ డాట్రు చేసుకోవాల? అంతేకాని ఆ యమ్మ ఏటికి ఆత్మహత్య చేసుకుంటుందిరా అలకా నాయలా

సార్ ఈవిడకి స్పృహ వస్తున్నట్లుంది! కమలాకరం కేక కిటికీ లోంచి రోడ్లో గిలకలు మ్రోగిస్తూ బిక్ష అనే దోపిడి చేస్తున్న కుష్టు రోగులని చూస్తున్న రాధాకృష్ణ వెనుదిరిగాడు ఆమె మొహంలోకి తొంగి చూశాడు

ఆమె రెండు కళ్ళు తెరుచుకున్నాయి?

చీకట్లో జ్యోతుల్లా మెరిశాయి!

మొదట్లో అస్పష్టంగా తరువాత స్పష్టంగా వినిపించాయి మాటలు

కృష్ణా కృష్ణా అని!

భగవంతుని సాన్నిధ్యానికి చేరుకోబోతున్నా భగవంతుడి నుద్దేశించిన పిలుపు కాదది అందులో భక్తి లేదు ఆరాటం లేదు! కృష్ణుడికై పరితపిస్తున్న రాధిక తపనలా వుందా పిలుపు సాంద్రమైన వెన్నెట్లో చల్లని గాలిలో ప్రియుడికై వేగి పోతున్న మనసుతో ప్రేమతో కాలిపోతున్న కంఠం అది! ప్రియుడి నొదిలి దూరసీమల కేగిపోతున్న ప్రేయసి పలవరింత అది!

ఆమె కళ్ళు తదేకంగా రాధాకృష్ణ వేపు చూస్తున్నాయి

ఒక్కసారిగా– జీవితంలో మొదటి సారిగా షాక్ తిన్నాడు రాధాకృష్ణ అవే కళ్ళు– అదే కంఠం!

ఇది కలా? లేక భ్రమా?

అతని చూపులు ఆమె పెదవి క్రిందికి వెళ్లి నిలిచాయి

కాలిపోయి మాడి పోయి వున్నట్లున్న నల్లని మచ్చ వెక్కిరించింది!

సందేహం లేదు

సుజాతే!

కాలిపోయినట్లున్న సుజాత కళ్ళు తనని చూడ గలుగు తున్నాయా? కాదు! మొదట పలవరించాకే తనని చూసినట్లుంది కదూ? మరేమిటి దీని కర్థం?

తనను తలచు కొంటోందా?

రాధాకృష్ణ కెందుకో ఈల వెయ్యాలని ఎంచింది!

అలా క్యాంటిన్‌కి వెళ్ళొస్తాను ఈమె స్టేట్‌మెంట్ యివ్వగలిగితే వ్రాసుకోమను

–బయటికి నడిచాడు సిగరెట్ ముట్టించి కారిడర్లో గుండా నడుస్తూ క్యాంటిన్ చేరుకున్నాడు కాఫీ కప్పుతో మూలగా వున్న టేబిల్ దగ్గర వతికిల బడి కిటికీలోంచి చూస్తూ కూర్చున్నాడు

గాలానికి చేపపిల్ల తగులు కొన్నపుడు జాలరి వాడు ఎడే ఆనందాన్ని అనుభవిస్తున్నాడు రాధాకృష్ణ! అనిర్వచ నీయమైన సంతృప్తి అతన్ని తడిమి వేస్తోంది గుండెల నిండుగా సిగరెట్ పొగ సంతోషం కలగాపులగంగా అలముకున్నాయి అప్పుడే గోల్ చేసిన ఫుట్‌బాల్ ఆటగాడిలా సిక్సర్ కొట్టిన క్రికెట్ ప్లేయర్‌లా అనుభూతి కలుగుతోంది తన చాక చక్యంపై బహు నమ్మకం ఏర్పడుతోంది అందమైన అహం చక్కిలిగింతలు పెట్టినట్లు కిలకిల లాడుతోంది తృళ్ళిపడుతోంది పడగవిప్పి ఆడుతోంది

సుజాత! పూర్ క్రీచర్!

బొగ్గులా మాడి పోయింది బూడిద అయింది గట్టిగా ఊదితే గాలికాబూడిద అట్మాస్ఫియర్‌లో కలిసి పోతుంది!

నో– తనకి బాధ లేదు! బాధ దేనికి? తను సినిక్ కాడు అయిన దానికి కాని దానికి అంతని యింత చేసుకొని తెలుగు సినిమా హీరోలా బావురు మనలేదు అయినా తనకి జాలి లేదూ? వుంది– వుంది! లేకపోతే సుజాతని పూర్ క్రీచర్ అని అనగలడా?

పిచ్చి సుజాత!

డర్టీ డెవిల్ అని తనని అన్నా ఇన్నేళ్లకి తనని మర్చిపో లేక చస్తున్నపుడు సైతం తన పేరే తలచుకుంటున్న వెరి పూర్ క్రీచర్! నిజమే – తన నెవరూ మర్చి పోలేరు సిమిరంగు లేక పోయినా ఆరడుగుల పర్సనాలిటీ లేక పోయినా తను


అందగాడే! ముప్పై అయిదేళ్ళు దాటుతున్నా పాతికేళ్ల వాడిలా వుంటాడు తనకే తెలియని ఆకర్షణేదో వుంది తనలో! అయస్కాంతపు ఆకర్షణకి లోనయిన యినపముక్కల్లా తన మెడ చుట్టూ చేతులు వేసి కళ్ళు మూసుకోకుండానే ముద్దెట్టుకో గలరు అమ్మాయిలు!

నిజమే! తననే అమ్మాయి మర్చిపోలేదు తను ట్రాప్ చేసినా దులపరించుకొని అవతలికి వెళ్లినా తనని మర్చిపోలేరు తనతో సకప్పుడు సంబంధం పెట్టుకొని ఎమ్ ఎస్ విశ్వనాథం గాడిని పెళ్లాడిన ఎమ్ డి కమల తనని మర్చి పోయిందా? తనతో లాడ్జిల సింకా తిరుగుతూనే వుంది బదిలీ అయిన భారతదేవి ఏది పేజల ఉత్తరాలు వ్రాస్తూనే వుంది సర్సు నర్సమ్మ కనబడ్డప్పుడల్లా చిరునవ్వు చిందిస్తూనే వుంది వళ్ళందరూ తన అహానికి సాన పట్టారు నీకు మేము పర్మనెంటుగా అక్కర్లేక పోయినా టెంపరరీగా నువ్వెప్పుడు కావాలంటే అప్పుడు మేము రెడీ అంటూ చేతులు సాచి గ్రీకు శిల్పాల్లా నిలబడ్డారు

కాని

సుజాతకి మటుకు తనింకా గుర్తుంటాడని ఆమె తనని అలా తలచుకొని తపించి పోతుందని మటుకు అనుకోలేదు

అప్పుడెప్పుడో సుజాత వ్రాసింది నువ్వు పట్టి దగ్గివి! ఆడపిల్లలు నీకు ఆటవస్తువులు నీ సంగతి తెలిసి జీవితంలో తప్పటడుగు వేశాను తలచుకొంటే నువ్వు వ్రాసిన ఉత్తరాలతో నిన్ను కోర్టుకు లాగగలను బలవంతపు పెళ్లి చేసుకోగలను నిన్ను రాచి రంపాన పెట్టగలను కాని నేనాపని చెయ్యదలచుకోలేదు కారణాలు నువ్వను కుంటున్నవి కావు నువ్వు నన్ను పెళ్లాడను అని అనవక్కర్లేదు గడ్డిపరక కంటే హేయమైన నీలాంటి గుణహీనుడిని యిప్పుడు పవిత్ర భారత నారిని కాక పోయినా నేనే పెళ్ళాడను! ఐ కెంటూ సెన్సు పార్



యూ అని

ఆనాటి సుజాత ఉత్తరం తనెప్పుడు సాక్షం దొరికేలా అమ్మాయిలకి ఉత్తరాలు వ్రాయకూడదని బోదపరచినా తన అహాన్ని గాయపరచింది పచ్చ తోరణం లాంటి తన ప్రేమ మందిరాల ద్వారాలకి ఎండి పోయిన మామిడాకు ల్లాంటి ఎండు జ్ఞాపకాలని వ్రేలాడదిసి పాత ప్రణయాల హార్మోనిక్స్‌లో సెవెంత్ హార్మోనిక్ మ్రోగించి ఎందరో మరచి పోలేని మరువ లేని తనను– తన లీలలని వాడి పోయిన జాజి చెండులా కిటికిలోంచి అవతలికి విసరేసి నీ జ్ఞాపకం నల్లబల్ల మీది తెల్ల సుద్దగిత– దాన్ని అవలీలగా చెరపి వెయ్యగలను అన్న సుజాత ఈ నాడు చస్తూ తన పేరు కలవరించిందంటే తన అహం పేషెంటు రోగంలా పెట్రేగిపోయి డాక్టర్ల డబ్బులా విస్తృతి జెంది దేశ దౌర్భాగ్యంలా వ్యాపించక ఏం చెయ్య గలదు? అందమైన అమ్మాయి అభ్యంగన స్నానం చేసి వేసుకొన్న కృష్ణ సర్పంలాంటి వాలు జడ నల్లని నిగనిగల తన అహానికి అందమైన రోజా ఈ సుజాత పలవరింత!

అయినా
స్వీత్‌కంటని పల్సిలా
పెదాలకంటని నవ్వులా
నాలుకకంటని రుచిలా–
ఒక బావం!

అందమైన అహంకారపు శిఖరాగ్రాన పొడిచ్చిన తడ మంచు గుండెల్లో వెన్నెల్లో మెరిసె వెదురు

"కాటుక వెన్నెల"

బొంగు చివర్లో పక్కన నవ్వే పతాకపు తెల్ల తనంలో – ఏమిటది?

పిటీ!

షియర్ పిటి– అనే బ్లడి బ్లాక్ పిలింగ్!

సుజాత చెరపి వెయ్యలేని సుద్దముక్క గీత పొడవై వెడల్పయి రంగుల టీవి స్క్రీన్ లా విస్తరించి నుంచుంటె అందులో కాల్చి పారేసిన చిచ్చు బుడ్డి లాంటి కళ్లతో బీతికి బుగులుకు ప్రతినిదిగా కన్ఫ్యూషన్‌కి కేంద్రానిగా క్రిందపడి బ్రద్దలైన ఫ్లవర్ వేజ్ లాంటి మొహంతో నిలబడ్డ సుజాత బర్త మొహం క్లోజప్‌లో గోచరిస్తోంది!

కాలం కర్కశంగా నమిలి పిప్పి చేసిన
ఆ బెండు మనిషి ప్రక్కగా
ఆ మసక నీడ కిరు ప్రక్కలా
మరో రెండు అసంపూర్తి మసక నీడలు!
విది వక్రించి
ఆమె మారణ చాయలు
కబందుని హస్తాల్లా అతన్ని కౌగలించు కున్న
రోజా

అనాథుల కాల వాల మైన ఈ దేశంలో
అడిషన్‌గా జత చేరె అభ్భాయిలు!
వీళ్ళు

తన అహపు అందమైన మెడలో
రోజా ముళ్ళ పంతలు
ఆ సర్ప నాట్యంలో
కదిలె పడగ నీడలు!

లాబం లేదు తనీ బావన బరించ లేదు ఇది పోవాలి తన అహం స్వచ్ఛంగా నిలవాలి అతనికి – ఆ పూర్ క్రీచర్ సుజాత బర్తకి తన చేతనైన రితిలో సాయం చెయాలి!

ఒక నిశ్చయానికి వచ్చి తిరిగి వచ్చిన రాదాకృష్ణకు క్యాజువాలిటి కంగారుగా తోచింది అదే క్యాజువాలిటి ఎస్ ఐ కి హెడ్ కానిస్టేబిల్‌కి తమ జేబులు నిండుతాయన్న ఆశ కలిగిస్తూ సుజాత బర్తపై ఒక్క మారుగా విషాదాన్ని కుమ్మరిస్తోంది! అతన్ని ఓదారుస్తున్న నర్సు బాగ్యమ్మ రాదాకృష్ణని చూసి లేచి నిలబడింది

డాక్టర్! ఆమె చనిపోయింది అంది

రాదాకృష్ణ సుజాత బర్త వేపోసారి దృష్టి సారించాడు పసిపిల్లలని పరికించాడు

ఆమె చనిపోవటమే మంచిదేమో అన్నాడు

ఏం మంచిది? స్టేటు మెంటు యివ్వలేక పోయింది ఎస్ ఐ హెడ్‌కానిస్టేబిలు గొడవ చేస్తున్నారు పోస్టు మార్టంకి పంపాలట! ఆత్మ హత్య అంటున్నారు కేసు పెడతారట! దొ●గ సచ్చి నోళ్ళు మెటికలు విరిచింది బాగ్యమ్మ

సుజాతకి ఆత్మహత్య చేసుకొనె అవసరం లేదు డాక్టరు గారూ, అన్నాడు సుజాత బర్త దిగులుగా

రాదాకృష్ణ ముందుకు నడిచాడు అతని బుజంపై చెయ్యి వేసి దిగులు పడకండి అంతా సహంగా

జరుగుతుంది అని బాగ్యమ్మ కేసి తిరిగి ఆ హెడ్ కానిస్టేబిల్‌ని యిలా పిలు అన్నాడు

మరో రెండు క్షణాల్లో రాదాకృష్ణ ముందు చిరునవ్వు చిందించే హెడ్ హాజరయ్యాడు అతని రెండు జేబుల కాకిరంగు చొక్కా మద్యలో రాదాకృష్ణ చూపుడు వ్రేలు ఆనింది

చూడు హెడ్డూ– వీళ్ళు మనకి కావలసిన వాళ్ళు

ఎస్– సార్ ●

అర్ధమైందా?

ఎస్ సార్

మన మామూళ్ళు మరో కేసులో!

ఎస్ ఐ గారికో ముక్క చెప్పండి

నేను చెప్పాల్సిన అవసరం లేదు నువ్వు చెప్పే మాతో మీకు చాల అవసరాలుంటాయన్న సంగతి మర్చి పోకండి పంచనామా పెట్టించి అయిదింటి కల్లా శవాన్ని ఆయనకి వప్ప జెప్పండి

మరో అర గంటలో మార్చురి వరండా జీవ కళతో ఉట్టి పడింది వేలిముద్రల ఎమ్ ఏ ఏ వీది చివరి స్పిరిట్ అమ్మే సీతారాం మందుల మంగపతి బ్రోకర్ బొలారాం దారిన పోయే దానయ్య ఆశీనులయ్యారు కాఫీలు సేవించారు సిగరెట్లు కాల్చారు చెప్పింది విన్నారు తోచింది అన్నారు మరో మారు కాపీ సేవించారు

పంచనామా అయిందనిపించారు సుజాత ప్రమాదవశాత్తు చని పోయిందన్నారు శవాన్ని భర్తకు అందింప జేశారు

ఆ సాయంత్రం– ఆరున్నర దాటు తున్న వేళ

ఎందరో చేరే చోటికి

అందరూ చేరు కునే చోటికి

సుజాత చేరుకుంది

శ్మశానంలో దూరంగా నిలబడి చూస్తున్నాడు రాదాకృష్ణ! చితికి దగ్గర్లో సుజాత భర్త ఆమె పిల్లలూ! జాజ్వల్య మానంగా వెలిగి పోతున్నాయి జ్వాలలు!

పొగలు!– నల్లటి– తెల్లటి పొగలు!

విచిత్ర మైన వాసన!

సూది పొడుపుల చలిగాలి!

నిర్వేదం

అంతా మాయ? మిద్య!

వెను దిరిగాడు రాదాకృష్ణ!

* * * *

పది రోజుల అనంతరం

మళ్ళీ హాస్పిటల్ కాంపస్‌లో

మిసిమి బంగారు ప్రాగ్దిశ ముసుగులందు ఉదయలక్ష్మి మేల్కాంచే వేళ హృదయలక్ష్మి లేడీస్ **హౌస సర్జన్ క్వార్టర్సు నుంచి బయట పడని వేళ, ఆమెకోసం వెయిట్ చేస్తున్న రాదాకృష్ణ మూడో** సారి విసుక్కుంటుండగా కమలాకరం వచ్చి ఉత్తర మొకటి అందించి వెళ్ళిపోయాడు చిరాగ్గా చూడ సాగాడా ఉత్తరాన్ని రాదాకృష్ణ!

సి యం వో గారికి సుజాత పోయిన విచారంలో మీరు చేసిన సహాయానికి కృతజ్ఞత కూడ చెప్పుకో లేక పోయాను నన్ను క్షమించండి మీ మేలు మళ్ళ షాక్ కొట్టింది రాదాకృష్ణకు! అతని అహం ఐస్ ముక్కలా కరగి పోసాగింది!

ఉత్తరంలోని సుజాత భర్త సంతకంలోని కృష్ణా రావు అన్న పదంలోని కృష్ణ శబ్దం, అతన్ని కృష్ణ సర్పంలా కాటు వేసింది

అవుతే కృష్ణా అన్న సుజాత పలవరింతల్లోని మూర్తి తను కాదా?– ఆమె భర్తేనా?

ఆలోచిస్తే తన పేరే సుజాత పలవరించిందన్న బావం సైతం యిప్పుడెందుకో అసందర్భంగా కనబడుతోంది!నర్సు బాగ్యమ్మ మాటలు గుర్తుకు వచ్చాయి

ఐ కేర్ టూ పెన్సు పార్ యూ అన్న సుజాత మాట అప్పటికి యిప్పటికి నిజమేనా?

రాదాకృష్ణ చేతిలోని కార్డు ముక్క నలిగి పోయింది విసిరి కొట్టబడింది పిల్ల తెమ్మర ఒకటి వచ్చి దాన్ని దూరంగా లాక్కు పోయింది

నో –నో! రాదాకృష్ణ సినిక్ కాడు!

తెలుగు సినిమా హీరోలా రోదించ లేడు

కనీసం విలన్లా ఆఖరుకి పరివర్తన చెంద లేడు!

అదిగో– హృదయలక్ష్మి!– ఆకు పచ్చని టెర్లిన్ చీరలో అదేరంగు లోనెక్ జాకెట్‌తో వీపు పై విరగ బోసుకున్న జుత్తుతో హంస నడకలతో వయ్యారంగా నడచి వస్తోంది

దగ్గరగా వచ్చింది

ఓ కే అంది రాదాకృష్ణని చూసి

ఆమె అందాన్ని నఖ శిఖ పర్యంతం పరిశీలిస్తూ ఓ కే అన్నాడు రాదాకృష్ణ చెట్టాపట్టాలు వేసుకుని ఇద్దరూ క్యాంటిన్ కేసి దారి తీశారు □

ఇ'వేమన'పద్యాలు



స్త్రీల ముఖము జూచి చిత్తంబు నిలకడ
చేయలేక నరుడు చెడుట గాదె
యేటికట్ట ప్రాను దెందాక నిలుచురా
విశ్వదాభిరామ వినురవేమ

జాతిని జాగృతం చేసిన వందేమాతరం



శ్రీ బంకిం చంద్ర చటర్జీ

పరదాస్యపు ఉక్కు పాదాల క్రింద నలిగి దినాతిదినంగా ఆక్రోశిస్తున్న భారతమాత దాస్యపు శృంఖలాలను త్రెంచివేయటానికి భారత ప్రజానీకానికి సింహ గర్జనలాంటి ఒక మంత్రాన్ని అందించాడు శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఆ మంత్రమే వందేమాతరం గీతం

వందేమాతరం గీతం బంకిం ఆనందమఠం నవలలో ఒక భాగం అసలు బంకిం వందేమాతరం గీతం రాసినప్పుడు ఈ గీతానికి భవిష్యత్తులో ఇంత ప్రాధాన్యత వస్తుందని ఎవరూ ఊహించలేక పోయారు అసలు బంకిం కూడా ఊహించలేక పోయాడని కొందరు అభిప్రాయపడ్డారు కాని అది నిజం కాదని మరికొందరు వ్యాఖ్యానించారు

అయితే 1883 జనవరి 6న కాళీ ప్రసన్నఘోష్‌కు రాసిన లేఖలో బంకిం తన హృదయావేదనను ఇలా తెలుపుకున్నాడు–

ఆనందమఠం రాసినందువల్ల నాకు కలిగే ప్రయోజనమేమిటి? దాని విశిష్టతను వివరించి నందుకు నీకు వచ్చిందేమిటి? పరస్పర అసూయ లతో స్వార్థంతో నిండిన ఈ మనుష్యులమీద ఏ ఆశా కలుగడం లేదు వందేమాతరం వారికి సరియైన నినాదం

ప్రస్తుతం అది నివురు గప్పిన నిప్పు ఆ నివురు తొలగాలంటే కొంతకాలం పట్టక తప్పదు

అందుకే బంకిం తన కూతురుతో ఇలా అన్నాడు–

ఇరవై ముప్పై సంవత్సరాల పిదప ఈ పాట వింటే చాలు బెంగాల్‌అంతా పిచ్చెత్తిపోయే రోజు వస్తుంది దీంతో బెంగాల్ తన కాళ్ళమీద తాను నిలబడ గలుగుతుంది

అలాగే జరిగింది–

కరాళ కాళరాత్రిలో దిక్కుతోచక అలమటించే భారత ప్రజానీకాన్ని వందేమాతరం వెన్నుతట్టి లేపింది వారిలో నూతనోత్తేజాన్ని కలిగించింది

అందుకే అరవిందుడు వందేమాతరంను గూర్చి యిలా అన్నాడు–

సారవంతమైన ఈ పునీత భారత భూమి నుండి పండంటి ఋషులు మునులు నాయకులలాంటి ఎందరో మహాపురుషులు ఉద్భవించారు అలాంటివారిలో బంకిం ఒకరు నిరాశా జనక రాజకీయవాతావరణంలో చైతన్యజ్యోతుల్ని నింపిన ఘనత ఈయన వందేమాతరం గీతానికి దక్కుతుంది

1905 జూలై 20న బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం గీతం వెలుగులోకి వచ్చింది అదే సంవత్సరం ఆగస్టు 7న కలకత్తాలో నిరసనదినం పాటించారు లక్షలాదిమంది "వందేమాతరం" గీతం ఆలపిస్తూ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు

ఆనాడు సభలు జరుపడానికి నాలుగుచోట్ల నాలుగు వేదికలను నిర్మించారు ఈ నాల్గు సభలలో సురేంద్రనాద్ బెనర్జీ భూపేంద్రనాద్ బోస్ అంబికా చరణ్ ముజుందార్ ప్రసంగించారు

అప్పుడే రవీంద్రుడు వందేమాతరం స్వదేశీ ఆత్మరూపంలో దానంతటది ఆవిష్కరింపబడ్డది అని అన్నారు

విదేశీ వస్తు బహిష్కరణోద్యమం సాగినప్పుడు ఈ గీతం మంత్రోపదేశంగా పని చేసింది విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు ఈ గీతాన్ని ఆలాపిస్తూ పికెటింగ్‌లోనూ ఊరేగింపుల్లోనూ పాల్గొన్నారు

లండన్ నుండి వెలువడే టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక 1906 సెప్టెంబర్ 10 నాటి సంచికలో ఈ గీతానికి సంబంధించిన వ్యాఖ్యను మొదటి పేజీలోనే ప్రచురించింది

1905 లో కాంగ్రెస్ మహాసభ వారణాశిలో జరిగింది ఈ మహాసభకు గోఖలే అధ్యక్షుడు

మంచి జరిగినా చెడు జరిగినా మన భవితవ్యం ఆంగ్లేయులతో ముడిపడి వుంటుందన్నాడు కాని లాల్ బాల్ పాల్ అందుకు అంగీకరించలేదు బెంగాల్‌లో మాత్రమే ఈ గీతం నిషేదింపబడిం దన్నారు గోఖలే ఈ గీతం పాడటానికి అంగీకరించక పోయేసరికి

ఆ తరువాత గోఖలే కొన్ని పంక్తులు మాత్రమే పాడినట్లు కనిపించింది సరళాదేవి గానం మొదలుపెట్టి గీతం మొత్తం పాడింది అలా గోఖలే ఈ గీతాన్ని పూర్తి చేశాడు

సురేంద్రనాథ్ బెనర్జీ మాలవ్యాల ప్రసంగాల మధ్యలో వందేమాతరం నినాదాలు మిన్ను ముట్టాయి

అలా వందేమాతరం బెంగాల్ ఉత్తరప్రదేశ్ మహారాష్ట్ర ఆ తరువాత దేశమంతటా మారుమ్రోగింది

అరవిందుడు వందేమాతరం పేర ఒక పత్రికనే నడిపాడు వందేమాతరం పత్రికలో బ్రిటిష్ ప్రభుత్వం వణికిపోయేలా వ్యాఖ్యలు చేశాడు 1908 మే 2న బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను నిర్బంధించింది

వీరసావర్కార్ లాలాహరదయాల్ ఇంగ్లాండులోనూ వీరేంద్రనాథ చటోపాధ్యాయ మేడం కామా ప్యారిస్‌లోనూ గదర్ సభ్యులు కెనడాలోనూ మరికొందరు విప్లవ వీరులు ప్రపంచమంతటా ఈ గీతాన్ని వ్యాప్తిలోకి తెచ్చారు

1923 లో వందేమాతరం గీతానికి మరో ఎదురుదెబ్బ తగిలింది ఈ సంవత్సరంలోనే కాకినాడలో కాంగ్రెస్ సభ జరిగినప్పుడు మహమ్మదాలీ అధ్యక్ష స్థానంలో వున్నాడు సభలో ఈ గీతం ఆలపించబడినప్పుడు అధ్యక్ష స్థానంలో వున్న మహ్మదాలీ అభ్యంతరం తెలిపాడు అప్పటినుండే ముస్లింలీగ్‌వారు ఈ గీతాన్ని ఇస్లాంకు వ్యతిరేకంగా పాటించసాగారు కాంగ్రెస్ దాన్ని నిషేదించాలని ఒత్తిడి తెచ్చారు

వారి ఒత్తిడికి లొంగిపోయి కాంగ్రెస్ వందేమాతరం గీతంలోని మొదటి రెండు చరణాలు మాత్రమే పాడాలని నిర్ణయించింది

అయినా ఈ గీతం ముస్లింల నిరసనలకు గురి అవుతూనే వచ్చింది కొన్ని సందర్భాల్లో ముస్లింలు ఈ గీతం పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు కనిపించింది

అప్పుడు గాంధీజీ విసిగిపోయి దురదృష్ట వశాత్తు మనకిప్పుడు చేటుకాలం వచ్చింది పూర్వకాలపు మేలిమి బంగారం ఇప్పుడు కల్తీ లోహమైంది అని హరిజన్‌లో వ్యాఖ్యానించాడు

వందేమాతరం గీతం లయబద్ధంగా లేదనే వాదన ఒకటి బయలు దేరింది అప్పుడే మాస్టర్ కృష్ణారావ్ ఈ గీతానికి చక్కని బాణీ కూర్చాడు

స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం జన గణ మనను జాతీయ గీతంగా నిర్ణయించింది స్వాతంత్ర్య సమరంలో చరిత్రాత్మక పాత్ర వహించిన వందేమాతరం గీతం జన గణ మనతో సమాన గౌరవ ప్రతిపత్తి కలిగి వుంటుంది అని రాజ్యాంగ సభలో ప్రకటించాడు అధ్యక్షుడు

రాజ్యాంగ సభలో సభ్యులీ విషయాన్ని చర్చించక ప్రభుత్వ నిర్ణయానికి వదిలేశారు ప్రభుత్వం సంగీతానికే ప్రాధాన్యత నిచ్చింది కాని ఈ గీతం జాతి జనుల్లో కలిగించిన ఉత్తేజాన్ని చైతన్యాన్ని అవగాహన చేసుకోలేకపోయింది

ఏమైనా వందేమాతరం భారతీయుల్లో చైతన్యాన్ని రేకెత్తించి స్వాతంత్ర్యోద్యమానికి ఊపు నిచ్చిన గీతం భారతీయుల హృదయాలలో ఈ గీతం తర తరాల వరకూ నిలిచి వుంటుంది

–ఏ పండరినాథ్

సీరియల్

ఎన్. భారతీ దేవి



ప్రేమసాగరం

(గత సంచిక తరువాయి)

సాయంత్రం అయిదు గంటలయింది ఆహ్వానితులంతా హొటల్ డాల్ఫిన్‌కు చేరుకున్నారు ఎంక్వైరిలో అడిగి పార్టీ వింగ్‌లోకెళ్ళారు అక్కడ పార్టీకి కావాల్సిన సరంజామా అలంకరణ ఆకర్షణీయంగా అందంగా ఉంది

మాదవరావుగారు రఘునాద్ ఇద్దరూ దగ్గరుండి అన్నీ స్వయంగా ఏర్పాట్లు చేయిస్తున్నారు

విశాలమయిన హాలు నిండా చక్కని ఖరీదయిన సోఫాలు స్టీలు కుర్చీలు అందంగా అమర్చబడ్డాయి ఎత్తయిన టేబులు మీద తెల్లటి క్లాత్ పంచారు మధ్యగా పెద్ద కేక్ చుట్టూ క్యాండిల్స్ కిటికిలకు గులాబీ రంగు బొంబే డైయింగ్ తెరలు ఎటు చూసినా ఖరీదయిన వాతావరణం ఖరీదయిన మనుష్యులు కనిపిస్తున్నారు

రఘునాద్ ఏ పనిలో నిమగ్నమయి ఉన్నా అతని మనస్సూ చూపులూ స్వప్న చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి చల్లటి చిరుగాలులు మెల్లగా వీస్తున్నాయి గాలికి స్వప్న ముంగురులు పట్టులా కదులుతూ ఆమె మోముకు వింత శోభనిస్తున్నాయి వచ్చే అతిదులను ఆహ్వానిస్తూ వాళ్ళతో కబుర్లు చెబుతూ అటూ ఇటూ తిరుగుతోంది స్వప్న ఆమె చూపులు జయరాం కోసం ఎదురు చూస్తున్నాయి అతనింకా రాలేదు అతని ఆలస్యానికి ఆమె మోము చిన్నబోయింది

చందేరి పట్టు చీరలో మ్యాచింగ్ నగలతో ప్రత్యేకమయిన అలంకరణలో ఉన్న స్వప్న దివి నుండి భువికేతెంచిన దేవకాంతలా ఉంది పొందికయిన అవయవసౌష్టవం ఖజురహో శిల్పాన్ని గుర్తుకు తెస్తుంది

పార్టీకొచ్చిన వాళ్ళ చేతుల్లో ఉన్న ప్రెజెంటేషన్స్ వాట కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టేబుల్ మీదుంచి ఖాళీగా కనిపిస్తున్న సీట్స్‌లో కూర్చుంటున్నారు

> **జరిగిన కథ–1** రఘునాద్ నేటిలో పేరున్న పెద్ద బిజినెస్ మ్యాగ్నెట్టు హాస్పటల్‌లో ఉన్న స్వప్నను చూడను వెళ్లిన రఘునాథ్‌కు గతం గుర్తుకు వస్తుంది మాదవరావు గారు రామారావుగారు ప్రాణస్నేహితులు మాదవరావు గారి ఏకైక సంతానం స్వప్న రామారావు గారి కొడుకు రఘునాద్ ఎల్లలు పుట్టినప్పటి నుంచి స్నేహితులిద్దరు వియ్యమందుకోవాలనుకునే వారు స్వప్నంటే రఘునాద్‌కు అమిత మైన ప్రేమ కాని స్వప్న జయరాంను ప్రేమించింది జయరాంకు స్వప్నంటే ప్రేమే స్వప్న పుట్టినరోజు పండుగను ఘనంగా హొటలులో చేయాలనుకుంటారు మాదవరావుగారు

మరో పది నిముషాలు గడిచేసరికి హాలంతా ఆడా మగా ఆహూతులతో నిండిపోయింది

జయరాం ఇంకా రాలేదు ఆ నిరీక్షణలో స్వప్న మనస్సులోని సంతోషం ఎగిరిపోయింది

లైట్లు వెలిగాయి సన్నని మ్యూజిక్ వీనుల విందుగా వినబడుతోంది పని మీద కంధకు వెళ్ళిన రఘునాద్‌తో కలిసి జయరాం వచ్చాడు

అతన్ని చూడగానే స్వప్న ముఖం దీప్తివంతమయింది అనేక భావాల సమ్మేళనంతో అతనికెదురొచ్చి ఆహ్వానించింది స్వప్న అతనెవరో అతన్ని చూడగానే స్వప్న కళ్ళలోని మెరుపూ ఏమి అర్థం కావటం లేదు రఘునాద్‌కు స్వప్న ఫ్రండ్ ఏమో అని సరిపెట్టుకుందామనుకున్నా స్వప్న అందర్ని వదిలేసి అక్కడ అతను ఒక్కడే ఉన్నట్టుగా అతనితో మాట్లాడుతూ కూర్చోవటం అతన్ని చూస్తున్నప్పుడు ఆమె చూపుల్లో మైమరుపు

అతను ఆమెకు అతి ముఖ్యమయిన కావాల్సిన వ్యక్తని చెప్పక చెబుతున్నట్టున్నాయి రఘునాద్‌కు మనస్సునెవరో బలవంతంగా మెలిపెడుతున్నంత బాధగా ఉంది స్వప్న అతనితో మాట్లాడుతుంటే అతని గుండెల్లో సన్నగా జ్వాల

అందరికి ప్లేట్స్‌లో ఫలహారాలు పంచబడ్డాయి స్వప్న కేక్ కట్ చేస్తున్నప్పుడు కూడా అతను ఆమె పక్కనే ఉండటం మొదటి ముక్క వాళ్ళ డాడీకి మమ్మీకిఅందించిం తర్వాత రామారావుగారి దంపతులకందించటం ఆమెకలవాటు ఎన్నో సంవత్సరాల నుంచి అలా జరుగుతూంది ఆ రోజు పనిమీద బొంబాయి వెళ్ళిన రామారావుగారి దంపతులు పార్టీకి రాలేకపోయారు

స్వప్న స్వయంగా జయరాంకు కేక్ ముక్క అందించింది ఆ ఇచ్చి పుచ్చుకోవటంలో ఆత్మీయతా అనురాగం కనిపిస్తున్నాయి

ఆ విషయం ఎవరూ పట్టించుకోకుండా అందరూ టిఫిన్ తింటూ జోక్స్ చెప్పుకుంటూ ఏవో లోకాల్లో విహరిస్తున్నారు

రఘునాద్ మాత్రం ఆ సంతోషంలో పాలు పంచుకోలేకపోయాడు ఒక మూలగా కూర్చున్నాడు పార్టీ పూర్తయి ఆహూతులంతా వెళ్ళిపోయేసరికి రాత్రి తొమ్మిది గంటలయింది అప్పటి వరకూ స్వప్న జయరాంనే అంటి పెట్టుకునుండటంతో రఘునాద్ ఆమెతో మాట్లాడే వీల్లేకపోయింది

రఘునాథ్‌ను భోజనానికుండమని మాదవరావుగారి దంపతులు బ్రతిమాలినా పనుందంటూ వెళ్ళిపోయాడు జయరాంను అలా స్వప్న అంటిపెట్టుకునుండటం మాదవరావుగార్కి నచ్చలేదు

పుట్టినరోజునాడు కూతురు మనస్సు నొప్పించటం ఇష్టంలేక అతనెవరనికూడా అడగలేదు

*   *   *   *   *

స్వప్నా! నీతో మాట్లాడాలి ఒకసారి మా ఇంటికి రాగలవా? ఫోన్ చేసి అడిగాడు రఘునాద్ ఆరోజు ఆదివారం కావటం మూలంగా కాలేజి లేదు సాయంత్రం నాలుగు గంటలకు వస్తానని చెప్పింది స్వప్న ఇంకేం మాట్లాడకుండా ఫోన్ పెట్టేసాడు

రఘునాద్ ఫోన్ చేసి మాట్లాడాలి అని చెప్పిందగ్గర్నుంచి స్వప్న మనస్సులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి

అతనేం మాట్లాడతాడు? రాత్రి పార్టీలో జయరాంను చూడగానే అతని ముఖ కవళికలు మారిపోయాయి అతనెవరని అడుగుతాడా? ఇప్పుడప్పుడే జయరాం విషయం తెలియనివ్వకూడదనుకున్నాను పార్టీలో అందరి ముందు బయట పడిపోయ్యాను నిప్పునయినా వడిలో దాచుకోవచ్చునేమోగాని ప్రేమను మాత్రం దాచుకోవటం చాలా కష్టం మాటల్లోనో చూపుల్లోనో ప్రేమ బయటపడుతూనే ఉంటుంది

తొందరపడి జయరాం విషయంలో బయటపడ్డాను ఇక నుంచి ఎన్ని గొడవలు తలెత్తుతాయో? ఎన్ని సమస్యలు ఎదుర్కోవాలో? అనుకుంది

డాడీ కూడా ముభావంగా ఉన్నారు ఆలోచనల వేడికి వళ్ళంతా జ్వరం వచ్చినట్టనిపించింది

సాయంత్రం నాలుగ గంటలయింది స్వప్న కారులో రఘునాద్ ఇంటికి వచ్చింది ఆమె కోసమే ఎదురు చూస్తున్నట్టుగా రఘునాద్ వరండాలోనే కూర్చునున్నాడు

రా స్వప్నా! కూర్చో అన్నాడు ఒక్క రోజులోనే అతని ముఖంలో చాలా మార్పు కనిపిస్తోంది అతనికెదురుగా ఉన్న సోపాలో కూర్చుంది ఇద్దరి మధ్యా నిశ్శబ్దం చోటు చేసుకుంది

పని మనిషి ట్రేలో వేయించిన జీడి పప్పు బిస్కట్లు టీ కప్పులు తెచ్చి వాళ్ళ మధ్యకు టీపాయ్ జరిపి దాని మీద పెట్టెళ్ళింది

ఏమిటి మాట్లాడాలన్నారు? నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అంది స్వప్న

టీ చల్లారిపోతుంది తర్వాత మాట్లాడుకుందాం ముందు టీ తాగు అంటూ ఒక కప్పు తను తీసుకుని మరో కప్పు ఆమెకందించాడు

ఆంటీ వాళ్ళు బొంబాయి నుంచి రాలేదా?

రాలేదు

ఏమిటలా ఉన్నారు?

స్వప్నా! నాకు సూటిగా మాట్లాడటం అలవాటు నువ్వూహించుకున్నంత హృదయ సంస్కారం నాకు లేకపోవచ్చు నన్ను అర్ధం చేసుకుంటావన్న నమ్మకంతో అడుగుతున్నాను నిన్న పార్టీలో నీ పక్కనున్న అతనవరు?

చకా చకా రంగులు మారిపోతున్నాయి స్వప్న ముఖంలో ఒక్క నిమిషం నిజం చెప్పటమా? మానటమా? అన్న మీమాంసలో పడిపోయింది ఎప్పుడయినా అతనికి నిజం తెలియాలి అబద్ధం చెప్పి ఇంకా అతన్ని మోసం చెయ్యటం కంటె నిజం చెప్పటం మంచిదనుకుంది

అతను జయరాం ప్రయివేట్ ఫ్యాక్టరిలో పని చేస్తున్నాడు అతని చెల్లెలు లక్ష్మి నా క్లాస్‌మేట్

అతనితో స్నేహం ఎలాంటిదో నేను తెల్సుకోవచ్చా?

స్నేహం అని చెబితే ఆత్మ వంచన చేసుకున్నట్టవుతుంది

ఆత్మీయుడా? అన్నాడు . అతన్ని నువ్వు ప్రేమిస్తున్నావా? అని అడగాలనుకున్నా అడగలేకపోయాడు అతను ప్రేమికుడు కాకూడదని కోరుకుంటోంది అతని మనస్సు

అంతకు మించిన అనుబంధం ఉంది మా మధ్య అతని ముఖంలోకి చూస్తూ ఆ మాటనే ధైర్యం లేక తల వంచుకుని అంది

అతన్ని ప్రేమిస్తున్నావా?

అవును

ఎప్పటి నుంచి?

ఎనిమిది నెలల నుంచి

ఎంత మందిని ప్రేమిస్తావు? రఘునాద్ గొంతులో కాఠిన్యం చోటు చేసుకుంది

చర్రున చూసింది అతని వైపు అతని చూపులు ఆమె కళ్ళలోకి చురకత్తుల్లా చూసుకుపోతున్నాయి ఆ తీక్షణతకు ఆమె చూపులు నేలవైపు తిరిగాయి

స్వప్నా! ప్రేమంటే ఏమిటి? నీ దృష్టిలో? మరోసారి రెట్టించి అడిగాడు

స్వప్న సమాధానం చెప్పలేకపోయింది

ప్రేమంటే జీవితాలతో ఆడుకోవటం కాదు

అలా అని నేననుకోవటం లేదు

మరయితే ఎందుకలా చేసావు?

ఏం చేసాను?

నీకు తెలియదా? నేను ప్రత్యేకంగా చెప్పాలా?

నేనేం తప్పు చెయ్యలేదు నేరం చెయ్యలేదు

చిన్నప్పటి నుంచి నన్ను ప్రేమిస్తున్నావు ఇప్పుడు మరొకర్ని ప్రేమిస్తున్నానంటున్నావు దీన్నేమంటారు? ప్రేమంటారా? జీవితాలతో ఆడుకోవటం అంటారా?

చిన్నప్పటి నుంచి మిమ్మల్ని ప్రేమిస్తున్నాను స్నేహితుడిగా బంధువుగా ప్రేమను గురించి ఆలోచనలు నా మనస్సులో కలిగిం తర్వాత ఒక్కసారి కూడా మిమ్మల్ని ప్రియుడిగాగాని భర్తగాగాని నేనూహించలేదు మీరు నన్ను అమితంగా ప్రేమిస్తున్నారన్న విషయం నాకు తెల్సు అది నా తప్పు కాదు అందుకు నేను బాధ్యురాల్ని కూడా కాదు

నిన్నెంతగా ప్రేమిస్తున్నానో నీకు తెల్సు తెల్సి కూడా నీ మనస్సులో నాపట్ల ప్రేమ లేనప్పుడు ఇన్ని రోజులనుంచి నీ అభిప్రాయం నాకెందుకు చెప్పలేదు?

ఎప్పటికప్పుడు చెప్పాలనుకునేదాన్ని అలాంటి అవకాశం మీరిచ్చేవారు కాదు మీ ముఖం చూస్తూ ఎప్పటికప్పుడు నేను చెప్పలేకపోయేదాన్ని అందుకు



నన్ను క్షమించు

క్షమించమన్నంత మాత్రాన నా గుండె మంట చల్లారుతుందా స్వప్నా' నువ్వు గౌనులు వేసుకునే వయస్సులో నన్నెత్తుకుని ఆడించాను నీ కోసం ఎన్నో రోజులు స్కూలుకెళ్ళకుండా మాష్టారితో దెబ్బలు తినే వాడని వయస్సు వచ్చిం తర్వాత నిన్ను గురించి మధురోహలతో నా మనస్సు నిండిపోయేది హృదయమంతా నువ్వు నిండిపోవటంతో మరో అమ్మాయిని గురించిన ఆలోచన కూడా నా మనస్సులో కెప్పుడూ వచ్చేది కాదు పదిహేడు సంవత్సరాలుగా నీ మీద పెంచుకున్న ప్రేమా నీ చుట్టూ అల్లుకున్న ఆశలు కట్టుకున్న ఊహా సౌదాలు ఎలా మరచిపొమ్మంటావు' అది నాకు సాధ్యం అవుతుందా? నాకే కాదు మనస్సున్న ఏ మనిషికి సాధ్యం కాదు స్వప్నా' నన్ను నేను వదులుకోలేను రఘునాద్ గొంతు బాధతో బొంగురుపోయింది


ప్రేమనేది రెండు శరీరాలకు సంబంధించిన విషయమే కాదు రెండు మనస్సులకూ డా సంబంధించిన విషయం నా మనస్సుతో సంబంధం లేకుండా నన్ను పెళ్ళి చేసుకుని ఏం లాభం? భార్య మనస్సులో తనకు చోటు లేదని తెలిసింతర్వాత అంతకు మించిన నరకం ఉండదు మగాడికి నువ్వు పంతంగా నన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటే చేసుకోగలవు మా మమ్మీ డాడీ నీ కోరిక తీరుస్తారు ఒక్క విషయం గుర్తుంచుకో బలవంతంగా నన్ను పెళ్ళి చేసుకోగలవేమోగాని నాతో కాపురం మాత్రం చెయ్యలేవు

తను విన్నది నిజమేనా? అలా వినబడిందా నాకు అనుకుంటూ ఉలికిపాటుగా ఆమె ముఖంలోకి చూసాడు ఆమె కళ్ళలో ఎరుపు జీరలు

వెళతాను అంటూ లేచింది ఆమెను కూర్చో అని చెప్పలేకపోయాడు స్వప్న వెళ్ళిపోయింది మనస్సు శూన్యంగా శరీరంలోని శక్తినంతా లాగేసినట్టుగా ఉంది రఘునాద్‌కు

ఆలోచనల తీవ్రతకు నరాలు చిట్లిపోతాయేమో అనిపించింది

స్వప్నా' ప్రేమ కొందరిపాలిట వరమయితే మరి కొందరిపాలిట శాపమవుతుంది నేను శాపగ్రస్తుణ్ణి అందుకే ఏ తప్పు చెయ్యకుండానే నువ్వు విధించిన ఈ శిక్షను అనుభవిస్తున్నాను నిన్ను నా ప్రాణంగా ప్రేమించాను నేను కోరుకున్న విధంగా ఆ బ్రహ్మ దేముడు నిన్ను నాకోసం సృష్టించాడనుకున్నాను నా ప్రేమ ఎలా మరిచిపోగలిగావు? నీ ప్రేమ విషయం చెబితేనే నా గుండెల్లో తుప్పు పట్టిన కత్తిని దించినంత బాధనిపించిందే రేపు నా కళ్ళ ముందే నీ పెళ్ళి జరుగుతుంది ఆ దృశ్యాన్ని నేనెలా చూడాలి' చూడకుండా ఎలా ఉండగలను? ఏం చెయ్యను స్వప్నా? నువ్వు నన్ను ప్రేమించకపోయినా నేను నిన్ను ప్రేమించాను నువ్వు నాకు దక్కకపోయినా నువ్వు సంతోషంగా ఉండాలని నీ నెత్తి మీద అక్షింతలు వేసి నిన్ను ఆశీర్వదించటానికి ఇది సినిమా కాదు జీవితం



రఘునాద్ కళ్ళ నుంచి నీళ్ళు చెంపల మీదుగా ధారాపాతంగా కారిపోతున్నాయి అతని మీద అతనికే అసహ్యమనిపించింది వెంటనే వెళ్ళి ఆ జయరాంను హత్య చేసి తన స్వప్నను దక్కించుకోవాలనిపించింది కాని ఏమి చెయ్యలేకపోయాడు భరించలేని తల నెప్పితో తల పట్టుకుని కూర్చుండిపోయాడు

*　　*　　*　　*

మాధవరావుగారు ఆయన భార్య జయంతి స్వప్నకు రఘునాద్‌ను పెళ్ళి చేసుకోమని ఎన్ని విధాల నచ్చజెప్పాలో అన్ని విధాలా నచ్చజెప్పి విసిగిపోయారు తన స్నేహితుడికి ముఖమెలా చూపించాలన్న మానసిక క్షోభతో ఆయన మంచం ఎక్కారు జయంతి కూతురు మనస్సు మార్చలేక భర్త వేదన చూడలేక తనలో తను కుమిలిపోతుంది

రామారావుగారు వచ్చారు మాధవరావుగార్కి జ్వరంగా ఉందని చూడటానికి స్నేహితుడిని చూడగానే మాధవరావుగారు ఉప్పెనలా పొంగుతున్న దుఃఖాన్ని ఆపుకోలేక స్నేహితుడి చేతుల్లో ముఖం దాచుకున్నారు

మాధవా' ఎందుకురా బాధ పడతావు' మనం అనుకున్నది అనుకున్నట్టు జరుగుతాయా? నువ్వెందుకిలా బాధ పడుతున్నావో నాకర్థం కావటం లేదు పెళ్ళిళ్ళు స్వర్గంలోనే జరుగుతాయంటారు నిజమేనేమో వాళ్ళిద్దరికి పెళ్ళి వ్రాసిపెట్టి లేదనుకోవాలి నేనయినా స్వప్న సంతోషాన్ని కోరుకుంటాను స్వప్న కోరుకున్నతన్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటుంది నువ్విలా మొండిగా అమ్మాయి పెళ్ళికి ఒప్పుకోకుండా బాధ పడితే అమ్మాయి మనస్సెంత బాధపడుతుందో ఆలోచించు నా మాట విను వాళ్ళిద్దరికీ పెళ్ళి జరిపించు నేను నిన్ను అర్థం చేసుకోలేనంత మూర్ఖుడిని కాదు నువ్వు నన్ను గురించే బాధ పడుతున్నావని నాకు తెల్సు' ఇంకేం ఆలోచించకుండా వాళ్ళ పెళ్ళికి ముహూర్తం పెట్టించు

రఘునాద్‌కు నేనేమని సమాధానం చెప్పగలనురా' బాధగా అన్నారు

కొంత కాలం బాధ పడతాడు తర్వాత వాడికూడా పెళ్ళి జరిపిస్తే భార్య ప్రేమలో గతాన్ని మర్చిపోతాడు

రఘునాద్‌కు నేను చేసిన అన్యాయానికి దేముడు కూడా నన్ను క్షమించడు స్వప్న పెళ్ళి జరగక ముందే నేను చచ్చిపోతే ఎంత బావుంటుంది' కన్నీటితో అంటున్న మాధవరావుగారి చేతిని తన చేతిలోకి తీసుకుని అనునయంగా నిమురుతూ "మాధవా ఎప్పుడూ నా ముందు ఇలా మాట్లాడకు బాధగా అంటున్న స్నేహితుని వైపు కన్నీటితో చూసారు మాధవరావుగారు

*　　*　　*　　*　　*

స్వప్న పెళ్ళి జరుగుతోంది పెళ్ళి పట్టు చీరలో కాటుక రేఖలు దిద్దిన విశాలమయిన కళ్ళు మరింత విశాలంగా మీనాల్లా ఉన్నాయి బ్యూటీ క్లినిక్ నుంచి వచ్చిన శారద చేసిన ప్రత్యేకమయిన అలంకరణతో స్వప్న అందాల రాశిలా దేవకన్యలా మెరిసిపోతూంది

మాధవరావుగారి ముఖంలో విషాద ఛాయలు స్పష్టంగా గోచరిస్తున్నాయి జయంతి బాధను దాచుకుని పైకి గంభీరంగా ఉండటానికి ప్రయత్నిస్తోంది రామారావుగారు ఆయన భార్య మాలతి దగ్గరుండి పెళ్ళి పనులు జరిపిస్తున్నారు

ఒక మూలగా నిలబడి స్వప్న పెళ్ళి చూస్తున్నాడు రఘునాద్

పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు వధూ వరులకు మధ్య అడ్డంగా ఉంచిన తెర తొలగించారు సానమీద కాలు కాలు తాకించారు బెల్లం జీలకర్ర నెత్తి మీద పెట్టారు బ్రాహ్మడు అందరికీ అక్షింతలు పంచి పెడుతున్నాడు ఫోటోలు తీస్తున్నారు

బజంత్రీలు వాయిస్తున్నారు వరుడు వధువు మెడలో మంగళ సూత్రం కట్టటానికి లేచాడు బ్యాండు మేళం మోత గుండెల మీద ఇనుప సుత్తితో బాదుతున్నట్టుగా ఉంది రఘునాద్‌కు బాధను చాలాసేపటి నుంచి బిగపట్టి ఉంచటం మూలంగా అతని కళ్ళు ఎర్రగా రక్తపు ముద్దల్లా ఉన్నాయి

కోరుకున్న వ్యక్తిని పెళ్ళి చేసుకోబోతున్న సంతోషంతో స్వప్న ముఖం

వెలిగిపోతోంది ఆమె పెదవుల మీద చిరు దరహాస చంద్రికలు వెలి విరుస్తున్నాయి

జయరాం వంగి స్వప్న మెడలో మూడు ముళ్ళు వేసాడు ఆ క్షణంలో రఘునాద్‌కు శరీరాన్ని మంటలో పెట్టి కాలుస్తున్నట్టుగా అనిపించింది అతని కళ్ళు రక్తాశ్రువులను కారుస్తున్నాయి

తన చేతిలోని అక్షింతలను వధూ వరుల వైపు విసిరాడు దూరంగా అక్కడ నుంచి కదిలి ఇంటి కెళ్ళి లాన్‌లో కూర్చున్నాడు

*   *   *   *   *

సమ్మోహనకరంగా అలంకరించుకున్న స్వప్న మొదటి రాత్రి కోసం ప్రత్యేకంగా మల్లెపూలతో అందంగా అలంకరించిన గదిలోకి అడుగు పెట్టింది

ఆమె కంటే ముందుగా ఆమె బట్టల మీద నుంచి సెంట్ పరిమళాలు ఆ గదిలో వ్యాపించాయి స్వప్న ముఖంలోని కాంతి ఆమె కళ్ళలోని కోరికా జయరాంను పరవశుణ్ణి చేసాయి

సిగ్గు బరువుతో మూసుకుపోతున్న కను రెప్పలను బరువుగా ఎత్తి భర్త ముఖంలోకి చూసింది స్వప్న ఆ నవ్వు అతని గుండెల్లోకి దూసుకుపోయింది ఆమెకు దగ్గరగా వచ్చాడు అతని చెయ్యి ఆమె బుజం మీద పడింది

తెరిచి వున్న కిటికిలో నుంచి ప్రవేశించిన చిరు గాలులు చిలిపిగా వాళ్ళను తాకాయి ఇరువురి మేనులు పులకించాయి

అతను ఆర్తిగా ఆమెను కౌగిలించుకున్నాడు అతని హృదయం మీద ఆమె తల అతని చేతులు ఆమె వీపుకు చుట్టుకున్నాయి ఇరువురూ ఒకర్ని ఒకరు అనురాగంగా అల్లుకుపోయారు ఎన్నో కబుర్లు దొర్లిపోతున్నాయి ఎన్నో అనుభూతులు ఆనందంగా పంచుకుంటున్నారు

పెదవుల దగ్గర పెదవులు వాటి మధ్య ఎన్నెన్నో ఊసులు మరో గంట గడిచింది స్వప్నను చుట్టుకున్న సిగ్గు తెరలు తొలగిపోయాయి ఆవేశం అనుభవంగా మారింది ఒకరి కోసమే ఒకరు సృష్టించబడినట్టుగా ఇరువురూ ఒక్కటే అన్న భావంలోకి దూసుకపోయారు

నో నో అలా జరగటానికి వీల్లేదు స్వప్న నా స్వంతం అంటూ అరిచాడు రఘునాద్ ఒకసారి చుట్టూ చూసాడు

స్వప్న పంచుకోబోయే అనుభూతుల్ని గురించి నేనూహించుకుంటూ అంతసేపూ ఊహాలోకంలో మునిగిపోయానా? అనుకున్నాడు

స్వప్నను గురించిన ఆలోచనలతో అతనికి పిచ్చెక్కేలా ఉంది భరించలేని బాధ ఆ బాధ నుంచి ఎలా విముక్తి చెందాలో అతనికి తోచలేదు

మైగాడ్! స్వప్నకు పెళ్ళి జరిగి ఇంకా కొన్ని గంటలు కూడా కాలేదు ఈ ఒక్క రోజుకే ఈ బాధను భరించలేకపోతున్నానే ఇక ముందు కొన్ని వేల రోజులు గడవాలి ఈ రోజులన్నీ ఎలా గడపాలో ఈ మరణ యాతన అనుభవించే కంటె ఒక్క సారిగా ఆత్మహత్య చేసుకుని చావటం మంచిదేమో ఇప్పటికే కుమిలిపోతున్న అమ్మా నాన్న కోసమయినా ఈ అగ్నిని గుండెల్లో దాచుకుని బ్రతకాలి తప్పదు అనుకుంటూ రెండు చేతుల్లో ముఖం దాచుకుని రోదించాడు రఘునాద్

*   *   *   *   *

నిరంతరం కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది ఆ పరిభ్రమణంతో రోజులు వారాలుగా వారాలు నెలలుగా నెలలు సంవత్సరాలుగా మారి పోతూంటాయి హఠాత్తుగా గుండె పోటుతో రామారావుగారు చనిపోయారు ఆయన పోయి సంవత్సరమయినా నిండక ముందే మానసికమయిన బాధతో రఘునాద్ అమ్మగారు కూడా పోయారు

తల్లితండ్రుల మరణం స్వప్న పెళ్ళి అతన్ని బాగా కృంగదీసాయి ఆ సమయంలో అతన్ని కంటిపాపలాగా కాపాడారు మాదవరావుగారి దంపతులు స్వప్నను మరిచిపోయే ప్రయత్నంలో తనకు తానుగా ఎన్నో పనులు సృష్టించుకుని నిముషం తీరిక లేకుండా యంత్రంలా జీవితాన్ని గడపటానికి అలవాటు పడ్డాడు

పగలూ రాత్రి బిజినెస్సే అతని ప్రపంచమయింది అతని శ్రమ ఫలించింది పట్టిందల్లా బంగారమయింది ఫ్యాక్టరీకి దగ్గరగా ఆధునికమయిన అన్ని

సౌకర్యాలతో [illegible] బంగళా కట్టించి స్వప్న [illegible] పెట్టాడు వాళ్ళ అమ్మగారి పేరుతో హైస్కూలు వాళ్ళ నాన్నగారి పేరుతో హాస్పిటల్ కట్టించాడు

రఘునాద్ చిన్నతనం నుంచి వాళ్ళింట్లో ఉన్న వంట మనిషి నాయర్ రఘునాద్‌ను కనిపెట్టుకుని ఆ బంగళాలో ఉంటూ అతనికి వండి అతను ఏ సమయానికి వచ్చినా ప్రేమగా వడ్డించి ఆలనా పాలనా చూస్తున్నాడు

రోజు కొక్కసారయినా మాదవరావుగారు రఘునాద్ దగ్గరకొచ్చి పెళ్ళి చేసుకోమని గొడవ చేస్తున్నారు ఎలాగయినా రఘునాద్ పెళ్ళి జరిపించాలని ఆయన తాపత్రయం

రఘునాద్‌కు స్వప్నను చూడాలని వున్నా జయరాం భార్యగా ఆమెను చూడలేక మాదవరావు గారింటికి రావడం మానేసాడు అతని బాదనర్థం చేసుకున్న మాదవరావుగారు కూడా అతన్ని రమ్మని బలవంతం చెయ్యటం మానుకున్నారు

ఎంత మరిచిపోదామని ప్రయత్నించినా గతం తాలూకు జ్ఞాపకాలను మరిచిపోలేక పోతున్నాడు రఘునాద్ కొన్ని సంవత్సరాల గతం కొన్ని రోజులలో మర్చిపోవటం సాధ్యమవుతుందా?

రోజులో ఏ కొద్దిసేపయినా విశ్రాంతి దొరికితే ఆ కాస్త సమయంలో మనస్సు స్వప్నవైపు పరుగులు తీస్తుంది మనస్సు బరువెక్కుతుంది

* * * * *

బాబూ! అన్న నాయర్ పిలుపుతో గతంలో నుంచి తేరుకున్నాడు రఘునాద్

ఏమిటి?

ఉబ్బి ఉన్న అతని కళ్ళను చూడగానే నాయర్ హృదయం బాధతో రెప రెపలాడింది

బాబూ! ఏం జరిగింది? ఎందుకలా ఉన్నారు? భయంగా ఆతృతగా అడిగాడు నాయర్

ఏంలేదు నన్ను విసిగించొద్దు అన్నాడు రఘునాద్ విసుగ్గా

ఏం జరక్కపోతే ఎందుకలా ఉన్నారు బాబూ?

జరిగింది ఎలా చెప్పాలో కూడా అర్థం కావటంలేదు ఇలా జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు దుఃఖంతో గొంతు పూడుకుపోయింది రఘునాద్‌కు

ఏం జరిగిందో అని భయంతో నాయర్ గుండె దడ దడలాడింది

ఏం జరిగింది బాబూ? భయంగా అడిగాడు

స్వప్నను మెంటల్ హాస్పిటల్‌లో జాయిన్ చేసారంట నిన్న ఉదయం

దేవతలాంటి స్వప్నమ్మకు పిచ్చెక్కిందా? నిజమా బాబూ?

నిజమే

మనక్కూడా తెలియనియ్యలేదే?

"మనకెందుకు తెలియనిస్తారు? వాళ్ళు మనుష్యులు కాదు రాక్షసులు స్వప్నకు మతిపోయేలాంటి పరిస్థితులు సృష్టించి ఆమెను హాస్పిటల్‌పాలు చేసారు రెండు చేతుల్లో ముఖం దాచుకుని రోదించాడు రఘునాద్

నాయర్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి

స్వప్న దురదృష్టంకొద్దీ ఈ నాలుగు రోజులనుంచి నేను ఊళ్లో లేను నిన్న ఉదయమే ఆమెను హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేసారంట

మీరెళ్ళి స్వప్నను చూసొచ్చారా?

చూసాను

ఎలా ఉంది బాబూ? ఆతృతగా అడిగాడు

స్పృహలో లేదు

డాక్టరేమంది?

పెద్ద డాక్టర్ జయానాగరాజ్ అనే ఆమె నాకు బాగా తెలుసు ఆమె [illegible] స్వప్నను పూర్తిగా తెలివిలోకి వచ్చింతర్వాత అన్నీ [illegible] విషయం చెబుతానంది బాగా నీరసంగా ఉంది తెలివి వస్తూపోతూ ఉంది

హాస్పటల్‌లో ఎవరున్నారు? ఆమె దగ్గర?

దిక్కులేని వాళ్ళకు దేవుడే దిక్కంటారు ఆ భగవంతుడే స్వప్నకు దిక్కు ఆయనే ఆమెను కాపాడాలి

భర్త అయినా ఆమె దగ్గర లేడా?

వాడా? వాడామెకు భర్త కాదు స్వప్న జీవితంతో ఆడుకుంటున్న రాక్షసుడు వాడే ఆమెకు మతిపోయేలా చేసాడు ఆమె పిచ్చిది కావటమే ఆ దుర్మార్గుడు కోరుకొనేది

కట్టుకున్న భర్త అంత దుర్మార్గానికి పాల్పడ్డాడా? అయినా స్వప్నమ్మకు పిచ్చెక్కితే అతనికి వచ్చే లాభం ఏమిటి?

స్వప్న ఆస్తి దాదాపు అరవయ్యి లక్షలు పైనుంటుంది ఆమెకు మతిస్థిమితం లేకపోతే ఆస్తి మీద అధికారాలన్నీ అతనికొస్తాయి అందుకే ఆ దుర్మార్గుడు అంత ద్రోహం తలపెట్టాడు స్వప్నకు

అటువంటి దుర్మార్గుడిని ఊరికే వదలకూడదు జైలుకు పంపించాలి

స్వప్న మళ్ళీ మామూలు మనిషి అవుతుందా అనిపించింది మంచానికి అంటుకుపోయి ఉంది అన్నాడు ఏడుస్తూ

* * * * *

సమయం రాత్రి ఏడు గంటలు దాటింది విశాఖలోని మెంటల్ హాస్పిటల్ వాతావరణం నిర్మలంగా ప్రశాంతంగా ఉంది

విశాలమైన కొన్ని ఎకరాల స్థలంలో కట్టబడింది ఆ హాస్పిటల్

ఆ హాస్పిటల్‌లో ఒక రూములో ఒంటరిగా కూర్చునుంది మూసివున్న తలుపులు వైపు చూస్తూ ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళలో కన్నీళ్ళు కూడా ఇంకిపోయాయి

జీవితం ఒక నాటకం అందులో మనం మన వంతు పాత్రలను నిర్వహిస్తున్నాం అన్నారు షేక్స్పియర్ ప్రతి మనిషి జీవితం ఒక నాటకమే అయినా కొంతమంది జీవితాలు ఊహలకందని మలుపులు తిరుగుతూ మరింత నాటకీయంగా ఉంటాయి అందుకు స్వప్న జీవితమే ఉదాహరణ

ఆగర్భ శ్రీమంతురాలిగా పుట్టి అష్ట ఐశ్వర్యాలు అనుభవించి ఏ సి రూముల్లో పట్టు పరుపులు మీద జీవితాన్ని గడిపిన స్వప్న ఈ రోజు మెంటల్ హాస్పిటల్‌లో కొబ్బరి పీచు పరుపు మీద కూర్చునుంది పిచ్చిదానిగా

జయరాం నిన్నెంతగా ప్రేమించాను? ఇప్పటికీ నిన్ను చూడాలని తపించిపోతుంది నా మనస్సు మనుష్యుల్లో నీలాంటి దుర్మార్గులు కూడా ఉంటారా? ఇంత జరిగినా నా గుండె ఇంకా బ్రద్దలవ్వలేదేం? నేనింకా చావకుండా బ్రతికున్నానేం?

గోడకు ఆనుకొని కూర్చుని ఏడుస్తూ తనలో తను అనుకుంది ఆమె మనస్సు గతం వైపు పరుగులు తీసింది

జయరాంతో స్వప్న జీవితం అద్భుతంగా మనోహరంగా గడచిపోతుంది ప్రపంచమంతా జయరాంగా కనిపిస్తుంది జయరాంను పెళ్ళి చేసుకోవటం ఆలస్యం చేసి ఎన్నో వెన్నెల రాత్రిళ్ళు వృదా చేసుకున్నాను అనుకుంది పెళ్ళి అయింతర్వాత చదువు మానేసింది

జయరాంను గురించి తండ్రయినా తేలికగా మాట్లాడితే సహించలేకపోయేది అతని మీద ఈగను కూడా వాలనిచ్చేది కాదు

ఎవరు ఏమనుకుంటారో అన్న ఆలోచన కూడా ఉండేదికాదు వాళ్ళమ్మను కూడా జయరాంకు భోజనం పెట్టనిచ్చేది కాదు తనే స్వయంగా దగ్గర కూర్చుని కొసరి కొసరి వడ్డించేది పగలూ రాత్రి అని ఉండేదికాదు అతనెదురుగా ఉంటే

జయరాం పేదవాడయినా భార్యను సుఖపెడుతున్నాడు అంతే చాలనుకుని తృప్తిపడేవారు మాదవరావుగారి దంపతులు

జయరాం మామగారింట్లోనే పూర్తిగా మకాం పెట్టాడు వాళ్ళమ్మా చెల్లి అంతకుముందు నుంచి ఉంటున్న చిన్న అద్దె ఇంట్లోనే ఉంటున్నారు

జయరాం ఒక గంట వాళ్ళమ్మా చెల్లిని చూడడానికి వెళితే ఆ ఆలస్యాన్ని కూడా భరించలేకపోయేది ప్రతి క్షణం అతను తన కళ్ళ ముందే ఉండాలనుకునేది

వాళ్ళిద్దరూ వేరుగా ఉంటున్నారు వాళ ఆలనా పాలనా చూడకపోతే ఎలా అన్న ఆలోచన ఉండేదికాదు స్వప్నకు

పెళ్ళి వయసుకు వచ్చిన కూతురితో జయరాం అమ్మగారు వంటరిగా ఉండటం మాదవరావుగార్కి బాధనిపించి తనే స్వయంగా వాళ్ళింటకెళ్ళి వాళ్ళకు నచ్చజెప్ప ఉంటున్న ఇల్లు కాళీ చేయించి తమింట్లో పెట్టుకున్నారు జయరాం అమ్మగారు చాలా మంచిది మాదవరావుగార్ని అన్నయ్యా అని ఎలిచేది తోబుట్టువులు ఎవరూ లేని మాదవరావుగార్కి ఆ పిలుపు అమృతంలా అనిపించేది స్వంత తోబుట్టువు కంటే ఎక్కువగా అబిమానంతో చూసేవారు ఆమెను లక్ష్మిది కూడా సర్దుకుపోయే మనస్తత్వం ఇద్దరికి ఇద్దరూ మంచివాళ్ళు కావటంతో ఇంట్లో ఏ చిన్న సమస్య కూడా తలెత్తేదికాదు

జయరాం అమ్మగార్కి లక్ష్మికి ఎ లోటూ లేకుండా జరిపేవారు మాదవరావుగారు జయంతి కూతురికి నాలుగువేల రూపాయల బట్టలు కొంటే లక్ష్మికి కూడా అంతే సమానంగా కొనేది

జయరాంకిప్పుడు ఆర్థికమయిన బాదలేదు తల్లి ఆరోగ్యం గురించి గాని చెల్లెలి పెళ్ళి గురించి గాని సమస్యలేదు

అతని అంతస్థు పెరిగింది హోదా పెరిగింది అంతకు ముందు వారానికి ఒక జత బట్టలు మార్చేవాడు ఇప్పుడు ఉదయం కట్టే బట్టలు వేసుకుంటే సాయంత్రానికి మార్చేస్తున్నాడు స్వప్న అతని కోసం ఎన్నో రకాల బట్టలు కొన్నది బూటు కలరు తగ్గినా చెప్పులు కొంచెం నలిగినట్టు కనిపించినా తనే స్వయంగా షాపుకెళ్ళి పది జతలు కొని తెచ్చేది అతని బట్టలు దగ్గర్నుంచి వాడే సెంటు వరకూ అన్నీ ఆమే తెచ్చేది

అతని కోసం కూతురు పెట్టే ఖర్చులు చూసి స్వప్న అతిగా ప్రవర్తిస్తుందనిపించినా ఖర్చు తగ్గించమని కూతురితో చెప్పలేక ఉన్నదంతా దానికేగా! ఎలా ఖర్చు చేసుకున్నా నాలుగు తరాల వరకు సరిపోతుంది అనుకుని మవునం వహించేవారు మాదవరావుగారు

డబ్బు తెచ్చిన ప్రత్యేకతతో ఖరీదయిన బట్టల్లో హుందాగా కనిపిస్తున్నాడు స్వప్న దృష్టిలో అతను యువరాజు అతను చేస్తున్న గుమస్తా ఉద్యోగం మానిపించి అతన్ని ఫాక్టరీక మేనేజర్ని చేసింది వాళ్ళ డాడి చేత అతని కోసం ప్రత్యేకంగా కారు కొనిపించింది

సాయంత్రం నాలుగు గంటలు కాగానే మాదవరావుగారు జయరాంను ఇంటికి పంపిస్తారు రాగానే ఇద్దరూ కల్సి సినిమాకో షికారుకో వెళతారు లేకపోతే బెడ్ రూమ్‌లో కెళ్ళి తలుపులు మూసుకుంటారు జయరాంకు స్వప్న అందించే సుఖం సౌఖ్యం మూలంగా ప్రేమంటే ఏమిటో తెలిసింది

అతనికి ఆమెను చూడగానే కోరిక వళ్ళు విరుచుకుని బుసలు కొడుతుంది స్వప్నకు మాత్రం అతనితో ఎప్పుడూ కబుర్లు చెబుతూ అతను మాట్లాడుతుంటే అతని కళ్ళలో చూస్తూ కూర్చోవాలనుకుంటుంది భార్యాభర్తల మద్య సెక్స్ బందం అన్నుద్దేశ్యంతో అతనుంటాడు అంతకు వెయ్యి రెట్లు మించిన అనుబందం ప్రేమనుకుంటుంది స్వప్న

రోజులు గడిచిపోతున్నాయి స్వప్నకు ఎప్పుడు తెల్లవారుతుందో ఎప్పుడు చీకటిపడుతుందో తెలియనంత వేగంగా గడిచిపోతున్నాయి రోజులు ప్రపంచంలో తన భర్త అంత గొప్పవాళ్ళు అంతకుమించిన శృంగార రసిక చక్రవర్తి లేడనుకుంటుంది స్వప్న

తనను తన భర్త ప్రేమిస్తున్నంతగా ఇంకే భర్తా తన భార్యను ప్రేమించలేడు ఒక్కగంట అతను ఆలస్యంగా వస్తే భరించలేదు అతని మాటల్లోగాని అతను చూపించిన ప్రేమలోగాని ఏ కాస్త మార్పు కనిపించినా ఆమె భరించలేదు అంతేకాదు అతను కాస్త అలిసిపోయినట్టు కనిపించినా సహించేదికాదు

(ఇంకా ఉంది)

....దారి ఒక్కటే!!

అడుసుమల్లి మల్లికార్జున

బోధి వృక్షం క్రింద బుద్ధ భగవానుడిలా– ఆ వేప చెట్టు క్రింద కూర్చొని వున్నాడు– ఆ ముసలాడు

యాభై వసంతాలుగా అదే అతని నివాస స్థలం రైల్వేగేటు దాటగానే నాలుగు రోడ్లు కలిసే చోట ఒక ప్రక్కగా పెద్ద వేప చెట్టు దాన్ని ఆక్రమించుకుని చుట్టూ అరుగు ఆ అరుగు ఆనుకుని ముసలాడు కూర్చొనే ప్రదేశం– భూమాత నగ్నంగా వుంటుంది

తూర్పు తెల తెల వారక ముందే చకచ వోరకంట లోకాన్ని గమనిస్తున్నప్పుడే– విద్యుల్లాసంగా ఎదో తత్వం పాడుకుంటూ వొచ్చేస్తాడు

తెల్లగా నిగ నిగ లాడుతున్న ఆ ప్రదేశాన్ని ఆప్యాయంగా చూసుకుని– గోనె సంచి పరచుకుని కూచుంటాడు ముందు తెల్ల గుడ్డ దాని మీద సిల్వర్ బొచ్చె అతని కార్యక్రమాలు పూర్తి అయినాకనే– సూర్య భగవానుడు తన కార్యక్రమాలు ప్రారంభిస్తాడు నిత్యం జరుగుతున్న తంతే అది

ఆ రోజూ – యధాలాపంగా తత్వం పాడుకుంటూ వున్నాడు జనాలకు ముసలాడి మీద జాలి తగ్గిందో లేక పుణ్యం మీద ఇష్టం లేకుండా పోయిందో– సాయంత్రమైనా అతని గల్లాపెట్టె గలగల లాడలేదు

చిరునవ్వుతో బిచాణా ఎత్తివేస్తున్న ముసలాడి కళ్ళు తళుక్కున మెరిశాయి

ఎదురుగా శశిరబాబు

శశిరబాబు ఎనాడూ రూపాయికి తక్కువ దానం చేసి ఎరుగడు ఒక్కోసారి అంతకంటె ఎక్కువ ఇస్తుంటాడు ఎప్పుడూ ముసలాడితో మాట్లాడడు మౌనంగా వచ్చి డబ్బులు యిచ్చి వెళ్తుంటాడు

శశిరబాబుని చూస్తే చాలు– ముసలాడి కళ్ళు చిత్రంగా మెరుస్తాయి ఎదో తెలని ఆప్యాయత అనురాగంతో అతని కళ్ళు చెమ్మగిల్లుతై

అతనిచ్చే డబ్బుల కోసం కాదు అంత కంటె మధురమైన సాన్నిహిత్యం వాళ్ళిద్దరి మధ్యా వుంది

ఆ అనుభూతి వాళ్ళిద్దరికే తెలుసు

ఆ గుండె తడ వాళ్ళకే పరిమితం

జీవిత ప్రారంభ దశలోని బాల్యం అతి మధురమైనది ఆ రోజుల్లో

నిక్కరు వేసుకుని బడి పుస్తకాలు సంచిలో పెట్టుకుని చిన్న పాదాలకు నల్లబూట్లు వేసుకుని టకటక లాడుతూ బడికి వెళ్తుండే వాడు శశిరబాబు

అదే చెట్టు క్రింద ఆ అరుగు ప్రక్కనే– తన ముసలి తండ్రి ప్రక్కన కూచొని అక్కడక్కడా పడవున్న డబ్బుల్ని ఏరుకుంటూ అప్పుడే వృత్తిలో అడుగు పెట్టేడు ఓ కుర్రాడు

పేరు మాత్రం ముసలాడే

ప్రతి రోజూ అదే దారిన కళకళ లాడుతూ వెళ్ళేవాడు శశిరబాబు సాయంత్రం రవంత అలసిన ముఖంతో వొస్తుండే వాడు

ఆలు చిప్పల్లాంటి కళ్ళతో ముసలాడు చూస్తుండే వాడు అట్లా చూచి చూసి– ముసలాడి గుండెల్లో తెలియని మమకారం ఏర్పడింది ఎప్పుడైనా శశిరబాబు కనిపించక పోతే– ముసలాడి మనసు కకావికలమై పోయేది తర్వాత రోజు కనిపించే వరకు అతని మనసు మనసులో వుండేది కాదు

వాళ్ళిద్దరి మధ్య మాటలు శూన్యం

రోడ్లో వెళ్తా వుంటె ముసలాడు అట్లాగే చూస్తుంటాడు

ఎప్పుడైనా శశిరబాబు చూసి చిరునవ్వు నవ్వుతాడు

ఆ నవ్వుకే ముసలాడి కళ్ళు తడుస్తాయి

ఓ శుభముహూర్తాన ముసలాడి తండ్రి చచ్చిపోయాడు యువరాజు కాస్తా మహారాజై పోయాడు– వేపచెట్టు సామ్రాజ్యానికి

ఒకసారి–

చెవిలో ఎంగిలి బడి తను వెలిగిస్తున్నాడు ముసలాడు అప్పుడే వచ్చిన శశిరబాబు జేబులోని ఎల్లర తను గుడ పెవేస్తూ– ముఖం అదోలా పెట్టి అడిగాడు

ఎందుకు 'త్రాగుతావ'

అంతే !!

జీవితంలో మళ్ళీ ముసలాడు బీడి ముట్టింది లేదు అతడు కూచొనే పరిసరాల్లో కూడా బీడి ముక్కలు కంటబడితే కస్సు మనేవాడు

రోజులు గడిచే కొద్దీ వయసుతో బాటు ముసలాడి గుండెల్లో మమకారం కూడా పెరుగుతూ వచ్చింది

చూస్తుండగానే శశిరబాబు కాలేజిలో చేరాడు రివిగా దర్జాగా యవ్వనంతో అందంగా వుండేవాడు ముసలాడు నిక్కర్ల లోంచి చిరిగిన పంచల్లోకి వొచ్చాడు

ఒకరోజు–

కళ్ళు మూసుకుని ఎదో పాడుకుంటున్న ముసలాడు అలికిడికి కళ్ళు తెరిచాడు

పది రూపాయల కాయితం

ఎదురుగా నవ్వుతో శశిరబాబు

ముసలాడికేమి అర్థం కాలేదు

ఉద్యోగం వచ్చింది – అంటూ అల్లంత దూరంలో వున్న స్నేహితులతో కలిసి పోయాడు

ఉద్వేగంతో ఆనందంతో ముసలాడి కళ్ళలోంచి కన్నీరు జలజల రాలాయి

తర్వాత కొద్దిరోజులు శశిరబాబు కనిపించలేదు బిడ్డ కనిపించని మాతృ హృదయంలా తల్లడిల్లి పోయింది– ముసలాడి మనసు ఎదో ఆలోచిస్తూ నిర్లిప్తంగా గడిపేవాడు

అప్పుడే విచిత్రంగా మాధవయ్య పంతులుతో ముసలాడికి మాటలు కలిశాయి

మాధవయ్య పంతులు ఎప్పుడైనా వచ్చి ఆ అరుగు మీద రవంత సేపు కూచొనే వాడు

జీవిత పరమార్థాన్ని బోధించే కొన్ని తత్వాలు చిన్న చిన్న సంస్కృత శ్లోకాలు అతని ద్వారానే విన్నాడు ముసలాడు అదే ధ్యాసతో అపలలగా వాటిని పాడేవాడు తెలియని పదాలకు అర్థం చెప్పించుకునే వాడు

ముసలాడి జీవితంలో అవి చాల అద్భుతమైన రోజులు

గురువులా వచ్చి దేవుడిలా మాయమయ్యాడు మాధవయ్య పంతులు ముసలాడు మాత్రం ఆ పాటలను వొదల లేదు

సూర్యుడు పడమటి కొండల్లోకి దిగిన తర్వాత లోకమంతా మంచమైన కాంతితో నిండుకుని వున్నప్పుడు– కమ్మని గొంతుతో ముసలాడు పాడే తత్వగీతాలను గమనించకుండా వెళ్ళేవారు అరుదు ఆ దారిన వెళ్ళే ప్రతి ఒక్కరూ ఆ పాటలకు కట్టుబడి పోయేవాళ్ళు ముసలాడి ఆదాయం కూడ పెరిగింది

ఆ సమయంలోనే ట్రైనింగ్ పీరియడ్ ముగించుకుని వొచ్చాడు– శశిరబాబు

తర్వాత వాళ్ళ జీవితంలో మార్పులు చకచకా

జరిగిపోయాయి ఉద్యోగంలో చేరిన శశిరబాబు పెళ్ళి చేసుకున్నాడు ఆ జంట ముచ్చటగా అట్లా వెళ్తుంటే ముసలాడి మనసు ఆనందంతో నిండిపోయేది శశిరబాబు కూడ జీవితంలో పడిపోయి ముసలాడి గురించి పెద్దగా పట్టించుకోలేదు ముసలాడు ఎప్పుడూ అట్లా ఆలోచించేవాడు కాదు శశిరబాబు కనపడితే చాలు

చాల రోజుల తర్వాత అడిగాడు శశిరబాబు

పెళ్ళి చేసుకున్నావా?

అంతే!!

మర్నాడు ఓ పిల్ల మెడలో పసుపు తాడుకట్టి తన ప్రక్కనే కూచో పెట్టుకున్నాడు

శశిరబాబు ఆ మాట అనకండా వుంటే ముసలాడు పెళ్ళి సంగతే ఆలోచించే వాడు కాదు

ఇద్దరూ సంసారంలో పడిపోయారు ఎవరి సంసారం వారికి భారమై సంతోషమై- చిత్ర విచిత్రంగా సాగింది

శశిరబాబు రెండు లక్షలతో ఒక చక్కని ఇల్లు కట్టించాడు ముసలాడూ ఒక పూరి పాక వేసుకున్నాడు

ఇద్దరూ జీవిత రదాన్ని నెట్టుకుని నడివయసులో ప్రవేశించారు

శశిరబాబుకి ప్రమోషన్ వచ్చి ఆపీసర్ అయ్యాడు పిల్లలు ఉద్యోగం తీరిక లేకుండా పోయింది

ఎప్పుడైనా వొచ్చేవాడు

రూపాయి కాయితం తీసి ముసలాడి దగ్గర వేసి వెళ్ళిపోయేవాడ శశిరబాబు ఆకారమే మారిపోయింది

గోల్డ్ ఫ్రేమ్ కంటి అద్దాలు చంపల దగ్గర తెల్లబడ్డ వెంట్రుకలు చిరు బొజ్జ – మనిషిలో గంబీరత హుందాతనం వుట్టిపడుతూ వుంటాయి

ముసలాడికి యాభై వసంతాలు నిండుకున్నాయి

అట్లా ఇద్దరూ బాల్య యవ్వన కౌమార్య దశలను దాటుకుని వృద్ధాప్యంలో ప్రవేశించారు

వయసు పైన బడ్డాక శశిరబాబు పూర్వంలా కనిపించే వాడు కాదు ముసలాడికి కూడ చూపు తగ్గిపోయింది

మామూలుగా వొచ్చిన ముసలాడు ఆ రోజు డబ్బులు రానందుకు బాద పడలేదు ఈ తత్వ గీతాలు పాడి అందులో బావాన్ని గ్రహించి కొంత నిబ్బరత అలవాటు చేసుకున్నాడు

ఆ చిరు సంధ్యా సమయంలో శశిరబాబుని చూసి ఆశ్చర్యపడ్డాను సామాన్యంగా చీకటి పడ్డాక ఎప్పుడూ కనిపించడు అట్లాంటిది ఈ రోజు కనిపించే సరికి ముసలాడికి చిత్రంగా వుంది

శశిరబాబు మౌనంగా కొంత చిల్లర తీసి ముసలాడికి యిచ్చి వెళ్ళిపోయాడు

ముసలాడికి ఎందుకో అనుమానం వేసింది ఆ నడకలో ఆ ముఖంలో ఎదో రవంత ఆలోచన దిగులు వున్నట్టు తోచింది కనుచూపు దాటే వరకు అట్లాగే చూస్తుండి పోయాడు

ఆ రాత్రి ముసలాడికి నిద్ర పట్ట లేదు

ఎన్నడూ లేనిది శశిరబాబు అలా చూసే సరికి ఎంతో బాద కలిగింది

ఆయనకేం మహరాజా మంచి మనసు కావలసినంత డబ్బు చక్కని సంసారం ఎప్పుడూ లేనిది – ఇన్నేళ్ళ తర్వాత ఎందుకట్లా వున్నాడు ఏమో! తన చూపులోనే తేడా వుంటుంది అంతే అనుకున్నాడు

జీవితము శాశ్వతము కాదూ
బావ రాజ్యమున కంతూ లేదూ

ఏ విదాన తుద నెగ్గేమో
దేవుడూ నిర్మోహ మాటంటా –

గొణుక్కుంటూ వుండిపోయాడు ఆ రాత్రి

వొంట్లో నలతగా వుండి ప్రొద్దున్నే నిద్ర లేవలేకపోయాడు మద్యాహ్నం బయలుదేరాడు అక్కడ కూచున్నాడే గాని మనసంతా శశిరబాబు మిదే కనిఎస్తాడేమోనని ఆశగా వుండిపోయాడు

శశిరబాబు కనిపించలేదు

ఆలోచనగా వుండిపోయాడు – ముసలాడు

చీకటి నల్లగా నిగనిగ లాడుతూ లోకంపై పడుతోంది పక్షులు కిలకిల మంటూ చెట్టు పైకి చేరుతున్నాయి వీది దీపాలు మిణుకు మిణుకు మంటున్నాయి

ఉన్నదేమో వున్నే వుంది
లేనిదేమో లేనే లేదు

ఉన్నది పొమ్మన్నా పోదూ
లేనిది రమ్మన్నా రాదూ

గొణుక్కుంటూ సర్దుకుంటున్నాడు ముసలాడు

అప్పుడే శశిరబాబు వచ్చి అరుగు మీద ఓ ప్రక్కగా కూచొని ముసలాడి వొంక చూస్తున్నాడు

ముసలాడు గమనించలేదు

ఎందుకో ముసలాన్ని అట్లాగే చూడాలనిపించింది శశిరబాబు పెదాలపై లేత నవ్వు మెరిసింది

ముసలాడితో పోల్చుకుని ఆలోచిస్తున్నాడు

ఏముంది? తేడా వాడూ పుట్టాడు తనూ పుట్టాడు వాడూ పెరిగాడు తనూ పెరిగాడు తన లాగే పెళ్ళి చేసుకున్నాడు అట్లాగే ముసలితనం వొచ్చేసింది – ఇద్దరికి

ఆలోచిస్తూ వులిక్కి పడ్డాడు –శశిరబాబు

ఎంత త్వరగా నడిచిపోయింది జీవితం

ఆలోచనతో శశిరబాబు మనసు నీరైపోయింది

అంతా సర్దుకుని పాట పాడుకుంటూ కర్ర సాయంతో పైకి లేచేడు ముసలాడు

ముసలాడితో తనివి తీరా మాట్లాడాలనిపించింది శశిరబాబుకి

ఇంటికేనా అడిగాడు

కళ్ళు చిట్లించి చూశాడు ముసలాడు

వొళ్ళు పులకరించింది



కూర్చోమన్నాడు శశిరబాబు అటు జరిగి స్థలం చూపించాడు

వొద్దులే బాబూ - అంటూ అరుగు ఆనుకుని చతికిలపడ్డాడు

అంతవరకు వున్న నీరసం ఆకలి కాస్తా మాయమైపోయాయి ఒకరి నొకరు చూసుకుంటూ వుండిపోయారు

ఎట్లా వుంది జీవితం

వూహించని ప్రశ్నకు ముసలాడు ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు

ఏమిటో! నిన్న పుట్టి ఈ రోజు ముసలి వాళ్ళమైనట్లుంది నవ్వేడు శశిరబాబు

నిజమే! బాబూ తమరు సంచి భుజానికి తగిలించుకుని బడికి వెళ్ళటం నాకు ఇప్పటికి కళ్ళ ముందు మెదలాడుతాది అప్పుడే జీవితం అయిపోయిందంటే నాకూ ఆశ్చర్యంగానే వుంది బాబూ ముసలాడు సంబరంతో ఇంకా మాట్లాడుతూనేవున్నాడు

అది సరే నువ్వెప్పుడూ బాధ ఎరగనట్లు ఎంతో సంతోషంగా వుంటావు జీవితం నకు బాగా సరిపోయినట్లుంది ఏమి సమాధానం వొస్తుందో అని శశిరబాబు ముసలాడి ముఖంలోకి చూశాడు

బాధలు ఎవరికి వుండవు బాబూ మాధవయ్య పంతులుగారి పుణ్యమా అని అప్పటికి చిరునవ్వుతో

... దారి ఒక్కటే!!

సర్దుకోవటం నేర్చుకున్నాను అన్నాడు ముసలాడు

మళ్ళీ ఇద్దరి మధ్యా నిశ్శబ్దం!!

ఇంకా ఎన్నో విషయాలు చెప్పాలని శశిరబాబు అనుకున్నాడు కాని మాట రాలేదు సంభాషణ అస్తవ్యస్తంగా సాగినా కొంత బాధ తీరినట్లైంది

చీకటి పడింది - లేచాడు శశిరబాబు

ముసలాడు కూడా లేచి నుంచున్నాడు

వెళ్ళే ముందు శశిరబాబు అన్నాడు-

ఈ మధ్య నాకు జబ్బు చేసింది పెద్ద జబ్బు మళ్ళీ వొస్తే బ్రతకను తిరిగి చూస్తానో లేదో! ఇంకా చాలా మాట్లాడాలని వుంది

తల వొంచుకుని వెళ్ళిపోతున్నాడు శశిరబాబు

శశిరబాబు గొంతులో జీర కనిపెట్టేశాడు ముసలాడు

అంత పెద్ద మనిషి అట్లా మాట్లాడే సరికి ముసలాడి కళ్ళు చెమ్మగిల్లినై

ఆలోచిస్తూ ఇంటి దారి పట్టాడు

శశిరబాబు మాటల్లో అర్థాన్ని వెతుక్కోసాగాడు ఎప్పుడూ లేనిది ఈ రోజు అట్లా ఎందుకు మాట్లాడినట్లు? పుట్టినప్పట్నుంచి వడ్డించిన విస్తరి ఆయన జీవితం మరి ఎందుకో ఆ ఆలోచన

పుట్టిన మనిషికి చావు తప్పదు జీవిత కాలంలో ఎంత సంతోషాన్ని ఎవరు పొందారనేదే ముఖ్యం -

మాధవయ్య పంతులు మాటలు గుర్తొచ్చాయి ముసలాడికి

ప్రశ్నలు వేసుకుంటూ సమాధానం వెతుక్కుంటూ రోజులు గడపసాగేడు ముసలాడు

అతని ఆలోచనలు ఒక కొలిక్కి రాకముందే - ఒక సాయంత్రం - ఊరేగింపుతో వొస్తున్న శశిరబాబు శవాన్ని చూశాడు ముసలాడు

వ్యాన్ పైభాగాన శశిరబాబు నిశ్చింతగా నిద్రపోతున్నాడు చుట్టూ వందల మంది జనం పెద్ద పెద్ద ఉద్యోగస్థులు ధనవంతులు అందరూ తలలు దించుకుని నడుస్తున్నారు ఎవరో మందు సామాగ్రి కాలుస్తున్నారు వ్యాన్ ముసలాన్ని దాటుతోంది

చీకటి పడింది అన్న మాటే ముసలాడి చెవుల్లో వినిపిస్తోంది

ముసలాడి కళ్ళంబడి నీళ్ళు రాలేదు

నిర్వికారంగా కూర్చుండిపోయాడు

అట్లా కూర్చునే

ఆ ఆలోచనతోనే

ఆ చెట్టు క్రిందనే చచ్చిపోయాడు ముసలాడు

సరిగ్గా అప్పుడే -

శశిరబాబు సమాధికి రంగులు వేస్తున్నారు

శ్మశానం ఆప్యాయంగా ఆహ్వానించింది ముసలాణ్ణి. □


సీక్రెట్ ఏజెంట్
విక్రమ్
2
ఆ రాత్రి పొద్దుపోయిన తర్వాత విమానాశ్రయంలో –
శుభం! ఇద్దరూ క్షేమంగా వెళ్ళిరండి
కృతజ్ఞతలు సర్!
విక్రమ్! మనం పట్టుకున్న అతని నుంచి ఏమైనా వివరాలు తెలిసాయా?
లేదు అతనికి టెలిఫోన్‌లో ఆదేశాలు అందాయట అతని వల్ల మనకి ఉపయోగం లేదు
కొద్ది గంటల తర్వాత లిలాబరి విమానాశ్రయంలో –
మీ బెల్టులని కట్టుకోండి మనం కొద్ది నిమిషాలలో కిందికి దిగబోతున్నాము
నేను విక్రమ్‌ని! ఇతను ఏజంట్ మార్టిన్
మీరు వస్తున్నట్లు చీఫ్ సందేశం పంపించారు సర్!
అందుకే అంతా సరిగా ఉంది హెలికాప్టర్ బయలుదేరటానికి సిద్ధంగా ఉంది
మంచిది!
ఆ హెలికాప్టర్ వారిని తీసుకుని దట్టమైన అరణ్యం సరిహద్దు వైపు వెళ్ళిపోయింది
ఆ అరణ్యం ఎక్కడ మొదలవుతుంది
తొందరలో నే మనం అక్కడికి చేరుకుంటాము
మిమ్మల్ని ఇక్కడ దించమని చెప్పారు
థాంక్స్
పద మార్టిన్! మనం లోపలికి వెళ్ళాలి
(ఇంకా ఉంది)
© RANG REKHA FEATURES PVT. LTD.

సీరియల్

చైతన్య స్వరూపం

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

సీత పెళ్ళి రామారావుతో జరిగింది

చదువు సంస్కారం మూర్తీభవించిన భర్త

భార్గవ జ్ఞాపకాలను పూర్తిగ చెరిపేసి మొదటి రాత్రి భర్త కౌగిలిలో తృప్తిగా సంతోషంగా ఆనందంగా ఒదిగిపోయింది సీత

* * * * *

అంతవరకూ చెప్పి ఆగిపోయింది స్వరూప

హరితకు ఆశ్చర్యంగా వింతగా ఉంది

ఈమె భర్త ఇంతటి దుర్మార్గుడా!

చూడమ్మా భార్గవ గారి నుండి ఎలాగయితేనేం సీత తప్పించుకుంది పెళ్ళి కూడా చేసుకుంది సీత కథ సుఖాంతం అయినట్లే కదా

కాదు అసలు కథ అక్కడ నుండి ప్రారంభమైంది తన వల్లో పడ్డ ఏ అమ్మాయిని అతననుభవించకుండా వదలని ఆ భార్గవ సీతనూ వదలలేదు భర్తతో సుఖంగా సంసారం చేస్తున్న సీత జీవితంలోకి వెళ్ళాడు భార్గవది ఒకటే పట్టుదల సీతను అనుభవించాలి

సీత తర్వాత జరిగింది ఏమీ చెప్పలేదా సీత జ్వాలగా ఎలా మారింది అని హరిత అడిగింది

స్వరూప సీత చెప్పిన కథ తర్వాత పుటలు తిరగేసింది

* * * * *

ఆఫీస్ రూంలో కూర్చుని ఫైళ్ళు తిరగేస్తున్నాడు రామారావు ఆ సమయంలో సీత అతన్ని డిస్టర్బ్ చేయదు ఏ నవలో పట్టుకుని కాలక్షేపం చేస్తుంది

కాలింగ్ బెల్ వినిపించడంతో సీత బయటకు వచ్చింది

ఒకతను నిలబడి ఉన్నాడు

లాయరుగారున్నారా

సీత రామారావుకు చెప్పింది

జరిగినకథ–2 కాలేజిలో లెక్చరర్‌గా పని చేస్తున్న స్వరూప స్వంత కొడుకుని హత్య చేసింది ఈ నేరం తనే కోర్టులో స్వయంగా ఒప్పుకుంది తప్పు ఒప్పుకుందే గాని వివరాలు చెప్పడానికి నిరాకరించింది తన తరపున వాదించడానికి వచ్చిన లాయరు హరితకు తన జీవిత విశేషాలను చెప్పసాగింది ఇద్దరు పిల్లల తల్లి అయిన స్వరూప భర్త భార్గవ దుర్మార్గాలను కళ్ళార చూసి అతనికి విడాకులిచ్చింది అంతే గాక అతనిని జైలుకి కూడా పంపించింది సీత డైరీలు చెప్పింది హరితముందు ఉంచింది స్వరూప సీత నళిని అక్కచెల్లెళ్ళు తల్లి లేని పిల్లలని తండ్రి మన్మదరావు వీళ్ళను అల్లారు ముద్దుగా చూసుకుంటున్నాడు సీత తను ప్రేమించిన భార్గవ మోసగాడని తెలుసుకొని తన తండ్రి తెచ్చిన సంబంధానికి తనకేమి అభ్యంతరం లేదని తండ్రితో చెపుతుంది

అతను లోపలకు వెళ్ళాడు

క్లయింట్లు రావడం మామూలే పనిమనిషితో కాఫీలు పంపించింది

కాఫీ తీసుకున్న తర్వాత అతను తనొచ్చిన పని చెప్పాడు

లాయరు గారూ నేను ఒక ముఖ్యమైన పని మీద వచ్చాను అంతా విని మీకిష్టమైతేనే కేసును టేకప్ చేయండి

చెప్పండి

ఇది మా భార్యాభర్తలకు సంబంధించింది కోర్టు వరకు వెళ్ళడం ఇష్టం లేక సరాసరి మీ దగ్గరకు వచ్చాను మా మధ్య ఏర్పడిన స్థంబనను మీరు పరిష్కరిస్తే కోర్టుకు వెళ్ళను అలా మీకు ఇష్టం లేనప్పుడు కోర్టులోనే పరిష్కారం కావాలంటే అలాగే చేద్దాం

కేసును టేకప్ చేసి మీ తరఫున వాదించడమే నా పని అలాకాక పరిష్కారం నన్నే చూపించమంటున్నారు అంటే నా మీద మీకు నమ్మకముందా నేను చెప్పినట్లు చేయగలరా

అతని కంటే తెలివిగా మాట్లాడాడు రామారావు

తప్పకుండా

అయితే చెప్పండి

మా పెళ్ళయి సంవత్సరమైంది నా భార్య అందమైంది చదువుకున్నది సంతోషంగా కాపురం చేస్తున్నాం నేను తాలూకాఫీసులో ఆర్డైగ పన్జేస్తున్నాను మధ్యతరగతి కుటుంబమయినా అప్పుల బాధలు గానీ అరమరికలు గాని లేవు

సంవత్సరంపాటు జరిగిన మా సంసారంలో పది రోజుల క్రితం ఏర్పడిన వివాదం మా ఇద్దరి మధ్య నిశ్శబ్ద వాతావరణాన్ని సృష్టించింది నా భార్య అసలు విషయం చెప్పింది ఆమె నాతో పెళ్ళికాక ముందు ఒకబ్బాయిని ప్రేమించింది ఆ విషయం నాతో చాలా కాలం చెప్పలేదు పది రోజుల క్రితం డబ్బు కోసం ఆమె పెట్టె చూస్తే-బట్టల మడతల్లో కొన్ని లెటర్లు కనిపించాయి అవి అతను రాసిన ఉత్తరాలు కోపం పట్టలేక వాటిని చూపించి ఏమిటని అడిగాను అయితే ఆమె చాలా తెలివిగా మాట్లాడింది పెళ్ళయింతర్వాత ఎప్పటి కప్పుడు చెప్పాలను కున్నాను ఎక్కడ తప్పుగా అర్థం చేసుకుంటారోనని చెప్పలేక పోయానంది

మామధ్య మాటలు కరువయ్యాయి నాభార్య స్వతహాగా ప్రేమలో పడిందా లేక మోసపోయిందా? అనే విషయంపై ఓ నిర్ణయానికి రాలేక పోతున్నాను కానీ నా భార్య నాతో పెళ్ళి కాక ముందు ఒకబ్బాయిని ప్రేమించింది అన్న నిజం తెలిసింతర్వాత మగాడిగా భరించలేక పోతున్నాను

ఇప్పుడు నన్నేం చేయమంటారు?

నా భార్యను విడిచిపెట్టమంటారా?

రాజీ పడి సంసారం చేయమంటారా?

అతను చెప్పడం ఆపాడు

రామారావు ఆలోచనల్లో పడ్డాడు

విడాకులకు ఆమె ఇష్టపడుతుందా?

అందుకంగీకరించదనే నా నమ్మకం ఎందుకంటే ఆమెకు తల్లి తండ్రులు తప్ప ఆస్తులు లేవు చదువుకున్నా బయటకు వెళ్ళే ధైర్యం లేదు

చూడండి విడాకులు ఏ ఒక్కరి ఇష్టప్రకారం ఇవ్వడం జరగదు పరస్పరం ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చింతర్వాత మాత్రమే సాధ్యమవుతుంది విడాకులకు ఆమె ఇష్టపడదని మీరే చెబుతున్నారు ఏ ఆడది తన సంసారాన్ని చేజేతులారా నాశనం చేసుకోవడానికి ఇష్టపడదు కానీ మగాడిగా భార్య ప్రేమ విషయం తెలిసిం తర్వాత గతాన్ని మరచి భార్యను ప్రేమించి జీవితంలో రాజీ పడి సంసారం చేయగల సంస్కారం మీకుందా

సూటిగా అడిగాడు రామారావు

ఈ సారి అతను ఆలోచించాడు

ప్రక్క గదిలోని సీతకు అంతా వినిపిస్తోంది

అతను రామారావు కళ్ళల్లోకి చూస్తూ ఒకవేళ మీరే నా స్థానంలో ఉన్నారనుకోండి మీరేం చేస్తారు? ఇలా అడిగినందుకు మీరు మరోలా భావించ

పప్పు

సీత ఉలిక్కి పడింది ఆ ప్రశ్న విని

భర్త ఏం చెబుతాడా అని చెవులు రిక్కించింది

లాయరుగా చెప్పను ఒక మగవాడిగా చెబుతాను ఈ రోజుల్లో ప్రేమ వ్యవహారాలు కేవలం బాహ్యాకర్షణలకు లోనై జరుగుతున్నాయి ఈ ఆకర్షణతో ముందు శరీరాలు కలుసుకుని తపన తీర్చుకోడానికి తహ తహ లాడుతుంది మగాడి మనసు ఆ మగాడి కోరికకు ఆ ఆడది లొంగి పోయిందా లేదా ఒక వేళ ఆ మగబుద్ధిని అసహ్యించుకుని అతనికి అతని ప్రేమకు దూరమై మరో మగవాడ్ని ఆ ఆడది పెళ్ళి చేసుకుని తర్వాత భర్తకు అంతా చెప్పితే ఆ ఆడదాన్ని క్షమించమంటాను నేనూ అదే చేస్తాను

నిట్టూర్చింది సీత

లాయరుగారూ ఆ ఆడది కాలు జారినా తప్పు చేయలేదని చెబుతుంది గ్యారంటీ ఏమిటి?

రామారావు మౌనం వహించాడు

సరేలెండి నా విషయానికి రండి నన్నేం చేయమంటారు

ఈ ప్రేమ విషయం తెలియకముందు మీరు మీ భార్యను ఎలా ప్రేమించేవారో ఇప్పుడు కూడా గతం మరచి అలాగే చేయండి అంతకు మించి మరో మార్గం లేదు ఎందుకంటే ఆమె విడాకులకు ఒప్పుకోదని మీరే చెబుతున్నారు అలా కాకుండా విడాకులే మీకు కావాలనుకుంటే అందుకు సంబంధించిన ప్రేమ లేఖలు ఫోటోలు కోర్టువారికి చూపించండి

థాంక్స్ చెబుతూ అతను లేచాడు

అతని పేరు చెప్పగలరా

భార్గవ

★ ★ ★ ★ ★

సీత రామారావుల దాంపత్య జీవితం నవ్వుల పువ్వులతో ముద్దు ముచ్చటలతో ఆనందంగా సంతోషంగా జరుగుతూంది

ఓ రోజు

రామారావు కోర్టుకెళ్ళిం తర్వాత గదిలో పుస్తకం చదువుతుంది కాలింగ్ బెల్ చప్పుడుకు తలుపు తీసిన సీత కొయ్యబారి పోయింది

ఎదురుగా భార్గవ

సీత లోపలకు రమ్మని చెప్పకుండానే చనువుగా వచ్చి సోఫాలో కూర్చున్నాడు

ఎందుకొచ్చావ్

ఆ ఒక్క మాటే అడిగింది సీత

కారణం పెద్దదే చెప్పాలంటే మాజీ ప్రేమికుడిని నువ్వెలా ఉన్నావో చూడాలనిపించింది ఎడ్రసు తెలుసుకుని మరీ వచ్చాను

ఎలా ఉన్నానో నీకనవసరం బయటకెళ్ళు

నా చేతిలోకి చిక్కినట్లే చిక్కి జారిపోయిన ఆడపిల్లలంటే నాకు విపరీతమైన మోజు నేనే తెలివైన వాడిననుకున్నాను కానీ నువ్వు అంతకంటే తెలివైన దానివని నా నుండి తప్పించుకున్నప్పుడే తెలుసుకున్నాను అందుకే అభినందించడానికి వచ్చాను

నీ అభినందనలు నాకు అనవసరం నిన్ను నీ ప్రేమను ఆ రోజులను ఏ రోజైతే నువ్వొక రాక్షసుడివని తెలిసిందో ఆ రోజే పీడకలగా మరచి పోయాను నా భర్తతో సుఖంగా సంసారం చేస్తూ హాయిగా బ్రతుకుతున్నాను నన్ను రెచ్చగొట్టకుండా బయటకు వెళ్ళు

నెమ్మదిగా అంది సీత

భార్గవ గట్టిగా నవ్వేడు

ఆమెకు దగ్గరగా వచ్చాడు

వెరీ గుడ్ నాగురించి చాలా తెలుసుకున్నావ్ ఒక్క విషయం మాత్రం తెలుసుకోలేదు నేను వేసిన వలలో చిక్కని ఆడపిల్ల లేదు చిక్కిన పిల్లను అనుభవించకుండా వదల లేదు నా కళ్ళు కప్పి ఎంత దూరం వెళ్ళినాసరే ఏస్థితిలో ఉన్నా వెంబడించి మరీ నా కోరిక తీర్చుకుంటాను అంత వరకు మనశ్శాంతి ఉండదు అందుకే ఇప్పుడు వచ్చాను అప్పటి కంటే ఇప్పుడు బాగా రంగు తేలేవు నీ అవయవాల పొందిక నన్ను పిచ్చివాడ్ని చేస్తుంది ఒక్కసారి నా



కోరిక తీరిస్తే మళ్ళీ నీకు కనిపించను

అంతే బార్గవ చెంప చెళ్ళుమంది

సిత ఆవేశంతో ఊగిపోతోంది

రాస్కెల్ ఆ మాట మళ్ళీ అన్నావంటే నిన్ను నరికేస్తాను ఒక భర్తకు భార్యను నన్ను తాకే అర్హత కూడా నీకు లేదు మర్యాదగా వెళ్ళిపో

సీతా ఇంత వరకూ నా మీద చేయి చేసుకున్న ఆడది సుఖంగా బ్రతకలేదు నిన్ను సర్వనాశనం చేయందే నిద్రపోను కొన్ని రోజుల క్రితం ఒక క్లయింటు మీ వారి దగ్గరకు వచ్చాడు భార్యా భర్తల కేసంటూ అదే మీరైతే ఏం చేస్తారన్న అతని ప్రశ్నకు మీవారేం జవాబిచ్చారో నీకు తెల్సు మన ప్రేమ కథ మీ వారికి తెలిస్తే ఏం చేస్తారో చూడాలని ఉంది ఆ క్లయింటు నేను పంపిన మనిషి నేనాడబోయే నాటకానికి మొదటి పాత్ర అతనితో నా పేరెందుకు చెప్పించానో తెలుసా ఉత్తరాలు ఫోటోలు ద్వారా మీ వారికి నీ ప్రేమకథ తెలిసినప్పుడు నీ ప్రేమికుడు ఎందరినో నాశనం చేసిన వాడని తెలుసుకుని కనీసం నిన్ను క్షమించడని తర్వాత నిన్ను వదిలేస్తారు అప్పుడు నీ బ్రతుకు ఏమవుతుందో ఊహించుకో అలా జరగడం ఇష్టం లేకపోతే ఒక్కసారి లొంగిపో

ఇంతలో పనిమనిషి లోపలకు రావడంతో బార్గవ గబగబ బయటకు వెళ్ళిపోయాడు

కుర్చీలో కూలబడి పోయింది సీత

సీత కళ్ళు కన్నీటితో నిండి పోయాయి

అతన్నెందుకు ప్రేమించాను

ఆ రాక్షసుడి వల్లో ఎందుకు చిక్కుకున్నాను?

ఈ విషయం భర్తకు తెలిస్తే

భగవాన్ రక్షించు

కోర్టు నుండి వచ్చింతర్వాత రామారావు సీత వాలకం చూసి ఏమిటని అడిగాడు

ఏం చెప్పగలదు?


ఏవండీ దయచేసి నన్నెక్కడికైనా తీసుకెళ్ళండి

సీత ఎందుకలా బేలగా అయిపోతుందో రామారావుకు అర్థం కాలేదు

నాన్నను చెల్లెలును చూడాలనిపిస్తుంది తీసుకెళ్ళండి అన్న సీత మాటలకు మరింకేం మాట్లాడలేదు రామారావు

* * * * * *

రామారావు కోర్టు కెళ్ళి వచ్చే వరకు క్షణమొక యుగంలా గడుస్తోంది



సీతకు ఏ సమయంలో బార్గవ వస్తాడో నన్న భయం గదిలో బిక్కు బిక్కుమంటూ కూర్చుంది

ఇంతలో కాలింగ్ బెల్

భయంతో వణికి పోయింది సీత

తలుపు తీయడానికే భయం

కాలింగ్ బెల్ మళ్ళీ

నెమ్మదిగా తలుపు తీసింది

ప్రక్కింటి వనజ

అమ్మయ్య ఇంకా వణుకు తగ్గలేదు

అదేమిటి అలా అయిపోతున్నారు

ఏం లేదు ఏం లేదు

మీరింకా తయారవ్వలేదేమిటి నాలుగయింది క్లబ్‌లో ఫంక్షను సంగతే మరచిపోయారా

అప్పుడు గుర్తొచ్చింది సీతకు లేడీస్ క్లబ్‌లో ఐదుగంటలకు ఫంక్షను వస్తానని మాటివ్వడం రామారావు కోర్టు నుండి వచ్చిన తర్వాత అలా వస్తానని చెప్పడం ఇంటోంచి బైట పడడమే మంచిది ఒంటరిగా ఉంటే పిచ్చెక్కేలా ఉంది

గబగబ టాయిలెటయి క్లబ్‌కు వెళ్ళింది

ఆ రోజు క్లబ్ ఏనివర్సిరీ

ప్రతి నెలా ఏదో ఒక ఫంక్షను ఏర్పాటు చేస్తారు ఫ్రెండ్స్ డే ఫైవ్స్‌డే ఇలా రకరకాల పేర్లతో ఫంక్షన్లు జరుపుతారు రకరకాల అంశాల మీద పోటీలు పెడతారు

క్లబ్ మెంబర్లు భర్తలతో వస్తారు

ఆ రోజు ఆఖరి అంశంగా

క్లబ్ ప్రెసిడెంటు ఒక డబ్బాలో చిన్న చిన్న కాగితపు ముక్కలను వేసి మగవారిని ఒక్కొక్కటి తీసుకోమంది ఆ కాగితం మీద ఏది రాసి ఉంటే అది వారు చేయాలి భర్తలు ఒక్కొక్కరు ఒక్కొక్క కాగితం తీసుకుని అందులో ఏముందో అది చేస్తున్నారు కొందరు సినిమా యాక్టరు రాజకీయ నాయకుడు సర్కస్ బఫూన్ పోజుల్లో డైలాగులు చెబుతున్నారు కొందరు డ్యాన్సు చేశారు పాటలు పాడారు భర్తలు ఆయా పనులు చేస్తుంటే భార్యలు ముసి ముసిగా నవ్వుతున్నారు

సీత ఓ ప్రక్కన కూర్చుని చూస్తుంది

కొంత సేపటికి రామారావు వచ్చాడు

అందరూ భార్యలను సంతోష పెడుతున్నారు మీరు కూడా అంది ప్రెసిడెంటు రామారావుకు డబ్బా అందిస్తూ

ఫైనాట్ అని ఓ కాగితం తీసుకున్నాడు

అందరికి చూపించాడు

భార్యను ఎత్తుకుని త్రిప్పాలి

అందరూ చప్పట్లు కొడుతుంటే సిగ్గుతో కుంచించుకు పోయిన సీతను ఎత్తి గిరగిరా త్రిప్పేసాడు రామారావు

ఫంక్షనయింతర్వాత ఇంటికి వచ్చారు

భోంచేసి రామారావు ఆఫీస్ రూంలో కెళ్ళాడు

గిన్నెలు సర్ది ఇంటికెళ్ళి పోతూ పనిపిల్ల సీత చేతికి ఓ కాగితం ఇచ్చింది సాయంత్రం ఎవరో వచ్చి ఇచ్చారంటూ

వణికే చేతులతో చదివింది

సీతా రేపు రాత్రికి ఈ ఊరు నుండి వెళ్ళి పోతున్నాను ఎందుకొచ్చానో నీకు ముందే చెప్పాను రేపు ఉదయం మీ వారు కోర్టుకి వెళ్ళగానే ఈ క్రింద రాస్తున్న లాడ్జికి నువ్వు రావాలి ఏమాత్రం ఆలస్యం చేసినా ఏం జరుగుతుందో

సరే మా శ్రీవారు!




గోద్రెజ్‌ని ఇంటికి తెచ్చిన రోజున తీసిన చిత్రం

కొన్నేళ్ల క్రితం నాటి మాట

అయితేనేం, మోహన్‌కి తన చిన్ననాటి నేస్తం గోద్రెజ్‌ని గురించిన తియ్యటి జ్ఞాపకాలు ఇంకా ఉన్నాయి మా యింట్లోనూ అదే సంగతి గోద్రెజ్ పైనే మా నమ్మకమూనూ

అందుకే, మా పెళ్లవగానే మా యింటికి తెచ్చుకున్నది గోద్రెజ్ రిఫ్రిజిరేటరే అవును మరి గోద్రెజ్ ఒక అగ్రగామి అయిన రిఫ్రిజిరేటర్ తరతరాలుగా కుటుంబంలో మొదటి ఎంపిక సహజమే కదా శ్రేష్ఠత విషయంలో గోద్రెజ్ సంప్రదాయం సుప్రసిద్ధమే వీరి గృహోపయోగ వస్తువులు కలకాలం నిలిచే విలువల ఆధారంతో తయారైనవి వీటితోటి సంబంధం బహుకాలం సాగే అనుబంధం

శ్రీవారి ముఖంలో ఇప్పటికీ అదే ఆకర్షణ వారితో ఇప్పటికీ అదే బలమూ, అదే విశ్వసనీయతానూ అచ్చం గోద్రెజ్ పోలికే!



బహుకాలం మీకు విశ్వాసపాత్రం

Godrej రిఫ్రిజిరేటర్

మేలైన శాస్త్ర పద్ధతిలో ఉత్పత్తులు

చైతన్య స్వరూపం

తర్వాత నీకే తెలుస్తుంది

ముక్కలు ముక్కలుగా చింపి కిటికీలోంచి పారేసి నిస్సత్తువగా కుర్చీలో కూలబడి పోయింది సీత

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు

తెల్లవారింది

గడియారంను చూస్తూ వణికి పోతూంది

ప్లీజ్ ఈ ఒక్క రోజు నన్ను విడిచి ఎక్కడకి వెళ్ళొద్దు

భర్తను కౌగిలించుకుని ఏడ్చేసింది

రామారావు కేం అర్థం కాలేదు

సీతా ఏమయింది ఎందుకలా అయి పోతున్నావ్

ఎం చెబుతుంది?

ఈ ఒక్క రోజు గడిస్తే భార్గవ వెళ్ళి పోతాడు

రామారావు ఎంత లాలనగా అడిగినా ఏడుపు తప్ప సమాదానం లేదు సీత నుండి ఆ రోజు కోర్టు కెళ్ళ లేదు భోజనాలయింతర్వాత బెడ్ రూంలో సీత దగ్గర కూర్చుని కబుర్లు చెబుతున్నాడు

సాయంత్రం పోస్టు మేన్ ఓ లెటరిచ్చాడు

లోకల్ డెలివరి

రామారావు కవరు తెరిచాడు

అంతే అతని ముఖంలో రంగులు మారాయి

కవరులోని ఫోటోలు లెటరు చూసాడు

లెటరు

లాయర్

నేను ఎవరినో మీకు తెలియక పోవచ్చు మాజీ ప్రేమికుడిగా మీ భార్యకు నేనంటే బాగా తెలుసు ఫోటోలు చూస్తే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదను కుంటాను మీతో పెళ్ళి కాకముందు మీ ముద్దుల భార్య సీత నన్ను ప్రేమించింది నాతో గడిపిన క్షణాలను చెరగని ముద్రలుగా తీయని కలలుగా కలకాలం దాచుకుందామని బాసలు చేసింది అయితే లాయరు సంబంధం తండ్రి చూడగానే ఉద్యోగం లేని నన్ను పెళ్ళి చేసుకుని బాద పడడం ఇష్టం లేక నాకు నా ప్రేమకు దూరమై మీతో పెళ్ళికి ఒప్పుకుంది

ఎన్నో రాత్రులు మొదటి రాత్రులుగా నాతో గడిపింది

ఈ రోజు మా ప్రేమ కథను శృంగార సన్నివేశాలను మీ ముందు ఎందుకు పెడుతున్నానో తెలుసా ఈ రోజు మీ భార్య నా మాజీ ప్రేయసి నాతో గడిపేందుకు వస్తుందని తెలిసి అలా జరగ కూడదనే ఉద్దేశ్యంతో మగవాడిగా సాటి మగాడికి సహాయం చెద్దామనే కోరికతో

మీ భార్యకు బుద్ధి చెప్పి మీ దార్లోకి తెచ్చుకోండి

మీ శ్రేయోభిలాషి
భార్గవ

కోపంతో ఆవేశంతో ఊగిపోయాడు రామారావు

సీత అందమైంది అమాయకురాలు కాదు కాదు

అంతా నాటకం

తనతో పెళ్ళి కాకముందు ఒకడి ప్రేయసి

అతనితో షికార్లు

కళ్ళెదుట కనిపిస్తున్న సాక్ష్యాలు

గదిలో కెళ్ళాడు

మంచం మీద కూర్చున్న సీతను జుట్టు పట్టుకుని క్రిందకు లాగి రెండు చెంపల మీద కొట్టాడు

ఆశ్చర్యంతో భయంతో వణికి పోయింది సీత

ఏమయిందండి అడిగింది నెమ్మదిగా

ఏమయిందా నీ నిజరూపం తెలిసింది నాతో పెళ్ళికాకముందు నువ్వెవడితోనో జరిపిన ప్రేమ భాగోతం తెలిసింది

ఫోటోలు లెటరు సీత మీదకు విసిరాడు

సీతకు వాటిని చూడగానే కళ్ళు తిరిగాయి

అంతా తెలిసి పోయిందనేగా నీ ఆశ్చర్యం

ఏం చెప్ప గలదు?

భార్గవను ప్రేమించలేదని చెప్పగలదా?

సినిమాలకు షికార్లకు వెళ్ళలేదని చెబుతుందా?

ఆదారాలు ఎదుట కనిపిస్తుంటే

కానీ ఆ ఉత్తరం పూర్తిగ అబద్ధమని తన మీద పగ తీర్చుకోడానికే అలా రాసాడని మాత్రం చెప్పగలదు అదే చెప్పింది

రాస్కెల్ అతన్ని ప్రేమించిన మాట సినిమాలకు షికార్లకు వెళ్ళిన సంగతి కరెక్టే నంటున్నావు కానీ అతను మోసగాడు రాక్షసుడని తెలిసిం తర్వాత అతని బారినుండి తప్పించుకున్నానంటున్నావు అంత తెగించిన దానివి అతనితో ఏ సంబంధం పెట్టుకో లేదని చెప్పితే నమ్మడానికి వెదవను కాను

లేదు లేదు లేదు అతనితో నా కెటువంటి సంబంధం లేదు అతనికి నేను దక్కలేదన్న కసితో పగతో ఇలా రాసాడు అంతా అబద్ధం ఏరోజైతే మీతో పెళ్ళయిందో ఆ రోజే ఆ జ్ఞాపకాలను మరచి మీ ప్రేమలో జీవిస్తున్నాను నన్ను నమ్మండి

సీత అతని పాదాలను పట్టుకుని ఏడ్చింది

రామారావు కాళ్ళు విదిల్చాడు

ఎంత బ్రతిమాలినా ఎన్ని విధాలుగా చెప్పినా రామారావు వినిపించుకోలేదు కోపంతో బయటకు వెళ్ళి పోయాడు

గుండెలు పగిలేలా ఏడ్చింది సీత

తనేం చెయ్యాలి?

భార్గవ రాసింది అబద్ధమని భర్తను ఎలా నమ్మించాలి?


తన జీవితం ఇలా తయారయిందేమిటి?

★ ★ ★ ★ ★


ఏరాత్రో ఇంటికి వచ్చిన రామారావుకు మంచం మీద సొమ్మసిల్లి పడుకున్న సీతను చూడగానే కోపమంతా పోయి జాలి కలిగింది సీతను లేపబోయి అంతలోనే ఫోటోలు లెటరు కళ్ళ ముందు మెదలగానే చేతులను వెనక్కు లాక్కున్నాడు

నేను తప్పు చేయలేదు నన్ను నమ్మండి

కలవరిస్తున్న సీతను చూసాడు



మెప్పుకోసం యత్నిస్తే



ధర్మపథం

మానవుని స్వభావం చిత్ర విచిత్రంగా ఉంటుంది. కొందరు గొప్ప శ్రీమంతులయినా, బయటికి సామాన్యుల వలె కనబడుతూ, సామాన్యమైన దుస్తులనే ధరిస్తూ, జనసామాన్యంతో కలిసిమెలిసి తిరుగుతూ ఉంటారు. కాశీలో కోటీశ్వరులైన ఒకరు పట్టణానికి కొంత దూరంగా గంగా తీరాన గల తమ భవనంలో నివసిస్తూ, సామాన్య జనంతో కలిసిపోయి ఇష్టాగోష్ఠి జరపడం నేనెరుగుదును. ఆయన నగరపాలక సంఘం వారి విద్యుచ్ఛక్తి పయి ఆధారపడక తమకై ప్రత్యేకంగా విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేసే యంత్రాలను పెట్టుకొన్నారు. అట్టి వ్యక్తి మావంటి వారితో సరదాగా మాటలాడడం ఆశ్చర్యాన్ని కలిగించేది. ఇది 55 ఏళ్ల క్రిందటి మాట! ఒక తెగవారు ఈ రీతిని ఉండగా, మరొక తెగవారు, ఆర్థికాన్ని బట్టి మంచి స్థితిలో లేక మధ్యతరగతికి చెంది ఉన్నా, తాము అత్యున్నత స్థితిలో ఉన్నట్లు నటిస్తూ, చాలా ఆడంబరంగా ఉంటారు. అందరినీ ఆకర్షించే మేలైన దుస్తులు ధరించాలనీ, సామాన్య జనులతో కలిసి ఉండడం తమ గౌరవానికి తక్కువ అని భావించి, గొప్పవారితోనే కలిసి ఉండాలనీ ఆశిస్తారు. తమకు ఎంతో పలుకుబడి వున్నట్లు నటిస్తూ, ఇతరులు తమ్ము ఆశ్రయించేటట్లు చేస్తారు. లేనిపోని వాగ్దానాలు చేస్తారు. ఆర్థికంగానో, మరో విధంగానో స్వల్పంగా సహాయాన్ని చేసి తమపై విశ్వాసం కలిగేటట్లు చేస్తారు. కాలక్రమంగా గాని అసలు రంగు బయటపడదు.

మెప్పుల కోసం ప్రయత్నించే వారిని రెచ్చకొట్టే స్వార్థపరులు కొందరుంటారు. వారు పొంగవేస్తే పొంగిపోయి పెద్ద పరుగులకి పరుగెత్తడం కూడా జరుగుతుంది. దానికి అప్పులు చెయ్యవలసి వచ్చింది. వీరి మాటలను బట్టి ఘరానా మనుష్యులని నమ్మి అప్పులిచ్చే అమాయకులూ ఉంటారు. ఆ అప్పులు తీర్చలేక, ఒత్తిడులకు తట్టుకోలేక ముఖం చాటు చేసుకుని తిరగవలసి వస్తుంది. దీని మూలంగా చెడ్డపేరు వస్తుంది.

గౌరవమనేది మానవుని ప్రవర్తన పయి ఆధారపడి ఉంటుంది కాని, ఆర్భాటం పయి ఆధారపడి ఉండదు. డబ్బు ఉన్నంత మాత్రాన మెప్పులు పొందరు. డబ్బు లేనంత మాత్రాన అగౌరవమూ రాదు. తన స్థితిగతులను చూచుకొని తదనుగుణంగా ఉత్తమ జీవితాన్ని నడిపినప్పుడే అందరూ మెచ్చుకొంటారు. శక్తికి మించి లేనిపోని పెద్ద పరుగులకు వెళ్లితే అనర్థం తప్పదు. తన్ను సామాన్య మానవునిగా భావించుకొని అందరూ హర్షించే ప్రవర్తనను అలవరచుకొనవలసి ఉంటుంది.

—బులుసు వేంకటరమణయ్య

కన్నీటి చారికలు బుగ్గల మీద అలాగే ఉన్నాయి.

ముఖం బాగా ఉబ్బింది.

సీతా....

నెమ్మదిగా పిలిచాడు.

సీత ఉలిక్కిపడి కళ్ళు తెరచింది.

రామారావు ఫోటోలు, లెటరు చింపేసాడు.

"సీతా.... నువ్వు తప్పు చేసావనడానికి సాక్ష్యాలున్నాయి. లాయరుగా వీటితో విడాకులు తీసుకో గలను. కానీ విడాకులు పేరుతో మన కుటుంబం రోడ్డున పడటం నాకిష్టం లేదు. ఈ విషయం తెలిసిందంటే అమ్మ, నాన్న సహించలేరు."

సీత నోటంట మాటలు రావటం లేదు.

"గతంతో సంబంధం నాకేమిటనుకుని మనుగడ సాగించడానికి ధైర్యం చాలటం లేదు. అలాగని నిన్ను ఇంట్లో ఉంచుకుని క్షణం క్షణం మానసిక క్షోభను అనుభవించలేను. అందుకనే ఓ నిర్ణయానికి వచ్చాను."

సీత గుండె వేగంగా కొట్టుకో సాగింది.

"నీ అంతట నువ్వే విడాకులకు ప్రపేరవ్వు! లేదా ఇంట్లోంచి బయటకు వెళ్ళిపోయినా సరే! ఏదో ఒకటి జరగాలి.. ఈ విషయం మూడో మనిషికి తెలియకూడదు.

రామారావు తన నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పేసి ఆఫీస్ రూంలో కెళ్ళిపోయాడు.

సీత కొయ్యబొమ్మలా నిలబడి పోయింది.

కొంత సేపటికి తేరుకుంది.

యంత్రంలా లేచి బట్టలు పెట్టెలో సర్దుకుంది.

గదిలోంచి బయటకు వచ్చింది.

రామారావు కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని ఉన్నాడు. అతని కళ్ళ నుండి రాలిన కన్నీటి చుక్కలు చెంపల మీద నిలిచి ఉన్నాయి.

సీత చూసింది.

అప్పుడే రామారావు చూసాడు.

మౌనంగా మెట్లు దిగింది సీత....

రాముడిచే అడవికి పంపివేయ బడిన అనాటి సీతలా.....

"సీతా.... మగవాడిగా నిన్ను బయటకు గెంటేస్తున్నాను. నీవు నిర్దోషివని ఋజువు చేసుకుంటే మనస్ఫూర్తిగా గుండెల్లో దాచుకుంటాను. అంతవరకూ నువ్వు ఏ అఘాయిత్యానికి పాల్పడకు." అని రామారావు మనసులో అనుకున్నాడని మాత్రం సీతకు తెలియదు.

(ఇంకా ఉంది)



భానుప్రియ ఆలాపన లో

యుగధర్మం లో నారీ దర్మం

శ్రీధర్ (ప్రభాకరరెడ్డి) తన కుమార్తె లక్ష్మి (జయసుధ)కు మరో యువకునితో పెళ్లి చేయడానికి నిశ్చయించి ఆమె పుట్టిన రోజున ఆహూతుల సమక్షంలో ఇలా ప్రకటించాడు ఫ్రెండ్స్! ఈనాటి మా లక్ష్మి బర్త్‌డే పార్టీకి ఒక ప్రత్యేకత ఉంది మా లక్ష్మికి ఇంతకు ముందు జరిగిన పెళ్లి పెళ్లే కాదు పీటల మీదినుంచి లేచిన మరుక్షణమే పెళ్లి రద్దయింది కాబట్టి లక్ష్మికి మరో పెళ్లి చెయ్యటంలో ఎవరి ఆక్షేపణ ఉండటానికి వీల్లేదు మిస్టర్ సురేష్ మాక్కాబోయే అల్లుడని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను

లక్ష్మి దిగ్భ్రమతో నాన్నా! అంది


అప్పుడక్కడికి వచ్చిన విజయ్ (కృష్ణంరాజు) ఇష్టంలేనప్పుడు బలవంతంగా పెళ్లి చేసే అధికారం మీకు లేదు అన్నాడు

శ్రీదర్ గుర్తుపట్టాడు ఎన్నో ప్రాణాలు బలి తీసుకుని జైలుకెళ్లిన హంతకుడివి మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వచ్చావ్! గెట్ట్‌వుట్!

మీకెంత ఐశ్వర్యం అహంకారం ఉన్నా – నేను మీ కూతురి మెళ్లో తాళికట్టిన అల్లుడ్నన్న సంగతి మరచిపోకండి ఇన్నాళ్ళూ కూతుర్ని కాపురానికి పంపించకుండా గుప్పెట్లో పెట్టుకోగలిగారు కాని ఆమె మనసులోంచి నన్ను తప్పించలేకపోయారు ఇప్పుడు నా భార్యను నేను తీసుకెళ్తున్నాను నన్నెవరూ ఆపలేరు అంటూ లక్ష్మి చెయ్యి పట్టుకున్నాడు విజయ్

శ్రీధర్ ఆగ్రహంతో ఒక్కడుగు ముందుకు వేశాడు అన్నిటికీ తెగించి మా లక్ష్మిని ఇక్కడ్నుంచి బలవంతంగా తీసుకెళ్లాలనుకుంటే మళ్లీ నిన్ను కటకటాల వెనక్కి పంపించేస్తాం – జాగ్రత్త!

మీరేమీ చేయలేరు పెళ్లయిన కూతురికి భర్త బతికుండగానే ఇష్టంలేకుండా పెళ్లి



చెయ్యాలనుకోవడం చట్ట విరుద్ధం ఆ నేరానికి మిమ్మల్ని నేనే జైలుకి పంపించగలను అంటూ విజయ్ లక్ష్మి వంక తిరిగి లక్ష్మీ! మీ నాన్నగారి ఆంతర్యం అర్థమైందిగా? నీ తండ్రి సిరిసంపదలు కావాలో నీ భర్త అనురాగం కావాలో నీ నిర్ణయాన్ని నిర్మొహమాటంగా చెప్పు! అన్నాడు



"బ్రహ్మాస్త్రం"లో కృ

ి.జి.

లక్ష్మి భర్తతో వెళ్ళడానికే నిశ్చయించింది శ్రీధర్ కొయ్యబారిపోయాడు

జి సత్తిరాజు నిర్మాణ సారథ్యంలో జి సూర్యనారాయణరాజు నిర్మించిన గణపతి పిక్చర్స్ యుగధర్మం చిత్రానికి జి రామమోహనరావు



విజయశాంతి



"రక్త తర్పణం"లో నరేష్, తులసి

దర్శకుడు సమర్పణ హరిహరరాజు సహ నిర్మాతలు నాగవర్మ విజయరామరాజు

రెండవ షెడ్యూల్ ముగిసిన బాలకృష్ణ దేశోద్ధారకుడు

ఈ చిత్రం పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో తయారవుతోంది హీరో గోపికి నాటకాలంటే పిచ్చి – చెడుని సహించలేడు అన్యాయాలు చేసేవారికి గుణపాఠం నేర్పుతూంటాడు అలాంటి మనస్తత్వమే గల హీరోయిన్ రాధది మరో గ్రామం ఈమె చదువుకున్నది గోపి రాధల మధ్య ఆ రెండు గ్రామాల మధ్య జరిగే రసవత్తరమైన కథ అస్తవ్యస్తంగా ఉన్న గ్రామ పరిస్థితులను చక్కదిద్దే గోపి – మయసభలో సుయోధనుడుగా ఛత్రపతి శివాజీగా నటించి రాధ ప్రశంసలందుకుంటాడు అంతకన్నా ఎక్కువగా తన అభిమానుల హర్షధ్వానాలు అందుకుంటారు బాలకృష్ణ ఆ పాత్రలో డిసెంబర్ 6 నుంచి 13 వరకు కోయంబత్తూరుకి యాభై మైళ్ళ దూరంలో ఉన్న అళియార్ డామ్ వద్ద షూట్ చేశాం రెండవ షెడ్యూల్‌ని జనవరి 1 నుంచి 10 వరకు పూర్తి చేశాం తరువాతి షెడ్యూల్స్ ఫిబ్రవరి 5 నుంచి 15 మార్చి 12 నుంచి 20 అన్నారు ఎస్ ఎస్ రవిచంద్ర ఈయన దర్శకత్వంలో ధనేకుల శివన్నారాయణ నిర్మాతగా చెరుకూరి హరనాథ్ బాబు సమర్పించే లక్ష్మి రామ ఆర్ట్స్ పిక్చర్స్ దేశోద్ధారకుడు చిత్రంలో బాలకృష్ణ విజయశాంతి సత్యనారాయణ రావు గోపాలరావు నూతన్ ప్రసాద్ గుమ్మడి సుధాకర్ గొల్లపూడి వంకాయల రాళ్ళపల్లి వీరభద్రరావు మాడా చిడతల అప్పారావు చిట్టిబాబు శ్రీరాజ్ అరుణ కాకినాడ శ్యామల మాస్టర్ రవి నటిస్తున్నారు గొల్లపూడి కథకు సత్యానంద్ మాటలు చక్రవర్తి బాణీలకు వేటూరి పాటలు రాశారు నందమూరి మోహనకృష్ణ ఛాయాగ్రాహకుడు




'డ్రైవర్ బాబు'లో రాధ, శోభన్‌బాబు

రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో కె ఎస్ రామారావు సమర్పించే "పుణ్యస్త్రీ'

ఆలూమగల అనురాగం మగువ జీవితంలో మాంగల్యానికి మనిషి జీవితంలో స్నేహానికి ఉన్న ప్రదాన్యతల ఆదారంగా నవరసభరితంగా ప్రముఖ తమిళ రచయిత విస్సు సమకూర్చిన కథ మురళిగా నాలుగు చిత్రాలలో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై తమిళంలో 32 చిత్రాలలో నటించిన కార్తీక్ సరసన 20 కన్నడ చిత్రాల్లో నటించిన భవ్య నాయిక నవంబర్ 16న మొదలెట్టిన షూటింగ్ డిసెంబర్ 22కి పూర్తవుతుంది అన్నారు రవిరాజా పినిశెట్టి ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కె బెనర్జి నిర్మించే ప్రమోద్ ఆర్ట్ పిలిమ్స్ పుణ్యస్త్రీ చిత్రంలో రాజేంద్రప్రసాద్ గొల్లపూడి అన్నపూర్ణ సంయుక్త మాస్టర్ ఆలీ ఇతర పాత్రదారులు సాయినాథ్ మాటలు వేటూరి పాటలు చక్రవర్తి సంగీతం కె ఎస్ హరి చాయ శ్రీనివాసరాజు శిల్పం తార నృత్యాలు అజయ్‌కుమార్ సహ దర్శకత్వం కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు పట్టాబి-మోహనరావు నిర్వహణతో కె ఎస్ రామారావు సమర్పకులు

ఈ సినిమా తీయటమే నేను చేసిన గొప్ప నేరం!



చిరంజీవి-కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో వెంకన్నబాబు చిత్రం

చిరంజీవి పక్కన బానుప్రియ హీరోయిన్ ఫిబ్రవరిలో పూజ మార్చి 11 నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది ఇది మా మహేశ్వరి మూవీస్ వారి 4వ చిత్రం అన్నారు నిర్మాత ఎస్ పి. వెంకన్నబాబు ఈయన చిత్రాన్ని చక్రవర్తి సంగీతం లోక్‌సింగ్ ఛాయతో ఎ కోదండరామిరెడ్డి డైరెక్ట్ చేస్తారు

ఆంధ్రసచిత్రవారపత్రిక

పాఠకులకి ప్రత్యేక ఆకర్షణ!

కొత్త శీర్షిక

అభిమాన తారలపై అభిప్రాయం!

తెలుగు చలన చిత్రరంగంలోని తమ అభిమాన తారలపై పాఠకులు తమ తమ అభిప్రాయాలని వెల్లడించటానికి ఈ శీర్షిక వేదికగా ఉపయోగపడుతుంది

ఉభయ తారకమైన ఈ శీర్షిక త్వరలో ఆంధ్రసచిత్రవారపత్రిక సినిమా పేజీలలో ప్రారంభం అవుతుంది

పాఠకులు తమ అభిమాన నటీనటులపై తమకు గల అభిప్రాయాలని నటన పాత్రల విషయంలో వారికి మీరు అందించే నిర్మాణాత్మకమైన సూచనలని వివరిస్తూ పావురావు సైజు పేజి (సుమారు 500 అక్షరాలు) మించకుండా కాగితానికి ఒకవైపే రాసి తమ ఫోటోతో సహా మాకు పంపగోరుతున్నాము

రచన ఫోటోలని సంపాదకుడు ఆంధ్రసచిత్రవారపత్రిక గాంధీనగరం విజయవాడ-520003 అన్న చిరునామాకు పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు అభిమాన తారలపై అభిప్రాయం అని రాయాలి

ప్రచురణార్హం కాని రచన ఫోటోలని తిప్పి పంపగోరేవారు తమ రచనలతో పాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా గల కవరు జతపరిచి పంపాలి వాటి విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు అవకాశం లేదు

ప్రచురింపబడిన వాటికి పారితోషికం ఉంటుంది

–సంపాదకుడు

సీరియల్



మనసుకు సంకెళ్ళు

ప్రమీలా జనార్దన్

(గత సంచిక తరువాయి)

ఏటేటా నిర్వహిస్తున్నట్లే ఆ సంవత్సరం గూడా నృత్య పోటీ నిర్వహిస్తోంది రాధాదేవి

ప్రదర్శనకు ముందు మాట్లాడుతూ రాధాదేవి తన విద్యార్థుల విదేశయాత్ర గురించి సభకు గర్వంగా చెప్పింది

ఇలాంటి విద్యార్థులు దొరకడం నా అదృష్టం నాట్య కళారంగానికే వీళ్ళు ఆభరణాలలాంటి వాళ్ళు అంటూ వార్నందర్ని సభకు పరిచయం చేసింది

ఆమె ప్రసంగం తర్వాత పోటీ నృత్యాల కంటే ముందుగా అమెరికాలో మొదట ప్రదర్శించ బోయే సుధ నృత్యం చూస్తారంది

సుధ నాట్యం మొదలయింది

ఏదేశంలో ప్రదర్శించ బోయే నృత్య మనే కాకుండా సుధే విదేశాలకు వెళ్ళాలన్న ఆలోచన చేసిందని తెలియడంతో ప్రేక్షకులకు ఆమె మీద అభిమానం ఏర్పడి కుతూహలంగా చూసేట్లు చేసింది

మెరుపు తీగలా కదులుతూ నృత్యం చేస్తోంది సుధ

రెండు నిమిషాలు గడిచాయి

మెరుపు తీగ నేల రాలినట్లయింది సుధ కాలు జారి పడిపోయింది

అయ్యో ప్రేక్షకుల గొంతులన్నీ ఒకేసారి పలికాయి

ముందు వరుసలో కూర్చున్న వారు గబగబ స్టేజి మీదికి వచ్చారు

సుధ లేచేందుకు ప్రయత్నిస్తోంది కాని సాధ్యం కావడం లేదు నొప్పి అంటూ పసి పిల్లలా ఏడుస్తోంది

జరిగినకథ–3 పరంధామయ్య గారి కూతురు ప్రతిమ కొడుకు శ్రీనివాసరావు మధ్య తరగతికి చెందిన పరంధామయ్య గారు ప్రతిమ పెళ్ళికి తన శిష్యుడైన రవిని డబ్బు అప్పు అడగాలను కుంటాడు ఈ విషయం ముందే తెలుసుకున్న ప్రతిమ రవిదగ్గరికి వెళ్ళి తన తండ్రి వచ్చి డబ్బు అప్పు అడిగితే ఇవ్వవద్దని రవికి చెపుతుంది అప్పు అడగ వచ్చిన పరంధామయ్య గారితో తనే ప్రతిమను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్లుగా చెపుతాడు రవి సుధకు దూరం అవాలంటి తను వెంటనే వేరొకరిని పెండ్లి చేసుకోవాలని నిశ్చయించు కుంటాడు రవి ప్రతిమ రవిల పెళ్ళి నిశ్చయమైంది ఈ విషయం తెలిసి సుధ తండ్రి మోహనరావు తల్లి సుబ్బద్రమ్మ సుధకి విషయం ఎలా చెప్పాలా అని మదన పడతారు ఊరి నుంచి వచ్చిన సుధ ఆ రోజే రవికి పెళ్ళిందని తెలిసి కొయ్యబారి పోయింది అతనిని కలుసుకోడానికి పెళ్ళి జరిగిన గీతా మందిరానికి ఆమె వెళుతుంది రవి ప్రక్కన ప్రతిమని చూసిన సుధకు మళ్ళీ మతి తప్పింది సుధను చూడను హాస్పిటల్‌కి వెళ్ళిన రవికి గతం గుర్తుకు వచ్చింది సుధ నాట్యం అంటే రవికి ఇష్టం నాట్య ప్రదర్శన ఇవ్వడానికి సుధ విదేశాలకు వెళ్ళడానికి నిశ్చయించుకుంది

దెబ్బతగిలినట్లుంది హాస్పిటల్‌కు తీసుకెళతాను అందరికీ చెబుతున్నట్లుగా చెప్పి బైటికి వచ్చి భార్య రవి సహాయంతో కూతుర్ని కారులో బ్యాక్ సీట్లో పడుకోబెట్టాడు

అతడి కారు ముందుకు పోగానే రవి కారు గూడా కదిలింది అందులో రాధాదేవి మరి కొందరు వ్యక్తులు గూడా ఎక్కారు

* * * * *

సుధ కేదో చిన్న దెబ్బ తగిలి వుంటుందని డాక్టరు మందు లివ్వగానే తగ్గిపోతుందని అనుకున్నారు అందరు కాని డాక్టరు పరీక్ష చేసి కుడికాలి ఎముక దెబ్బతిన్నదని నృత్యం చెయ్యలేదని చెప్పాడు

ఈ మాత్రానికే ఇంత ఘోరమా ఆశ్చర్యంగా వుందందరికీ

డాక్టర్! డాన్సు చెయ్యకున్నా పరవాలేదు ఆమె ఆరోగ్యంగా ఆనందంగా వుండగలదా? ఆ షాక్ నుండి తేరుకోగానే ఏదో అనుమానం రాగా ఆందోళనగా అడిగాడు మోహనరావు

మీరు ఆమె గురించి ఏ విషయంలోనూ భయపడక్కర్లేదు నాట్యకారిణిగా నిలబడ లేదంతే అన్నాడు డాక్టర్

సుధను పడుకో బెట్టిన గదిలోకి వచ్చాడు మోహనరావు

సుధ మత్తుగా పడుకొని వుంది

డాక్టరు ఏమన్నారండి? కూతురి ప్రక్కన కూర్చొని వున్న సుబద్రమ్మ భర్తను చూడగానే ఆత్రంగా అడిగింది

ఆమెను బైటికి తీసుకెళ్ళి విషయం చెప్పాడు మోహనరావు

పోన్లెండి బాధ పడతా మెందుకు? మన కింతే ప్రాప్తం అనుకోవాలి అది డాన్సు చెయ్యక పోతే వచ్చే నష్టం ఏమీలేదు పచ్చ పచ్చగా మన కండ్ల ముందుంటే చాలు అంది సుబద్రమ్మ నిట్టూరుస్తూ

కూతురు డాన్సు చెయ్య లేదనడం బాధాకరంగా వున్నా ఆమెకు జీవితమే లేకుండా చేసే ప్రమాదమేం జరగలేదన్న తృప్తి ఆమెను ఆ విషయానికి అంత ప్రాముఖ్యత నివ్వనియ్యలేదు

కాని భవిష్యత్తు గురించి బంగారు కలలు గంటున్న సుధ కావార్త ఆశనిపాతమే అయింది

సుధ కోలుకొనే వరకు ఆమె కామాట చెప్పలేదెవరూ

ఇరవై రోజుల తర్వాత ఆమె మెల్లగా నడవ గలుగుతోంది

డాక్టర్ నన్నెప్పుడు డిశ్చార్జ్ చేస్తారు? అడిగిందో రోజు డాక్టరు కాలు చూస్తుండగా

తొందరేముందమ్మా? అన్నాడతడు కాలు చూస్తూనే

తొందరంటా రేమిటి డాక్టర్ ఇప్పటికే ఆలస్యం అయింది నేను నృత్య ప్రదర్శనలు ఇచ్చేందుకు విదేశాలకు వెళుతున్నాను డాక్టరు కాలు ప్రక్కకు జరిపే సరికి నొప్పిపుట్టిందేమో అబ్బ! అంటూ ఆగిపోయింది

నొప్పి పూర్తిగా తగ్గ లేదన్నమాట అన్నాడు డాక్టరు

లేదు డాక్టర్ తగ్గిపోయింది ఏదో కొద్దిగా

డాక్టరు జాలిగా చూశాడు

ఆమె మాటల్లో తొందరగా ఇంటికి వెళ్ళాలన్న ఆత్రం కనిపిస్తోంది ఆ కండ్లలో కలలు

తనిక నృత్యమే చెయ్యలేదంటే ఆమె ముఖంలో విషాదాన్ని వూహించలేక పోతున్నాడు

సుభద్రమ్మ కూతురికేం చెప్పలేనిదానిలా నిల్చొని వుంది

సుదా చిన్నగా పిల్చాడు డాక్టరు

డాక్టర్ మీరేం ఆలోచించకండి నాకేం నొప్పిగా లేదు నన్ను తొందరగా పంపించెయ్యండి అతని మౌనం చూసి తనను ఎప్పుడు ఇంటికి పంపించాలా అని ఆలోచిస్తున్నాడనుకుంది సుద

నిన్ను ఎప్పుడు ఇంటికి పంపించినా నీవు కోరుకున్న జీవితాన్ని అందుకోలేవమ్మా అన్నాడు డాక్టరు

డాక్టరు మీరేమంటున్నారు? కలవరంగా చూసింది సుద

నీవిక డాన్సు చెయ్యలేవమ్మా

డాక్టర్ అరిచినట్లుగా అంది

వీల్లేదు డాక్టరు అలా కాకూడదు నా జీవిత లక్ష్యాన్ని సాదించుకొనేలా చెయ్యండి నా తపస్సు వృదా కానివ్వకండి నన్ను నాట్యం చెయ్యగలిగేలా చేస్తానని చెప్పండి డాక్టర్ ఎడుస్తూ ప్రాదేయపడుతున్నట్లుగా అంటున్న ఆమె మాటలకు అతడి హృదయం ద్రవించిపోయింది

ఈ కళాతపస్వి కెందుకింత శాపం? ఆమె వైపు చూశాడు

ఏమాత్రం అవకాశం ఉన్నా నీకి మాట చెప్పేవాణ్ని కాదమ్మా జీవితం విధి ఆడించే నాటకం నీవు కృంగిపోకూడదు

డాక్టర్ దుఖం మాటలను రానివ్వడంలేదు

తను నిర్మించుకున్న ఆకాశహర్మ్యాలన్నీ ఒక్కసారిగా తనముందే కుప్ప కూలిపోతున్నట్లనిపిస్తోంది

తనిచ్చిన ప్రదర్శనలొక్కొక్కటే గుర్తుకొస్తున్నాయి

తనను ప్రశంసించిన ప్రముఖుల రూపాలు కండ్ల ముందు కదులుతున్నాయి

సుదా నీవు నాట్యాలయం పెట్టాలి రాదాదేవి మాటలు చెవుల్లో మార్మోగుతూంటే మేడమ్ అంటూ రెండు చెవులు గట్టిగా మూసుకుంది

సుదా నీవల్ల నాట్యకళ బాగా వృద్ధిలోకి వస్తుంది విదేశాలకు వెళ్ళే ప్రయత్నం మొదలుపెట్టిన రోజు తన చేతిని చేతుల్లోకి తీసుకుని ఆనందాతిశయంతో అన్న రాదాదేవి కండ్ల ముందు కదలగానే దుఖం మరింత హెచ్చింది

లేదు మేడమ్ ఈ సుద బ్రతుకు నిరర్ధకం తల గోడకేసి కొట్టుకుంటుంటే ఏమిటిది? అంటూ డాక్టర్ ఆపబోగా వదలండి అంటూ అతణ్ని బలంగా వెనక్కు నెట్టింది

సుదా డాక్టరు స్థబ్ధుడయ్యాడు

సుద గోడ కానుకుని నిల్చుంది తను డాక్టరును త్రోసేసిందన్న విషయమే మరిచినట్లుంది ఎటో చూస్తోంది

సుదా కూతురి చూపులు చూసి బయపడింది సుభద్రమ్మ దగ్గరికి వెళ్ళి చెయ్యి పట్టుకొని పలకరించబోతే పురుగు వాలినట్లుగా చూసి చేతిని విసురుగా తీసేసి మంచం మీద కూర్చుంది సుద ఆమె చూపుల్లో మార్పులేదు ఆ గదిలో తను గాక మరో యిద్దరు వ్యక్తులు వున్నారన్న విషయమే గుర్తించినట్లులేదు

డాక్టర్ ఏమిటలా వుంది? సుదకేమయింది? బయంగా చూస్తూ అడిగింది సుభద్రమ్మ

ఇలా రండమ్మా సుభద్రమ్మను గది బైటికి తీసుకొచ్చి ఆమెనలా కొది [illegible] ఒంటరిగా వుండనివ్వండి మనసు కుదుటపడుతుంది అన్నాడు

కాని ఆమెలో ఆ సాయంత్రానికి కూడా మార్పులేదు [illegible] స్థితిలో లేదని తెలుసుకున్నాడు డాక్టరు

సుద మాట్లాడడమే లేదు ఆమె ప్రపంచమే వేరుగా వుంది శూన్యంలోకి చూస్తూ కూర్చోవడం పడుకోవడం ఎప్పుడు ఎడుస్తుందో ఎప్పుడు నవ్వుతుందో తెలీదు ఎవరు పలకరించినా పలకడంలేదు తనను కాదన్నట్లే వుంది

ఇంజక్షన్ చేసినా వులకదు పలకదు

టాబ్లెట్ చేతికిస్తే మింగుతుంది

తిండి ముందు పెడితే తింటుంది కాని ఎదుట వున్న మనుషుల వైపు గూడా చూడదు

ఆ నిర్లిప్తత చూసేవారికి బయం కలిగిస్తోంది

ట్రియానికి బోజనం పెట్టకపోతే అడుగుతుందేమోనని ఒక పూట బోజనం పెట్టలేదు కానీ పలితం శూన్యం

రెండు రోజులయ్యాక ఆమె శారీరకంగా తిన్న దెబ్బ మనసును మరింత దెబ్బతీసింది సైకియాట్రిస్టుకు చూపించండి అతడి నర్సింగ్‌హోమ్‌కు తీసకెళ్ళండి అన్నాడు డాక్టరు

అక్కడినుండి సుదను ఇంటికి కూడా తీసుకురాకుండా నేరుగా కిషోర్ నర్సింగ్‌హోమ్‌కు తీసుకెళ్లారు

బయపడకండి ఆమె తొందరలోనే బాగైపోతుంది అన్నాడు డాక్టర్ కిషోర్ విషయాలన్నీ విని ఆమెను చూశాక

★ ★ ★ ★ ★

వారం క్రిందట బొంబాయి వెళ్ళి ఆరోజే తిరిగి వచ్చాడు రవి

ఆఫీసుకు వెళ్లాక తెలిసిందతనికి సుద గురించి

సుదకెలా వుందోనని మోహనరావుకు ఫోన్ చేస్తే మేనేజర్ ఫోన్ ఎత్తాడు

మోహనరావు ఆఫీసుకు రావడంలేదని సుద విషయం చెప్పాడు

సుదకు మతి చలించడమా నమ్మలేనివాడిలా అన్నాడు

ఏ హాస్పటల్‌లో వుంది? అడిగాడు



మనసుకు సంకెళ్ళు

రవి వెంటనే హాస్పిటల్‌కు వచ్చాడు

నాకిప్పుడే తెలిసింది సుదకిలా అయిందని మోహనరావును చూడగానే అన్నాడు

మోహనరావు సుబద్రమ్మ విచారానికి ప్రతి రూపాల్లా వున్నారు

మతి పోలేదని మనసు దెబ్బతిన్నదని అంటున్నాడు డాక్టరు సుదకు మతి పోలేదన్న విషయమే తమకు ఆనందం కలిగిస్తోందన్నట్లుగా అన్నాడు మోహనరావు

దానికా డాన్సు నేర్పించకపోయినా బాగుండేది కండ్ల నిండా నీళ్ళు నింపుకుంది సుబద్రమ్మ

నాట్యం మీద అబిమానం అమెనలా చేసింది? సుదను చూసి బాదగా అనుకున్నాడు రవి

రెండు రోజుల తర్వాత ఆపీసుకు వెళుతూ మళ్ళీ హాస్పిటల్‌కు వచ్చాడు

అతడు వచ్చేసరికి సుద టిపిన్ చేస్తోంది

డాక్టరు ఆమెకెదురుగా నిల్చుని వున్నాడు అతడ్ని చూస్తోంటే ఏదో చెయ్యబోతున్నాడని తెలుస్తోంది

వాళ్ళకు కొద్ది దూరంలో నిల్చొని వాళ్ళ వంకే చూస్తున్నారు సుబద్రమ్మ మోహనరావు

రవి తలుపు దగ్గరే నిలబడిపోయాడు

డాక్టరు మందులతో పాటు ఇతర ప్రయత్నాలు గూడా చేస్తుంటాడన్నారు ఇదేదైనా ప్రయత్నమేమో ఆసక్తిగా చూస్తున్నాడు

సుద తింటోంది కాని ప్లేటు వైపు కూడా చూడడంలేదు యాంత్రికంగా చేస్తున్న పనిలా వుందామె తినడం

డాక్టరు ఆమెకు కాస్త దగ్గరగా వచ్చాడు

సుద చూపుల్లో మార్పులేదు దూరానెటో చూస్తోంది

ఆమె ఇడ్లీ తీసుకొని నోట్లో పెట్టుకోబోతుండగా ఆ సమయం కోసమే నిరీక్షిస్తున్న వాడిలా డాక్టరు ఆమె చెయ్యిని గబుక్కున క్రిందికిలాగాడు

మరుక్షణమే సుదకెవ్వుమని కేకపెట్టింది

ఎవరు? ఎవరది? శక్తంతా కూడదీసుకుని ఏదో లోకం నుండి వస్తున్నట్లుగా అంటూ మంచంమీది నుండి లేచింది

సుదా డాక్టరు లాలింపుగా అంటూ ఆమెను మంచంమీద కూర్చోపెట్టాడు

ఎమయిందమ్మా? అతడికేం తెలియనట్లే అడిగాడు

నోటి దగ్గరికి వచ్చింది అందకుండా పోయింది అదే తన చెయ్యిజారిన అదృష్టాన్ని తలపుకు తెచ్చినట్లుంది చేతుల్లో ముఖం దాచుకొని ఏడుస్తోంది

అంతా అయిపోయింది నాకు జీవితమే లేదింక

ఎందుకలా అనుకుంటున్నావమ్మా? ఆమె శిరస్సు నిమురుతూ అన్నాడు డాక్టరు

మీరెవరో నాకు తెలియదు అంటూ అతడి వైపు చూసి నా కలలన్నీ కల్లలైపోయాయి నాకు మిగిలింది బాదే అంది ఏడస్తూ

గోరంత కొండంతగా వూహిస్తున్నావమ్మా అనునయంగా అన్నాడు డాక్టరు

నీకు డాన్సు చెయ్యలేకపోవడం వల్ల నష్టమేంలేదు కాని దాని గురించి ఆలోచిస్తూ బాదపడుతుంటే జీవితమే లేకుండా అవుతుంది

నాట్యం చెయ్యలేని బ్రతుకు నాకక్కర్లేదు ఆ బ్రతుకు నేను వూహించలేను కూడా మీరు డాక్టరులా వున్నారు నన్నీ ప్రపంచం నుండి పంపించి నా బాధను దూరం చెయ్యండి సుద ఏడుస్తూ అతడ్ని బ్రతిమాలుతుంటే సుబద్రమ్మ మోహనరావు కండ్లొత్తుకుంటున్నారు

అల్లారుముద్దుగాపెంచిన కూతుర్ని ఓదార్చే శక్తి వాళ్ళకు లేదు ఆమె బాద వాళ్ళ బాదగా వుంది

రవి వాళ్ళ వంక చూసి సుద దగ్గరికి వచ్చాడు

సుదా అతడికిప్పుడు సుద నాట్యకారిణి సుదగా మోహనరావుగారి అమ్మాయిలా కనిపించటంలేదు దీనస్థితిలో వున్న రోగిలా అనిపిస్తోంది

నిన్ను నీవు మరిచిన బ్రతుకు నీకు తెలియదు కాని మేము చూడలేకపోయాము మళ్ళీ ఆ స్థితిని తెచ్చుకోకూడదు

మీకు తెలియదు రవీ నా బ్రతుకే అన్యాయం అయిపోయింది

ఏమిటా మాటలు? డాన్సు చెయ్యకపోతే జీవితమే లేదా? మందలింపుగా అన్నాడు

మనం మనుషులం ఆలోచించే శక్తిగల వాళ్ళం ఒక దారి మూసుకుపోయిందంటే మరో దారిన పయనిస్తాము జీవితం కూడా అంతే ఒక విద్యతో రాణించే అవకాశం లేకపోతే మరో దానిలో కృషి చెయ్యాలి కాని బ్రతుకే లేదన్నట్లుగా బ్రతగ్గూడదు

నేనిలా అవుతుందని కలలో కూడా అనుకోలేదు సుద తను డాన్సు చెయ్యలేదన్న విషయం తెలుసుకున్నట్లుగా బాదపడుతోంది

బవిష్యత్తునెవరూ చూడలేరు ఒడిదుడుకులను ఓర్చుకొంటూ ముందుకు పోవడమే మన పని బయపడి బాదపడి మరో ఆలోచన చెయ్యకపోతే మిగిలేది ఇతర్లు తేలిగ్గాచూసే జీవితం అది ఆత్మీయులకు క్షోబ కలిగిస్తుంది

సుద అతడి మాటల గురించే ఆలోచిస్తున్నట్లుగా మౌనంగా కూర్చుంది

డాక్టరు ఆమెను పరీక్షగా చూస్తున్నాడు

రవి మాటలకు ఆమె ముఖంలో రంగులు మారడం గమనించాడు

మిస్టర్ రవీ అతడు అక్కడి నుండి వెడుతూ పిలిచాడు


రవి అతడితో పాటు గది వెలుపలికి వచ్చాడు

ఆమె ఈ రోజు మనుషుల్లో పడ్డది కాని మానసికంగా కోలుకోలేదు మందులతోనే అది సాద్యమయ్యే పనికాదు మీ మాటలు విన్నాక మీరు ఆమెను బాదకు దూరం చెయ్యగలరనిపించి చెబుతున్నాను ఆమె డాన్సు విషయం ఆలోచించకుండా చూడాలి

అలాగే డాక్టర్ మన మాటలతోనే మనిషి ఆరోగ్యవంతుడౌతాడంటే అంతకంటే ఆనందం ఏముంటుంది? అన్నాడు రవి

డాక్టరు చెప్పినట్లుగా సుద డాన్సు గురించి ఆలోచించకుండా వుండేందుకు రోజూ హాస్పిటల్‌కు వచ్చి ఆమెతో కబుర్లు చెబుతున్నాడు

నాట్యం చెయ్యకపోతే జీవితమే లేదనుకోడం మూర్ఖత్వం ప్రపంచంలో అందరు నాట్యకారులు కారు అంటూ ఆమెను జీవితమే పోగొట్టుకున్నానన్న ఆలోచన నుండి బైటికి లాగాడు



సుదా కొందరిని చూస్తుంటే మనమెంత అదృష్టవంతులమో అనిపిస్తుంది వికలాంగులను అనాదాశ్రమంలో పిల్లలను చూపించి ఆమెకు దెబ్బ తగలడం పెద్ద నేరమేం కాదనిపించేలా చేశాడు

అతడితో తిరుగుతూ అతడి మాటలు వింటూ బాధను మరిచి అతడి మనసుకు సన్నిహితమౌతోంది సుద

అతడు పై మనిషన్న బావనే కలగడంలేదు

రవికి అలాగే వుంది

సుదతో తిరుగుతుంటే ఏదో ఆనందం

ఆమె తన మనిషిలా అనిపిస్తోంది ప్రతి విషయాన్ని వివరంగా చెబుతూ ఆమెకు మరింత చేరువవ్వాలని ప్రయత్నిస్తున్నాడు

మీతో నే నా జీవితం అన్న బావన ఆమె కండ్లలో మాటలలో తళుక్కున మెరుస్తోంటే అతడి హృదయం పరవశిస్తోంది

ఎమిటి తను ఆమెను ఆరోగ్యవంతురాల్ని చెయ్యబోయి ఆమె గుండెలో నె తిష్టవేసుకున్నాడు తనలో తనే నవ్వుకున్నాడు

రవి సుద కోసం శ్రమ తీసుకొంటున్నాడు రవి రోజూ హాస్పిటల్‌కు వచ్చి సుదను పలకరించడం ఎక్కడికైనా తీసుకెళ్లడం చూసి మొదట అనుకున్నారు కాని తర్వాత కూతురి ముఖంలో మార్పు చూసి వారి మనసులు దగ్గరయ్యాయని తెలుసుకున్నారు సుబద్రమ్మ మోహనరావు

సుద స్థితి తెలిసినవాడు పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడు తమకు దిగులుండదు సంతోషంగా అనుకున్నారు

సుద నెల రోజులకే ఇంటికి తిరిగివచ్చింది

ఇంటికి వెళ్ళినా కొన్నాళ్ళు మందులు వాడాలని చెప్పాడు డాక్టరు

★ ★ ★ ★ ★

హలో రవిగారూ రవి ఆపిసు నుండి వచ్చిన కొద్దిసేపటి తర్వాత సుద వచ్చింది

సుదా ! అతడు ఆశ్చర్యంగా చూసేసరికి ఏం ఎలవకుండా వచ్చానని ఆశ్చర్యపడుతున్నారా? అంది సుద లోపలికి వచ్చి అతడికెదురుగా సోపాలో కూర్చుంటూ

అదికాదు ఆమె ఇలా తన ఇంటికి రావడం ఆశ్చర్యంగా ఉన్నా ఆ మాట అనలేకపోయాడు

తను ఇన్నాళ్ళు ఆమెతో తిరగడం మాట్లాడడం వేరు డాక్టరు సలహాతో చేశాడనుకొంటారందరు కాని ఇప్పుడలా చేస్తే అపార్ధం చేసుకుంటారు

నేనిక్కడికి ఎందుకొచ్చానో తెలుసా? అంది సుద

ఏదో పని వుండే వచ్చావన్న మాట నవ్వాడు రవి

చెప్పు ఎందుకొచ్చావు?

మీరు మా ఇంటికి రాక నాలుగు రోజులయింది ఎందుకో తెలుసుకోవాలని

అదా నవ్వాడు రవి

ఇంకా ఎదో పని వుందనుకున్నాను ఆమె తన కోసమే వచ్చిందంటే సంతోషంగా ఉందతడికి

ఆపీసులో పనెక్కువగా వుండటం వల్ల రాలేకపోయాను అన్నాడు కాని నిజానికి ఆమె ఆరోగ్యవంతురాలై ఇంటికి వచ్చాక తను రోజూ వెళ్లడం బాగుండదని వెళ్లలేదు మనసు ఆమెను చూడాలని గోలపెడుతున్నా సంస్కారం ఒప్పుకోలేదు

అంత తీరిక లేని పనా? కోపాన్నబినయించింది సుద

ఇక నుండి మీరిలా ఇన్నేసి రోజులు కనిపించకపోతే ఊరుకోను మి ఆపీసుకే వచ్చి కూర్చుంటాను చిన్న పిల్లలా బెదిరించింది

అలాగే రా సగం పని నీ కప్పగించి తల బరువు దించుకుంటాను అన్నాడు రవి నవ్వుతూ

సుద ముఖం కళ కళలాడింది

★ ★ ★ ★ ★ ★

ఆమె ఆలోచన్ను తనకు తెలిసి వుంటే తను ఆమె ఆశకు నీరు పోసేవాడు కాదు తను కోరికను పెంచుకొనేవాడూ కాదు గతం నుండి బైటపడ్డ రవి

మనసుకు సంకెళ్ళు

అశాంతిగా అక్కడినుండి లేస్తూ ప్రక్కకు చూశాడు

మోహనరావు కూర్చొని వున్నాడక్కడ

అతడు తన వైపే చూస్తున్నాడు

ఇప్పటికే ఆలస్యం అయింది ఇక ఇంటికి వెళ్ళండి రవి అంతవరకు మౌన గంభీరాలతో వున్న రవికి అతడేమి చెప్పలేకపోయాడు అతడు కదలకుండా కూర్చున్న తీరు చూసి అతడేదో ఆలోచిస్తున్నాడని పలకరించలేదు

సుధ లేస్తే మళ్ళీ గొడవ పెడుతుందేమో తను వెళ్ళాలనుకున్నట్లుగానే అన్నాడు రవి గతం నుండి తేరుకున్నప్పటి నుండి అతడికి అక్కడ వుండాలనిపించడంలేదు

సుధతో తనిప్పుడు సన్నిహితంగా వుంటే తెలిసి మరో తప్పు చేసినట్లవుతుంది తన జీవితం తనొక్కడిదే కాదిప్పుడు భాగం పంచుకొనే వ్యక్తి వచ్చింది తనిప్పుడేకాస్త పొరపాటుగా ప్రవర్తించినా ఇద్దరి జీవితాలు నరకమౌతాయి

సుధ తెల్లవారే వరకు లేవదని చెప్పింది నర్స్ మీరు వెళ్ళండి ఇంటి దగ్గర మీ కోసం ఎదురు చూస్తుంటారు అన్నాడు మోహనరావు బెంచి మీద నుండి లేస్తూ

కూతురు లేచి గొడవ చేస్తుందని భయంగా వున్నా అతడ్ని అక్కడే ఉండమనడం ధర్మం కాదనిపించిందతడికి

రవి ఇంటికి బైలుదేరాడు

తను సుధను చూస్తే అక్కడి నుండి రాలేడు ఆమె ముఖంలో బాధ తనను కదలనివ్వదు ఆమె నిశ్చలత్వం తన హృదయాన్ని మెలిపెడుతుంది ఆ చంపల మీది కన్నీటి చారలు తన గుండెను కోస్తాయి సుధను చూడాలన్న కోర్కెను అణుచుకొని కారెక్కాడు కాని ఆమె గురించిన ఆలోచనలు దూరం కాలేదతడికి

* * * * *

కారు దిగగానే వరండాలో మనుషులను చూసి గీతా మందిర్ నుండి అందరు వచ్చేసినట్లున్నారు అనుకున్నాడు రవి

నీ కోసమే చూస్తున్నాము బాబూ ఆ అమ్మాయికెలా వుంది? రవిని చూడగానే వరండా చివరికి వస్తూ అన్నాడు పరంధామయ్య

స్పృహలో లేదు డాక్టరేదో మందిచ్చారట అంటూ తన గది దగ్గరికి వచ్చిన రవికి మల్లెల ఘుమఘుమలు స్వాగతం పలికాయి

తల తిప్పి మంచం వైపు చూశాడు మంచం చుట్టూ వున్న మల్లెల మాలలు గాలికి కదులుతూ ఆహ్వానిస్తున్నట్లుగా వున్నాయి

గదంతా ప్రత్యేకంగా అలంకరింపబడి వుంది

గోడలకు ఇదివరకు వున్న పెయింటింగ్స్ కాక కొత్తవి చోటు చేసుకున్నాయి గది చుట్టూ నిలువుటద్దాలు

ఫ్లవర్‌వేజ్‌లో నవ్వుతున్నట్లుగా విరజాజుల కొమ్మలు

భారంగా నిట్టూర్పు లో పలికి వచ్చాడు

తనీ రోజు ప్రతిమకు దూరంగా వుంటే ఈనాటి సంఘటన ఆమెకు అనుమానం కలిగించవచ్చు తను తప్పు చేసినవాడిలా మసలుకోవల్సి వస్తుంది దానితో కనిపించని తెర ఎదో తామిద్దరి మధ్య అడ్డుగా నిలిచి తమ అనుబంధంలో అనురాగాన్ని అభిమానాన్ని రానివ్వదు అతడు ఆలోచిస్తుండగానే ప్రతిమ వచ్చింది

ఆమె చేతిలో పాల గ్లాసు

నేల వాలిన ఆమె చూపుల్లో కోటి రాగమాలికలు

ప్రతిమా అనుకోకుండా రవి ఆమె వైపు అడుగులు వేశాడు

ప్రతిమతో తను సుఖజీవితం సాగించగలడా? అన్న అనుమానం మాయమైపోయింది

ఆమె తనది ఆమెను సుఖపెట్టటం తన విధి వివాహబంధం ఏర్పరచిన భావన అతడ్ని మరేం ఆలోచించనివ్వలేదు

ఆమెను మెల్లగా నడిపించుకొచ్చి మంచం మీద కూర్చోపెట్టాడు

ప్రతిమా సిగ్గు బరువుతో వాలిపోతున్న ఆమె మోమును చుబుకం పట్టి పైకెత్తాడు

నేను ఇందాక హాస్పిటల్‌కు వెళ్ళానని కోపం వచ్చిందా? ఆమెలో అనుమాన బీజం నాటుకోకూడదనుకుంటూ అడిగాడు


కోపమా! చిన్నగా నవ్వింది ప్రతిమ సిగ్గు ఎటు పారిపోయిందో ఆమె ముఖంలో గంభీరత చోటు చేసుకుంది


ఒక మనిషి ప్రాణంకన్నా నా ఆనందమే ముఖ్యమనుకొనేంత నీచురాలి ననుకొన్నారా?

లేదు ప్రతిమ నాకే అలా వెళ్ళడం బాధనిపించింది అందుకే నిన్నడిగాను అంటూ తమకంగా ఆమెను దగ్గరకు తీసుకున్నాడు

కిటికీ నుండి పక్కున నవ్వుతున్నట్లు కనిపిస్తున్న చందమామ తను చూడాలనుకున్నది చూసేశానన్నట్లు మబ్బుల చాటుకు వెళ్ళిపోయాడు

(ఇంకా ఉంది)





నువ్వు హైదరాబాద్ వెళు్తన్నావా లేదా?

గట్టిగా గద్దించి మరి అడిగాడు సుశీలని భర్త గోపాలం

వాళ్ళు చెల్లెలు పెళ్ళి చేసే హడావుడిలో వున్నారు' నేను వెళ్ళి మా ఆయనకి ఓ అయిదువేలు కావాలి అని ఎ మొహం పెట్టుకు అడగమంటారు?

గోపాలం బోజనం చేసు్తన్న పళ్ళెం విసిరికొట్టాడు కాస్తలో తప్పింది కానీ లేకుంటె సుశీల ముఖం బద్దలైపోయేదే'

సుశీల కళ్ళలో నీళ్ళు తిరిగాయి'

పెళ్ళి అయి అయిదేళ్ళు అయింది' ఇద్దరు పిల్లలున్నారు' ఇంకా అత్తగారింటికి వెళ్ళడం మామగారిని డబ్బు అడగడం చిచి

అవును మి వాళ్ళు లక్షలు లక్షలు గుమ్మరించారుకదా'

మావాళ్ళు లక్షలు లక్షలు గుమ్మరించే శక్తివున్న వాళ్ళయితే ఇవాళ మి చేత ఇన్ని మాటలు ఎందుకు తినాలి?

పెళ్ళినాటి నుంచి ఇవాళ్టి వరకూ మి వాళ్ళు ఎనాడయినా అడిగింది యిచ్చారా?

పెళ్ళికి ముందే అడిగి వుండవలసింది' ఆరోజున ఉద్యోగం చేసు్తన్న అమ్మాయి అయితే చాలు అని మిరేగా అన్నారు' పెద్దకూతురుకి బ్యాంకు ఉద్యోగం అయింది కష్టాలన్నీ తీరిపోయాయి అని నాన్న ఎంతో సంతోషించాడు' మొదటి జీతం చెతికి రాకుండానే మిరు నన్ను పెళ్ళి చేసుకున్నారు

సుశీలా' హద్దూ పద్దూ లేకుండా మాట్లాడుతున్నావ్' నువ్వు దిగివచ్చిన అప్సరసవనీ నీ వెంట పడి నేను చేసుకున్నానా?

నేను అప్సర్సనో దేవకన్యనో పెళ్ళికి ముందు మిరు రాసిన వుత్తరాలు యిస్తాను' ఎం రాశారో మిరే చదువుకోండి''

ఎమిటి నన్ను బ్లాకు మెయిల్ చేసు్తన్నావా?

భర్తని బ్లాకు మెయిల్ చేసే స్థితికి ఇంకా దిగజారలేదు మరి? నేను ఓ అయిదు వేలు అడిగినందుకేగా ఇన్ని కథలు వల్లించి ఇన్ని మాటలు చెపు్తన్నావ్?

నేనేం కథలు చెప్పడం లేదు' మిరు అడిగినప్పుడల్లా అయిదు వేలు కాదు అయిదు వందలు కూడా యిచ్చే స్థితిలో మానాన్న లేరు'

పోనీ నువ్వు ఇవ్వు'

నేను ఇవ్వాలా? నేను ఇవ్వగలనో లేనో మికు తెలీదా? స్కూటర్ కొనుక్కుంటానంటే నేకదా బ్యాంకులో లోను తీసుకొని యిచ్చాను'మి చెల్లెలు పెళ్ళికి కావాలంటే ఉన్న బంగారం అమ్మి యిచ్చానా లేదా?

నీ వుద్దేశం మి డబ్బంతా తీసుకొని నేను తాగి తందనాలు ఆడుతున్నానా? పేకాటలో పెట్టి తగలెడుతున్నానా?

మలుపు

అలా అని నేను అనలేదే

మరి నీ మాట్లాడే తీరు అలాగే వుంది' నాకు ప్రమోషన్ వచ్చే అవకాశం రెండుసార్లు వచ్చి పోయింది' యిది ఆఖరి సారి రావడం' ఓ అయిదు వేలు వుంటే వాడి ముఖాన కొట్టి ఆ ప్రమోషన్ తెచ్చుకుందామని ఆశ' ప్రమోషన్ వసె్త రేపు



గీతా సుబ్బారావ్

సుఖపడేది నేను కాదు' నువ్వు నీ పిల్లలు

సుశీల మాట్లాడలేదు– లేచి కిందపడ్డ అన్నం కంచం తీసి గది అంతా తుడిచింది గ్లాసులో మజ్జిగ పోసి–

నా మీద కోపం అయితే అన్నం మానడం దేనికి? మజ్జిగయినా తాగండి' అంది

గోపాలం మాట్లాడకుండా మజ్జిగ తాగేసి మంచం మిద వెల్లకిలాపడుకొని ఆలోచించడం ప్రారంభించాడు'–

ఎర్రబడ్డ కళ్ళూ మొహం కడుక్కొని సుశీల వచ్చి వక్కపొడియిచ్చి వెళ్ళిపోతూంటే – కొంగు పుచ్చుకు ఆపేడు–

భర్తకి ప్రమోషన్ వసు్తందంటే ఏ ఆడదయినా ఆనందిసు్తంది' మికు ప్రమోషన్ రావడం నాకు యిష్టం లేనట్టుగా నన్ను పరాయి దాన్ని చేసి మాట్లాడతారేం ?–అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ విదిలించుకు వెళ్ళిపోయింది సుశీల–

గోపాలం లేచి వచ్చి సుశీలని ఓదార్చేడు– దగ్గరగా తీసుకొని వెళ్ళి మంచం మిద పడుకో బెట్టాడు– పక్కనే కూర్చున్నాడు– జుట్టు నిమిరాడు– కన్నీళ్ళు తుడిచాడు–

నన్ను అర్థం చేసుకోరా మొద్దూ' నన్ను మరి విలన్‌లా చూడకు' అన్నాడు సుశీల నవ్వలేక నవ్వింది''

సుశీల రెండు చేతులతో భర్త ముఖాన్ని దగ్గరగా తీసుకుంది

–నన్ను ఇప్పుడు ఏం చేయమంటారో చెప్పండి'

నువ్వు రేపు ఉదయం గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో

బయలు దేరి హైదరాబాద్ వెళ్ళు! మీ నాన్నతో ఏం చెప్పకు! మీ అమ్మకి సంగతి అంతా చెప్పు! అప్పుగా అయినా సరే ఓ అయిదు వేలు ఇవ్వమని అడుగు! ఆ అయిదు వేలు నాకు కూడా ఇవ్వవద్దు– నేను మా ఆఫీసర్ అడ్రస్సు అవీ యిస్తాను! మీ నాన్న గార్ని వెళ్ళి అతనితో మాట్లాడి ఆ ముడుపు చెల్లించమను! అంతే

నా ప్రమోషన్ రెక్కలు కట్టుకొని వస్తుంది! మీ చెల్లెలు పెళ్ళి కుదిరేలోగా అయిదు వేలూ అప్పు చేసి అయినా సరే తిరిగి యిచ్చేద్దాం!

నా జీతం పెరుగుతుంది కాబట్టి ఆ అప్పుకూడా వాయిదాలపద్ధతిలో తీర్చేద్దాం! సరేనా?

భర్త చెప్తున్న మాటల్తో సుశీల మెత్తబడిపోయింది–

అలాగే!

థాంక్యూ! రెండు రోజుల వరకూ నువ్వు రావుకదా! రెండు రోజులు సరిపడా

అమ్మో ప్రొద్దుటే లేచి ఊరు వెళ్ళాలి కదా

ట్రేయిన్ ఎక్కి నిద్ర పోవచ్చు లేవోయ్!

అయ్యో పిల్లలు లేస్తారు! చప్పుడు చెయ్యకండి

★ ★ ★ ★ ★

పంపిన వాడికి బుద్ధి లేకపోతే నీకూతురుకి వుండవద్దూ?

నాన్న అమ్మ మీద అరుస్తున్నాడు

ఏమయినా అల్లుడు వెళ్ళూ అంటే వెళ్ళనూ అని అదెలా చెబుతుంది!

అవును! అది నిన్నగాక మొన్ననేగా కాపురానికి వెళ్ళింది! పైగా వాళ్ళ నాన్న స్మగ్లింగ్ చేసి లక్షలు లక్షలు ఆర్జిస్తున్నాడు కదా

అవేం మాటలండీ? మీరు బడి పంతులు అయినంత మాత్రాన అడుక్కు తింటున్నారని అనుకొంటారా?

లేకపోతే బంగారం రాసులు పోసుకొని కూర్చున్నామా?

మీరు ఇలా తిక్క తిక్కగా మాట్లాడితే నేను ఆ బావిలో దూకి చస్తాను!

వద్దే అంతపని చెయ్యకు! ఇది వరకు రెండు సార్లు చేశావుగా! ఈ సారి చేస్తే సరాసరి జైల్లోకి పోవాలి!

మరి అల్లుడి సంగతి ఏం చేస్తారో చెప్పండి!

ఆ రెండో దాని పెళ్ళికోసం దాచిన మూడు వేలూ వాళ్ళ మొఖాన కొట్టు! ఏదో పెద్ద కూతురుకి బ్యాంకు ఉద్యోగం వచ్చింది అల్లుడు ఆఫీసరూ మిగిలిన ఇద్దరు అమ్మాయిల పెళ్ళిళ్ళూ వాళ్ళే చేస్తారని కలలు కన్నాను! అవి కలలే కదా! నా అవస్థ నేను పడతాను! లేదా ఏదో ఒక రోజు గుండెపగిలి చస్తాను! అప్పుడు ఆ ఇన్సురెన్స్ డబ్బులు వస్తాయిగా!

ఉన్మాదం!

అందని
ఆకాశానికి
సముద్రానికి
కొలతలు
లెక్కలున్నాయిగాని
వివేకం నశించిన
ఆవేశానికి
పగకి
ఈ విశ్వంలో
కొలమానం లేదు

—మాధవరపు కృష్ణ

ముడుపు

అవి పెట్టి ఆ యిద్దరికి రెండు మగ గాడిదల్ని చూసి ముడి పెట్టు!

ఆ యిద్దరూ కలిసి నిన్ను మెడబట్టి గెంటుతారు! నువ్వెళ్ళి మన స్కూలు దగ్గర అమ్మా అయ్యా అని అడుక్కొని తిను!ఎమైనా బడి పంతులు పెళ్ళానివి కదా నలుగురూ నాలుగు పైసలు వేస్తారు ఇంతకంటే హాయిగా బతకవచ్చు

పదమ్మా మీ నాన్నకి బీ ఎ బాగా ఎక్కువైంది కానీ నేను మాట్లాడతాగా! నువ్వు దిగులు పడకు

అని సుశీలని గదిలోకి తీసుకు వెళ్ళింది వాళ్ళ అమ్మ–

అక్క లోపలికి రాగానే చెల్లెళ్ళు యిద్దరూ సీరియస్‌గా చూశారు సుశీలని–

అమ్మా మేమిద్దరం చదువు మానేసి , నర్స్ ట్రెయినింగ్‌లో చేరిపోతాం! ఒక్క అల్లుడితో నే నాన్న సతమత మవుతున్నారు! మిగతా యిద్దరూ వస్తే ఇంకేం అవుతారో? మాకు పెళ్ళి కాకపోతే కొంపలేం మునిగి పోవు! అక్కకి పెళ్ళి అయింది కదా! అదే పదివేలు!

అంటూ బయటకు వెళ్ళి పోయింది పెద్ద చెల్లెలు–

సుశీలకి చాలా కష్టం వేసింది! చెల్లెల్ని పలకరించాలని ఎంతో ఆత్రంగా వస్తే కొరడాతో కొట్టినట్టు పెద్ద చెల్లెలు మాట్లాడేసరికి ఆ క్షణంలో పెట్టె తీసుకొని బయటకు వెళ్ళిపోవాలని అనుకుంది–

కానీ– తాను అలా చేస్తే పండుటాకుల్లా వున్న తల్లీ తండ్రి ఏమవుతారో అని ఆగిపోయింది డబ్బులిచ్చి సహాయం చేయలేక పోయినా కనీసం ఓదార్చ కుండా వెళ్ళి పోవడం మంచిది కాదనుకుంది–

మరి – కాస్సేపు ఆలోచించాక కొంచెం ప మాత్రం పౌరుషం వస్తే మాత్రం తాను వర దగ్గరికి ఎలా వెళ్ళిపోగలదు'

వెళ్ళి ఏం చెప్పగలదు'

భర్త అనే ఆ మాటలకంటె ఈ మాటలే బాగున్నాయి అని తనలో తాను సర్దుకుంది–

–చిన్న పిల్ల దాని మాటలు పట్టించుకోకు! అంది తల్లి

కన్నీళ్ళు కూడా బైటకు రాకుండా బావురు మంటూ గుండెల్లోనే ఏడ్చింది సుశీల

★ ★ ★ ★

ఈ వెండి గ్లాసు పళ్ళెం తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకో! మీ ఆయనకి ప్రమోషన్ వచ్చాకా విడిపించి ఇవ్వు! రెండో దాని పెళ్ళికి పనికి వస్తాయి!

అంది అమ్మ–

వద్దు అమ్మా! ఈ వూళ్ళో నాస్నేహితురాలు వుంది! దాని దగ్గరకు వెళ్ళి అడుగుతాను

–నిజమేనా! పిచ్చి పిచ్చి ఊహలకు పోయి ఏ అఘాయిత్యమూ చెయ్యకు!

ఎడవకమ్మా! నేను అలా చెయ్యడానికి చిన్న పిల్లని కాదు! ఒంటరి దాన్ని కాదు! నాకోసం కాకపోయినా ఆ పిల్లలకోస మయినా బతకాలి కదమ్మా!

–ఎమిటో! నీకు బ్యాంకు ఉద్యోగం వస్తే కష్టాలన్నీ గట్టెక్కి పోయాయని సరదా పడ్డాం

పెళ్ళి అయ్యాకే అల్లుడు వచ్చాడు కొడుకు లేని కొరత తీరి పోతుందని అనుకున్నాం

ఈ ప్రమోషన్ వస్తే ఆయనకి డబ్బుతో పని వుండదమ్మా! నేను ఏదోరకంగా సహాయం చేస్తాను!

పిచ్చి పిల్లా! నువ్వు సహాయం చెయ్యలేదని నేను బాధ పడటం లేదమ్మా! అల్లుడు ప్రమోషన్ కొసం అడిగితే చేతిలో డబ్బులు లేకపోయాయే అని బాధపడుతున్నాను

నువ్వేం బాధ పడకమ్మా! నా స్నేహితురాలిదగ్గరకు వెళ్ళి ప్రయత్నిస్తాను! నేనే పిచ్చి పనీ చెయ్యను! సరేనా!

ఆ దేవుడికి దండం పెట్టి వెళ్ళమ్మా! వెళ్ళిన పని విజయం కావాలని కోరుకో

★ ★ ★ ★

ఈ హైదరాబాద్‌లో సుశీలకి స్నేహితురాళ్ళు వున్నారు! కానీ అంత డబ్బుయిచ్చే స్నేహితురాళ్ళు ఎవరున్నారు?

అమ్మకి ఊరికే అలా చెప్పింది– మెల్లగా బస్‌స్టాండ్ దగ్గరకి వచ్చింది

బ్యాగ్‌లో భర్త యిచ్చిన ఆఫీసర్ గారి అడ్రస్ తీసుకుంది– ఏ బస్సు వెళ్ళు ఎదో కనుక్కొని బస్సు ఎక్కింది–

ఆ ఆఫీసుకు చేరుకుంది–

ఆఫీసులో యిద్దరు ముగ్గురు అమ్మాయిలు వున్నారు– రిసెప్షన్‌లో మాత్రం అబ్బాయే

వున్నాడు–

ఎం పని మిద వచ్చారో రాయండి అన్నాడు

–మాట్లాడాలి

ఎం మాట్లాడాలో రాస ఇవ్వండ

రాస ఇవ్వడానికయితే రావడం ఎందుకో' ఉత్తరం రాసేదాన్ని కదా

మితో వాదించే ఓపిక తీరిక లేవునాకు' రాసిస్తే లోపలికి పంపిస్తాను' లేదా ఆయన బయటకు వచ్చేంచరకూ వెయిట్ చెయ్యడం

సుశిల క్షణం ఆలోచించి–

నేను టి వి స్టేషన్ నుంచి వచ్చాను ఆయన్ని ఇంటర్వ్యూ చెయ్యాలి

అలాగా' ముందే చెప్పక పోయారా' అంటూ రిసెప్షనిస్టు గబాలున లేచి నిలబడి సుశిలకి కుర్చి చూసించాడు –

మిరేం రాయనక్కర్లేదు' నేనే లోపలికి వెళ్ళి చెప్పి వస్తాను అంటూ గబగబాలోపలికి వెళ్ళి క్షణంలో వచ్చేశాడు

–లోపల ఎవరో మాట్లాడుతున్నారు' వాళ్ళు వెళ్ళగానే మిరు వెళ్ళురుగాని' కొంచెం కాపి తిసుకుంటారా?

–నో దాంక్స్''

–మిరు హైదరాబాద్ కి కొత్తగా వచ్చేరా?

–అవును'

అబ్బ హైదరాబాద్ టి వి లో ముఖాలు చూడలేక పోతున్నాం' మిరు డిల్లి నుంచి వచ్చారా?

అవును'

మి అంచమయిన ముఖం చూతగానే చెప్పగలిగాను' మి లాంటి వారు ఇద్దరుంటె చాలండి'కనీసం మి ముఖాలు చూట్టానికయినా టి వి చూడవచ్చు

ఎమిటో తెగ పొగిడేస్తున్నారు'

అబ్బె నేను పొగట్టం లేదు' వున్న మాట అంటున్నాను' నేను హైద్రాబాద్‌లో రెండేళ్ళుగా వుంటున్నా ఒక్క హింది మాట రాదండి' కానీ టి వి లో డిల్లి ప్రోగ్రాంలు అన్ని చూస్తాను'' ఎందుకో తెలుసా ఆ అందమయిన ముఖాలకోసం' సుశిల నవ్వింది

ఎంత స్వీట్‌గా నవ్వేరండి' ఈ హైదరాబాద్ టివి వాళ్ళు కనీసం మి లాంటి వాళ్ళను చూసి కూడా నేర్చుకోరండి' అసలు నవ్వరండి' దేశంలో బాదలన్ని వాళ్ళ ముఖానే వుంటాయి

బగవంతుడా ఈ సుత్తినుంచి నన్ను కాపాడు స్వామి అని తనలో తానే అనుకుంది సుశిల

పాపం దేవుడు వెంటనే కరుణించాడు సుశిలకి వెంటనే కబురు వచ్చింది

సుశిల బిక్కు బిక్కుమంటూ లోపలికి అడుగు పెట్టింది

సుశిలని చూడగానే ఆపిసర్ ముఖం ట్యూబ్‌లైట్‌లా వెలిగింది

– కమిన్ ప్లిజ్' కూర్చోండి' కాపి తిసుకుంటారా' కూల్ డ్రింక్ తిసుకుంటారా'

–ఎమి వద్దండి'

అలా అనకూడదు' మంచి నిమ్మరసం తెప్పిస్తాను ఆపిసర్‌గారు నిజంగానే టి వి స్టేషన్ నుంచి వచ్చాను అనుకుంటున్నట్టు వున్నాడు' ఒక అబద్దానికి వెయ్యి అబద్దాలు ఆడాలి కాబోలు అనుకుంది సుశిల

విషయం అబద్ధంతో నే ప్రారంబించింది–

నేను కలకత్తా టి వి లో పని చేస్తున్నాను' మావారికి విజయవాడలో ఉద్యోగం' అందుకే మానేసి విజయవాడ వెళ్ళిపోయాను

కొత్తగా పెళ్ళి అయినట్టు వుంది'

కొత్తగా కాదూ

మిరు చెప్పక్కర్లేదు' నేను సైకాలెజిలో నెంబర్‌వన్‌ని' అన్నాడు ఆపిసర్

తెల్లషర్టు నల్లనిక్కై ముఖానికి రూపాయిబిళ్ళంత కుంకుమబొట్టు ఓ యాబై యాబైరెండేళ్ళు వుంటాయి మనిషి నల్లగావున్నా కళగానే వున్నాడు' బహుశా మద్రాసువాడై వుండాలి

నేను మితో మాట్లాడానికి వచ్చాను' మిరు

దారాళంగా మాట్లాడండి' నేను కళాప్రియుణ్ని'

మితో నాకు ఒక పనికావాలి

ఒక్కటేంటి' పదిపనులు చేసిపెడతాను' నేను

చెప్పానుకదా కళాకారులంటె నాకిష్టం అని

థాంక్స్' మావారికి మీరు ప్రమోషన్ ఇప్పించాలి

గుక్కతిప్పుకో నివ్వకుండా భర్త ఎనిచేసె వివరాలు కావలసిన విషయాలూ అన్నీ చెప్పేసింది సుశీల–

ఆఫీసర్ అలా సుశీలని చూస్తూ నిర్ఘాంతపోయాడు–

మీరు కాదనరనీ చాలా మంచివారని స్వయంగావచ్చి చెప్తే చేస్తారని విని మీ దగ్గరకు రిక్తహస్తాలతో వచ్చాను అంటూ సుశీల అబద్ధంమీద అబద్ధం ఆడేసింది'అవడి తల్చుకుంటె ఎన్ని అబద్ధాలయినా చెప్పగలదు అనే విధంగా అబద్ధాలు చెప్పింది

నీ పేరేంటన్నావ్

సుశీల

చూడు సుశీలా' నువ్వే స్వయంగావచ్చావు కాబట్టి నేను స్వయంగా కాదనలేకపోతున్నాను' మీ ఆయన కాగితాలూ పయిలూ అన్నీ తెప్పించి చూస్తాను' నువ్వు సాయంత్రం మా యింటి కోసారి రా? అక్కడ మాట్లాడదాం ఇక్కడ ఇలాంటి విషయాలు మాట్లాడితే చాలా ప్రమాదం' ఇంటలిజెన్సువాళ్ళు తెగ తిరుగుతున్నారు సరేనా?

సరేనండి'

ఇదిగో ఇది నా యింటి అడ్రస్సు– ఆరు తర్వాతరా' సరేనా'

సరేనండి' వెళ్ళొస్తానండి'

కాఫీతాగి వెళ్ళు

*   *   *

మీ మాటలు నాకేం అర్థం గాపటంలేదండి'

ఇందులో అర్థం కాకపోవడానికి నేనేం అరవంలో మాట్లాడటం లేదుకదా

లేదు

మరి' నేను మంచివాడనని స్వయంగావస్తే చేస్తానని చెప్పారుకదా

చెప్పారండి

అవి చెప్పినవారు ఇది ఎందుకు చెప్పలేదు' చెప్పే వుంటారు' చెప్పకుండానే నేను రిక్త 'హస్తాలతో వచ్చాను అని ఎలా చెప్పావ్'

నేను అలా అనుకోలేదండి

మరి ఎలా అనుకున్నావ్?

మరి మరి

చూడు సుశీలా' నేనేం నిన్ను బలాత్కరించను' మానభంగం చెయ్యను' నువ్వు భయంలేకుండా చెప్పు

–మావారికి ఈ ఛాన్సు పోతే మళ్ళీ ప్రమోషన్వచ్చే అవకాశం ఇప్పట్లో లేదండి'

లేదు' నన్నేం చెయ్యమంటావ్?

ప్రమో షన్ ఇచ్చి పుణ్యం కట్టుకోమంటాను

ముడుపు

పుణ్యం నాకువద్దు'

మరి ఈ టేబిల్‌మీద భగవద్గీత అష్టోత్తరనామాలు ఈ పుస్తకాలన్నీ ఎందుకండీ?


చేసిన పాపం పోవడానికి'

అంటే

చూడు సుశీలా' నన్ను అట్టే విసిగించకు మీ ఆయనకి ప్రమోషన్ కావాలి' నేను చేస్తాను'' ఇవ్వడానికి నీ దగ్గర డబ్బులులేవు' ఏముంటే అది యివ్వు'

ఛీ మీలాంటివాళ్ళు మాట్లాడవలసిన మాటలేనా'

ఆవేశం వద్దు' నిదానంగా ఆలోచించు' నువ్వు నీ ప్రమోషన్ కోసం వచ్చావా' లేదు' మీ ఆయన ప్రమోషన్ కోసం



వచ్చావ్' అవునా

భర్తకోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేవా?

ఇది త్యాగమా?

త్యాగమే' ఆనాడు సుమతి భర్తని నెత్తిమీద కూర్చోపెట్టుకొని సానికొంపకి తీసుకు వెళ్ళింది' అది పాపమా? సావిత్రి భర్తకోసం యముడి వెంట వెళ్ళింది' అది పాపమా? అనసూయ చీరవిడిచి త్రిమూర్తులకు అన్నం పెట్టింది' అది పాపమా? ఇవాళ నీ భర్తకోసం నువ్వు చేస్తున్న ఈ త్యాగం పాపం ఎలా అవుతుంది?

ఛ' ఇదన్నీ మాట మీరు చదివిన పురాణాల నీతి'

నీతి– అవినీతి గురించి మాట్లాడుకోవలసిన సమయమా ఇది? నీకు అది కావాలి ఇది కావాలి అని ఏడుకొండలవాడికి ముడుపులు చెల్లించుకుంటున్నావాలేదా ఇది అంతే

–ఇది మహా పాపం ఆ ఏడుకొండలవాడితో పోల్చుకుంటే కళ్ళుపోతాయ్

–కళ్ళు పోయాయి కాబట్టే కళ్ళజోడు వాడుతున్నాను' సరే ఇది పాపమే' నీ భర్తకోసం చేస్తున్నావు' చెయ్యి' ఈ పురాణాల మీద నమ్మకం లేకపోతే ఏదయినా చర్చికివెళ్ళి పాదర్ చెవిలో చేసిన పాపం చెప్పు' అదే పోతుంది'

తప్పదా?

తప్పదా అని నన్ను అడుగుతా వెందుకూ? అవసరం నీది' నిర్ణయంనీది తెల్లగావున్న నీ శరీరం చూసి మోజుపడ్డాను' ఇచ్చి పుచ్చుకో

నేను అలాంటిదాన్ని కాదండి'

తెలుసు' నేను సైకాలజీలో పస్టు అని ముందే చెప్పానుగా' నువ్వు అలాంటిదానివని తెలిస్తే ఇలా ఇంటికి ఎందుకు రమ్మంటాను' అలాంటివారు హైద్రాబాద్‌లో చాలామంది దొరుకుతారు

నన్ను వదిలిపెట్టండి'

నేను నిన్ను వదిలిపెట్టక పట్టుకున్నానా? నీకూ నాకూ మూడు గజాల దూరంవుంది' నువ్వు మీ ఆయనకి ప్రమోషన్ కావాలని వచ్చావు' నేను సరే అన్నాను' బలవంతం ఏమీలేదు' నిర్ణయం నీది'

నువ్వు ఈ ఇంట్లో నుంచి బయటకు వెళ్ళావు అనుకో' నువ్వు మహా పతివ్రతవని ఎవరూ అనుకోరు' నేను ఎలాంటి వాడినో ఎక్కువాళ్ళకేకాదు పైవాళ్ళకి కూడా తెలుసు' ఎవరి అవసరాలు వారివి''

తప్పదంటారా'

సుశీలా' నీ శ్రేయోభిలాషిగా నీ మీద మోజుపడిన వాడిగా చెప్తున్నాను' ఇంతవరకూ వచ్చావా ఆ కాస్తలో పోయేది ఏమీ వుండదు' నీకు యిష్టం అయితే ఆ గదిలోకి వెళ్ళు' కష్టం అయితే వచ్చిన దారినే వెళ్ళిపో

సుశీల కాస్సేపు ఆలోచించింది కళ్ళలో నీళ్ళు బొటబొట రాల్తూ వుండగా అతని ఏసి గదిలో అడుగుపెట్టింది

*   *   *   *   *   *

సుశీలా' సుశీలా''

మీ నాన్నగారి ధర్మమా అని నాకు ప్రమోషన్ వచ్చింది' ఇదిగో స్వీట్స్' అరే ఏమిటి ఇంత డల్లుగా వున్నావు? ఇంకా ప్రయాణం బడలిక తగ్గలేదా? రెండ్రోజులు సెలవుపెట్టి రెస్టు తీసుకో

సుశీలని దగ్గరగా తీసుకున్నాడు భర్త–

నీలాంటి భార్యవుంటే నాకేం లోటువుంటుంది? అన్నాడు గోపాలం

చెళ్ళుమని కొరడాతో కొట్టినట్టయింది సుశీలకి–

మీలాంటి భర్తలుంటే నాలాంటి పతివ్రతలే వుంటారు అని మనసులోనే అనుకుంది సుశీల' □

విచిత్ర యథార్థ గాథలు

ఆ గాయత్రే ఈ గాయత్రి

ఆ యువకుణ్ణి చూసి ఆ పాప అజయ్ అజయ్ అని పిలిచింది ఆ యువకుడు ఆమెను చూసి ఈ పాప ఎవరు సుమా అని ఆలోచనలో పడ్డాడు

నువ్వు నన్ను పోల్చుకోలేదా? నేను గాయత్రిని అంది ఆ పాప

ఎవరమ్మాయివమ్మా నువ్వు? అని పాపను ముద్దుపెట్టుకున్నాడు అజయ్

నీకు తెలియదా? నీ వలనే కదా మా నాన్న నన్ను చంపాడు

యువకుడు కాస్త తటపటాయించి నాకు నిన్ను తెలియదే అన్నాడు

నీది బైసరోలీ కదా? మాది ఆ ఊరే కదా నేను చంద్రబాన్ కూతురు గాయత్రిని నువ్వు మా ఇంటికి పాలు పితకడానికి వచ్చేవాడివిగా!

ఇంతలో ఆ పాప తండ్రి ప్రేమచంద్ అక్కడకు వచ్చాడు

ఎమమ్మా ఇతడెవరు? అంటూ అతడు పాపని ఎత్తుకున్నాడు

చూడు నాన్నా ఇతడు నన్ను తెలియదంటాడు నేను బైసరోలీ

కొద్దిమంది చుట్టూ చేరి పాప వింత మాటలు వినసాగారు

ఎమిటమ్మా ఎప్పుడు పెడితే అప్పుడు బైసరోలీ అంటూ ఉంటావు ఇదేమి చోద్యం అమ్మా!

గాయత్రి తండ్రి ప్రేమచంద్ ఉత్తరప్రదేశ్‌లో ఫర్రుఖాబాద్ జిల్లాలో గురనా అనే గ్రామానికి చెందిన బ్రాహ్మణ గృహస్థుడు ప్రక్కనే మైనపురి జిల్లాలో ఒక చోట తిరునాళ్ళు జరుగుతూండగా ప్రేమచంద్ గాయత్రితో వచ్చాడు తండ్రి ఒక అంగడిలో బేరమాడుతూండగా గాయత్రి కాస్త దూరంగా పోయి అజయ్‌ని చూసి పలకరించింది

గాయత్రి తండ్రి అజయ్‌తో మా అమ్మాయి మీకు తెలుసా? అని అడిగాడు

తెలియదు కాని నా పేరు ఊరు సరిగ్గా చెప్పింది పై పెచ్చు మా గ్రామానికి చెందిన చంద్రబాన్ తన తండ్రి అని చెపుతోంది అతడు తిరునాళ్ళకు వచ్చాడు లెండి ఇక్కడే ఉంటాడు అని అజయ్ బదులు చెప్పాడు

గురనా గ్రామానికి చెందిన ఒక పాప తాను బైసరోలికి చెందినదాన్ని అని చెప్పడం ఎప్పుడూ చూడని యువకుణ్ణి పలకరించి తాను చంద్రబాన్ కూతురునని చెప్పడం చుట్టూ గుమికూడిన జనంలో కుతూహలాన్ని హెచ్చించింది

నువ్వు ఎప్పటి మాట చెబుతున్నావు తల్లీ? అని గుంపులోని ఒక మనిషి పాపని అడిగాడు

ఎప్పుడేమిటి నేను భైసరోలిలో ఉండేదాన్ని

నీ వయస్సెంత ఉండేది? అనగా ఎంత పెద్దదానివి

చీర కట్టుకొనేదాన్ని అంత పెద్దగా ఉండేదాన్ని అంటూ చేయి ఎత్తి చూపెట్టింది

ఇది పునర్జన్మ ఉదంతం అని అందరికీ స్పష్టమయింది చుట్టు జనసమూహం పెరగసాగింది ఇంతలో తిరునాళ్ళకు వచ్చిన చంద్రబాన్ చెవిలో కూడ ఎవరో ఈ వార్త వేసినట్టుంది అతడు పరుగెత్తుకు వచ్చాడు

చంద్రబాన్‌ని చూడగానే గాయత్రి ప్రేమచంద్ చేతుల్లోంచి గెంతి చంద్రబాన్‌ను నాన్నా నాన్నా అంటూ కౌగలించుకుంది అతడు నివ్వెరపోయి ఆమెను ఎత్తుకున్నాడు



ప్రేమ్‌చంద్ కూతురు గాయత్రి

నాన్నా మనింటికి వెళదాం మామ్మని చూడాలని ఉంది అంది గాయత్రి చంద్రబాన్‌తో

ఇది ఎప్పుడూ బైసరోలీలో మా ఇల్లు ఉంది పెద్ద అంటుమామిడి తోట ఉంది అని అంటూ ఉంటుందండి దీనికి ఏదో గాలి సోకిందేమోనని అనుకుంటున్నాం అన్నాడు ప్రేమచంద్

ఈ అమ్మాయి చెప్పింది నిజమే మాకు అంటుమామిడి తోట ఉంది నాకు గాయత్రి అనే అమ్మాయి ఉండేది నా భార్య చనిపోవడంతో దాన్ని మా అమ్మే పెంచింది చిత్రమేమిటంటే మీరు కూడా ఈ అమ్మాయి పేరు గాయత్రి అని పెట్టారు ఇది మా గాయత్రే అన్నాడు చంద్రబాన్

ఒక పని చేద్దాం గాయత్రితో సహా మనం ముగ్గురం భైసరోలీ వెళ్లి గాయత్రి అక్కడ మీ ఇంటిని మనుషులని పోల్చుకోగలదో లేదో చూద్దాం అన్నాడు ప్రేమచంద్

సరే అన్నారు చంద్రబాన్ అజయ్‌లు ముగ్గురూ గాయత్రితో సహా భైలుదేరారు

బైసరోలీ గ్రామం ఫర్రుఖాబాద్ జిల్లాకు పొరుగ్గా ఉన్న మైనపురి జిల్లాలో ఉంది ఆ గ్రామానికి చెందిన చంద్రబాన్ ఏదో నేరంపై కారాగార శిక్ష అనుభవించి విడుదలై ఇంటికి వచ్చాక అతడికి ఉన్న ఒక్క కూతురు శీలానికి సంబంధించి ఒక బోగట్టా తెలిసింది అతడిది సాంప్రదాయం గల బ్రాహ్మణ కుటుంబం అతడు తన నమ్మకమైన మనుషుల ద్వారా ఈ బోగట్టా నిజమేనని ధృవపరచుకున్నాడు అంతే అతడి కోపం కట్టలు తెంచుకుంది వెంటనే అతడు ఒక నిర్ణయానికి వచ్చేశాడు

అమ్మా గాయత్రీ నాతో నది ఒడ్డుకు నడు అని రాత్రి కూతురు గాయత్రిని బిగ్గరగా ఆదేశించాడు ఇద్దరూ నదివైపు నడవసాగారు తండ్రి రౌద్ర రూపం చేతిలో తుపాకి చూసి తండ్రి ఏదో అఘాయిత్యం చేయబోతున్నాడని తెలుసుకుంది తనకి తన ఆవు పాలు పిండే అజయ్‌కి సన్నిహిత సంబంధం ఏర్పడిందన్న విషయం నాన్నకి తెలిసినట్టు ఉంది కాని ఇప్పుడు ఏమి చేయగలదు? కాళ్ళు నది వైపు వెళుతున్నాయి

నది ఒడ్డుకు చేరగానే చంద్రబాన్ తుపాకి గాయత్రి వైపు ఎక్కుపెట్టి పేల్చాడు ఆమె నేలకొరిగింది అతడు ఆమె శవాన్ని నదిలో పడేసి బాధతో ఇంటిముఖం పట్టాడు


ఈ సంఘటన 1961లో జరిగింది ఇది జరిగిన మరుసటి ఏడు అనగా1962లో గురనాలో ప్రేమచంద్‌కు గాయత్రి పుట్టింది

గాయత్రి భైసరోలీ చేరగానే అందరికంటె ముందుగా నడుస్తూ తనంతటతానే చంద్రబాన్ ఇంటి వైపు దారితీసింది ఇంట్లో ప్రవేశించి ఆ ఇంటికి చిరపరిచితురాలుగా తిరుగుతూ చంద్రబాన్ తల్లిని మామ్మా మామ్మా అంటూ కౌగలించుకుంది ఆ ముసలామె గాయత్రి తల నిమురుతూ కంట తడిపెట్టుకుంది ఈ వింత చూడడానికి ఊళ్లో వాళ్లంతా ఇంటి వద్ద గుమికూడారు నువ్వు ఫలానా కదూ అంటూ వాళ్లలో పెక్కుమందిని పోల్చుకుంది గాయత్రి అందరికీ ఆమె క్రిందటి జన్మలో గాయత్రి అని నమ్మకం కలిగింది

చంద్రబాన్ గాయత్రిని ఎత్తుకుని చాలాసేపు ఏడ్చాడు తర్వాత ఆమెను చూడడానికి తరచు గురానా వెళుతూ ఉండేవాడు అతడు చనిపోయే వరకు గాయత్రికి కానుకలు పంపిస్తూ ఉండేవాడు

—పులిగడ్డ విశ్వనాధరావు

రెడి. సీరియల్



ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

తనేం చెయ్యగలడు? ఎం చేయాలి?

తీవ్రంగా ఆలోచిస్తున్నాడు రామారావ్ అతనాలోచిస్తున్నది తన క్లాసులోని ఉష గురించి ఉష చాలా అందంగానూ ఎక్టివ్‌గానూ ఉంటుంది ఆమెను చూస్తూనే రామారావ్ హృదయం తొణికిసలాడింది మనసులో కొత్త బావాలు ఉదయించసాగాయి రాగోదయానికి నాంది జరిగింది ఆమె తనకి తన వొక్కడికే అచ్చంగా శాశ్వతంగా కావాలనిపించింది తన జీవితానికర్థం ప్రయోజనం – తెలిసినట్లనిపించాయి ఆమెను చూడాలని తహతహ ఆమెతో మాట్లాడాలని మనసు ఆత్రతపడడం ఆమెను దగ్గరగా తీసుకోవాలని యింకా ఏమేమో – తీయని కోరికలూ మధురోహలూ మాటిమాటికి మనసు వశం తప్పుతుంది ఎలాగ ఆమెను ఆకర్షించడం? ఎలాగ ఆమె ప్రేమను పొందడం?

ఆమెకు ప్రేమలేఖ వ్రాశాడు జవాబు లేదు బయమేసింది కాని ఆమె తను బయపడ్డట్లు ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చెయ్యలేదు గొడవా చెయ్యలేదు దానితో – మౌనం – అర్ధాంగికారం అనుకున్నాడు కాలేజి అయ్యాక ఆమె వెనుకే నడవడం క్లాసయ్యాక ఏదో మిషతో ఆమెను పలుకరించబోవడం ఆమె మీద తన యిష్టాన్ని పరోక్షంగా వ్యక్తం చెయడం ఆమె యింటి ముందు తచ్చాడడం సాధ్యమయినంతగా ఆమె దృష్టిలో పడుతూండడం అలాగ ఎన్నో ప్రేమ వేషాలు వేసాడు మనసు ఉండబట్టక

ఉష – తన ఆరాధ్య సుందరి

ఆమె – తన జీవితం ఆమె – తన కాంతి సర్వస్వం ఆమె తనకి అచ్చంగా కావాలి శాశ్వతంగా కావాలి ఎలాగయినా సరే ఆమె మనసుని ఆమెని చూరగొనాలి అదే తన ధ్యేయమూ గమ్యమూ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నించ సాగాడు ఏ వొక్క అవకాశమూ వొదులుకోకుండా ఎట్టకేలకూ ఉష కరుణించింది

సాయంత్రం బీచ్‌లో కలుసుకుందాం

అతని హృదయం ఆనందంతో గంతులే వేసింది అతను ఉక్కిరిబిక్కిరే అయ్యాడు సంతోషంతో అతను నాట్యం చేసినంత పని చేశాడు ఎంతటింతట సాయంత్రం ఔతుందా అని ఆత్రతా ఆరాటమూ ఎడిపోయాడు – అట్ల తదియ నోము నోచిన ఆడపిల్ల చందమామ కోసంలాగ ఎలాగయితేనేం ఉష వొచ్చింది అతని ముఖం వికసించింది అంతవరకూ – ఆమె వొస్తుందో రాదో అన్న అనుమానంతో తెగ బాదపడిపోయి అతని మనసు అతలాకుతలమై పోయింది మరి

ఇద్దరూ యిసుకలో కొంత దూరం నడిచి– జనంలేని చోట కూర్చున్నారు కొన్ని నిముషాలు యిద్దరి మధ్యా నిశ్శబ్దంగా గడిచిపోయాయి ఆ మౌనం అతనికి బాగులేదు కాని ఎలాగ ప్రారంబించడం సంబాషణ? ఉషకి కూడా– అలాగ మాటా మంతీ లేకుండా బెల్లం కొట్టిన రాయిలా కూర్చోడం విసుగ్గానే ఉన్నట్టుంది మరో నిముషానికతను – తెగించేశాడు

ఉషా! నువ్వంటే నాకిష్టం నేన్నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాడు గబగబ కొత్త నటుడు తొలిసారి డైలాగు చెప్పినట్లు ఆత్రంగా

ఆమె – నవ్వి థాంక్స్ కాని నేను సామాన్య కుటుంబానికి చెందిన దాన్ని ప్రేమ్మా– నా వొంటికి పడదు అంది

అతను ఖంగుతిని – మరేం పడుతుంది? అనేశాడు అప్రయత్నంగా

పెళ్ళి నా కెంతటింతట పెళ్ళి చేసేద్దామా అని ఆరాటపడి పోతున్నారు మా వాళ్ళు ఆదర్శ వివాహమని ఏమి లేదు ఐదు వేలో పదివేలో కట్నం యిస్తారు శాస్త్రోక్తంగా పెళ్ళి చేస్తారు ఎటొచ్చి – వాళ్ళకి – నన్ను పెళ్ళి చేసుకునేవాడు సంపాదనాపరుడై ఉండాలంతే నన్ను పోషించగలగాలి

చదువై పోగానే నాకుద్యోగం వొస్తుంది నీకు తెలుసు నాకు అన్నిటిలోనూ ఫస్టుమార్కులే కనుక

ఆమె నిట్టూర్చింది రామారావ్! మీకు మంచి ఉద్యోగమే రావాలనే నా కోరికా మన కోరికలు తీరాలంటే కొంత కాలం నిరీక్షించాలి చదువయ్యే వరకూ

ఔను నేను నీ కోసం ఎన్ని యుగాలయినా నిరీక్షించగలను ఎందుకంటే నేను నిన్ను అంత ప్రేమిస్తున్నాను

కావొచ్చు కాని అబ్బాయి ప్రేమ నిరీక్షించగలదేమో కాని – ఆడపిల్ల పెళ్ళి అరక్షణం ఆగదు అందామె నిష్కర్షగా

ఆమె జవాబుకి దానిలోని నిష్ఠుర నిజానికి అతనికి ఏడుపొచ్చినంత పనయింది ఉషా! గద్గదిక స్వరంతో వెర్రి ముఖం వేసి చూశాడు

ఎందుకంత బాదపడి పోడం? కాలం మన కోసం ఎం దాచి ఉంచిందో చూద్దాం నీకుద్యోగం వొచ్చే వరకూ నాకు పెళ్ళి కాకపోయి అప్పుడూ నువ్వు నన్ను పెళ్ళి చేసుకునేటంత గాఢంగానూ ప్రేమిస్తుంటే

జరిగినకథ–5 లేబర్ కాలనీలోని సింహాచలం బార్యకి ఖరీదైన మెటర్నటి నర్సింగ్ హోమ్‌లో వెంకటేశ్వరరావు శ్రీమతికి చిన్న అద్దె ఇంట్లోని పాపారావు బార్యకి పుత్రులే జన్మించేరు వాళ్ళ ముగ్గురి పేర్లు నిఖిల్ రామారావ్ ఎంకటేసు నిఖిల్ రెసిడెన్షియల్ స్కూల్లో రామారావు మామూలు బడిలో చేరారు ఎంకటేసు బ్రతుకు బడిలో పాఠాలు అభ్యసిస్తున్నాడు రెండున్నరేళ్ళు గడిచిపోయాయి నిఖిల్ రామారావు తమతమ స్కూళ్ళలో చదువుకుంటున్నారు ఎంకటేసు కంపెనిలో పనికి చేరాడు నిఖిల్‌కి క్రీడలంటే ఆసక్తి ఎక్కువ రామారావు మంచి మార్కులతో క్లాసులో ప్రథముడిగా ఉంటున్నాడు కంపెనీలో ఘోర ప్రమాదానికి గురైన శంకరం శరీరం చూసి బయపడిన ఎంకటేసుకి జ్వరం వచ్చింది పాపారావుకి తన కొడుకు రామారావే ఆశాకిరణం తన కొడుకు నిఖిల్ కోసం తాను ఎమ్మెల్యే కావాలనుకుంటాడు వెంకటేశ్వరరావు టపాకాయల సరదాని మించిపోయింది ఎంకటేసు వయసు నిఖిల్‌కి అమ్మాయిల స్నేహం ఎక్కువయింది

లేదు ఉషా నీకు తెలియదు నేను నిన్ను చాలా గాఢంగా ప్రేమిస్తున్నాను

వర్తమానం అది భవిష్యత్తెవరు చెప్పగలరు? అందులోనూ – పెళ్లిళ్ళు బలే తమాషా కొంచెం ఎక్కువ కట్నపు ఆశ చూపితే చాలు పీటల మీదపెళ్లి ఆగిపోతూంది ఆడపిల్ల పెళ్లి

నీ విషయంలో అలా జరగదు ఉషా! నువ్వు చాలా చక్కనిదానివి తెలివయిన దానివి నిన్ను పొందగలగడమే ఒక వరం దాన్నెవడూ వొదులుకోడు మహామూర్ఖుడో అందుడో అయితే తప్ప అనుకున్నాడు రామారావ్ మనసులో తన చదువయి ఉద్యోగం రావటమంటే – యింతలో జరిగే మాట కాదు ఉష అన్నట్టు – అదెప్పటి మాటో ?

రామారావ్ ముఖం కళ తప్పింది అతనేమి అనలేకపోయాడు

ఉషే అంది చివరగా మీరూ మధ్య తరగతి కుటుంబం వాళ్లే కదా? అంచేత నేను ఎక్కువేమి చెప్పక్కరలేదు అనవసరంగా యిప్పటి నుంచే ప్రేమా పెళ్ళి అంటూ పిచ్చి ఊహలు పెట్టుకోడం కలలు కనడం చెయ్యకుండా – శుభ్రంగా చదువు కుంటే ఉద్యోగం రావొచ్చు ఉద్యోగమంటూ వొచ్చాక– అప్పుడాలోచించవచ్చు ప్రేమగురించి పెళ్ళి గురించి ఉద్యోగం లేకుండా పెళ్లి – మగవాళ్లకి పెద్ద లగ్జరి తెల్ల ఏనుగు అలాటి వాడిని చేసుకున్న అమ్మాయి సుఖపడదు లేదా–మీ నాన్న గారు– మీరూ మీతోపాటు మీ చదువూ భరిస్తూ నన్నూ నా చదువునీ కూడా భరించ గలమంటే– మళ్ళీ నన్ను కలవండి అంతవరకూ పిచ్చి వేషాలు వెయ్యకండన్నట్టు చెప్పి అతని సమాదానం కోసమేనా చూడకుండా వెళ్ళిపోయింది ఉష అప్పటికే చీకటి పడుతోంది

కన్నీరొక్కటే తక్కువ రామారావుకి

అప్రతిభుడై ఉండి పోయాడు కదలలేక నిరాశతో నిస్పృహతో హటాత్తుగా అతని భుజం మీద చెయ్యి పడింది త్రుళ్లిపడి చూశాడు

అతని ఆశ్చర్యానికి భయానికి అవధి లేదు నాన్నగారూ! మీరా!

ఎందుకలా కంగారు పడతావ్? కోపంగా ఉందతని కంఠం

అదికాదు– ఏదో చెప్పబోయాడు

నువ్వేమి కథలు చెప్పక్కర్లేదు నేను కళ్లారా చూశాను కోపంతో మితిమీరుతున్న కోపంతో అతను గర్జిస్తున్నట్లే అన్నాడు

ఏమిటి?

ఇంకేమిటి? నువ్వూ అదెవర్తో ఆ అమ్మాయీ ప్రేమించుకోటం

తెల్లబోయాడు రామారావ్ తండ్రి మొహం చూడలేనట్టు తల వంచుకున్నాడు కొంపమునిగిందనుకున్నాడు విపరీతంగా భయపడుతూ

నిన్ను కాలేజీక పంపుతున్నది యిలాట వెదవ్వేషా లెయ్యమనికాదు శుభ్రంగా చదువుకుని – మంచి ఉద్యోగం తెచ్చుకుంటావని బొడ్నూడ లేదు– నీకు ప్రేమలు కావలసి వొచ్చాయా! ఇలా అయితే చదువు చంకనాకి అడుక్కుతిని పోతావు నీ కాళ్లమీద నువ్వు నిలబడలేవు కానీ నీకో ఆడది కావలసి వొచ్చిందా? ఇంటా వంటా లేని అప్రతిష్ట పనులు చూడు నువ్వొకటి గుర్తుంచుకో నీకిద్దరక్కలున్నారు వాళ్లకి పెళ్లి చెయ్య వలసిన బాధ్యత నీమీదుంది వాళ్లిద్దరి పెళ్ళిళ్లూ చేసేశావో– తరవాత నీ యిష్టం ప్రేమ వివాహమే చేసుకుంటావో మరేం చేసుకుంటావో ఈ లోగా పిచ్చి వేషాలు వేశావో – యింటినుంచి తగిలేస్తాను మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగనూనె అని పట్టుమని పద్దెనిమిదేళ్లు లేవు గానీ – ప్రేమలట ప్రేమలు! ఛీ

గంయిమని – వెళ్లిపోయాడు పాపారావు

రామారావ్ చాలా సేపటికి కానీ తేరుకోలేక పోయాడు అతనేడుస్తున్నాడు!

చీకట్లో సముద్రాని కెదురుగా ఒంటరిగా కూర్చుని – ఎడుస్తున్నాడు!

ప్రేమించడం నేరమా! అంత వెదవపనా! మరి – వొస్తున్న నవలలు సినిమాలు అన్నిటిలోనూ కాలేజి కుర్రాళ్లు ప్రేమిస్తూనే ఉన్నారే! తప్పయితే ఎందుకలా రాస్తారు? సినిమాతీస్తారు? ప్రేమేదైవ మనలేదూ? మరి– నాన్న ఎందుకలా ఛెడామడా చెప్పుచ్చుకు వాయించినట్టు మాట్లాడాడు?

తేలలేదు తెలియలేదు అతను యింటికి చాలా రాత్రికి కాని చేరలేదు

ఎవరికి బతుకే పెద్ద సమస్యో క్షణక్షణ గండమో – వాళ్ల బతుకుల్లో ప్రేమలుండవు– సినిమాల్లోనో నవలలలోనో తప్ప కష్టపడి పని చేసే ఎంకటేసు ఉదయం పోయి– చీకటి పడ్డాక వొచ్చే ఎంకటేసులాటి వాళ్లకి ప్రేమలుండవు పెళ్లితప్ప ఉద్యోగం కూలి పని ఉంటుందో ఊడుతుందో తెలియక బెంగ పెట్టుకున్నాడు ఎంకటేశు ప్రేమకన్నా బ్రతుకు ముఖ్యం

* * *

ఎంట్రెన్స్ పరీక్షకు కడతానన్నాడు రామారావ్

అంటే ఇంజినీరింగ్కా?

ఊఁ

నాలుగేళ్లో ఐదేళ్లో ఎక్కడో వుండి చదవాలి నెలకి నాలుగైదు వందలు పోసి నిన్నన్నేళ్ళు



చదివించడం నా వల్ల కాదు కచ్చితంగా చెప్పేశాడు పాపారావ్ ఒక్కగానొక్క కొడుకుని మంచి చదువు చదివించలేనందు కతనికి బాదగా లేదని కాదు కాని ఆర్థిక పరిస్థితి ముందు ఆ బాధ లెక్కలోకి రాదు ఎల్ల లెదిగొస్తూ - జీతం ఏమూలకీ చాలడం లేదు కాళ్లు విరుగుతాయని తెలిసే పరుగు పెట్టడం దేనికి' తూగలేని పనులకి పోవడం దేనికి?

మా ఫ్రండ్స్ వెళ్తున్నారు వాళ్లకి వొట్ట పస్ట్‌క్లాసే నాది పస్ట్‌రాంక్ కాలేజీకి

కావొచ్చు కాని - మనం వాళ్లలా దనవంతులం కాము మరచిపోకు - నువ్వొక గుమాస్తా గాడి కొడుకువి వాళ్లతో నీకు సాటేమిటి' అన్నాడే కాని పాపారావు పశ్చాత్తాప పడుతూనే ఉన్నాడు వాడేమి చెడ్డపనో కాని పనో చేస్తాననడం లేదు కాలేజికి పస్టువొచ్చి యింజనిరింగ్ చదువుతానంటున్నాడు కేవలం డబ్బు స్తోమత లేక పంపలేకపోతున్నాడు అయ్యో! విధి కొసమని - గతంలో నెల కింతని వెనకేసి ఉంటే యివాళ యిలా వాడి ఆశలనీ బవిష్యత్తున్నీ నాశనం వేయవలసి వొచ్చేదికాదు ఎంత పొరపాటు చేశాడుతను! సరే గత జలసేతుబంధనం వల్ల ప్రయోజనమేమిటి'

అందరూ ప్రోత్సహించారు నేను అప్లయ్ చేసేశాను పరిక్షకి కూర్చుందుకు పాపారావ్ మౌనం దాల్చాడు

కోచింగ్ క్లాసుల కెళ్లాలి ఐదు పందలు కట్టాలి చావు కబురు చల్లగా చెప్పాడు ఒక్కసారి చర్రున లేచాడు పాపారావ్ ఎమిటి ని పెత్తనం' ఎవడి నడిగి కట్టావు పరిక్షకి? ఉట్టి కెగరలేనమ్మ స్వర్గానికెగిరిందని - కాలేజి ఎజాలే కట్టడమే గగనమైతే - యీ కోచింగు క్లాసులకేం కడతాం? ఐనా - చదపని కాడికి ఎంట్రెన్స్ టెస్టె రాయడం దేనికి డబ్బు దండగా శ్రమదండగా కాకపోతే

రామారావ్ మౌనంగా ఉండిపోయాడు

వెళ్లు ప్రతివాళ్లూ స్వతంత్రులై పోవడమే పెద్దవాళ్లనడగా పెట్టకుండా టకిమని చేసెయ్యడం తరవాత చెప్పడం కసురుకున్నాడు

రామారావ్ వెళ్లలేదు

కొడుకు ముందు - 'తప్పు చేసినవాడిలా పెలౌతున్నాడు పాపారావు - బయటకు మేకపోతు గాంబర్యం నటిస్తున్నా అతనికి నిజంగా దు ఖమే వొస్తూంది అయ్యో! ఐదు పందలిచ్చి కొడుకుని కోచింగ్‌కి పంపలేకపోతున్నాడు! అతని మనసులో అతిదారుణమూ మహా అన్యాయమూ అయిన కొరిక - పాము లాగ తలెత్తిందొక్కసారి వీడికి - ఇంజినీరింగ్‌లో సీటు రాకపోతే బాగుండును ఎంట్రెన్స్‌లో తప్పడమో ఎదో జరిగి చదివించలేని ఆర్థిక అసమర్థతే అతని ఆ బాధకి ఆదారమూ అసలు కారణమూ అంతేకాని - కొడుకు బాగుపడకూడదని కాదు అతని తాపత్రయమల్లా కొడుకు వృద్ధిలోకి రావాలనే ఇంజినర్ కావాలనే కాని - అందుకు తగిన డబ్బు అతని దగ్గర లేదు అందుకే అలాంటి విషపు ఆలోచన

నా దగ్గర ఐదు పందల రూపాయలు కావు కదా ఐదు పందల పైసలేనా లేవు మనసుని చంపుకుని నిర్మొహమాటంగా చెప్పేశాడు అంతః నిష్ఠూరం కంటె ఆదినిష్ఠూరం మేలు కదా'

రామారావ్ వెళ్లిపోయాడు కోచింగ్ సెంటర్ కతను వెళ్లలేకపోయాడు కాని - ఎంట్రెన్స్ పరిక్షకి మాత్రం వెళ్లిగలిగాడు స్వయంకృషితో ఇంటి దగ్గర కూర్చుని అహోరాత్రులూ కష్టపడి తపస్విలాగ - చదువుతున్న కొడుకుని చూసి - బయమేసేది పాపారావుకి కొంపతీసి వీడికి సీటొచ్చేస్తుందేమో అని అతను చాలా విదాల ప్రయత్నించాడు అప్పు తేవడానికి కాని వేలకొద్దీ యివ్వడాని కెవరూ అంగీకరించలేదు ఆపీసులో తీసుకుందామంటే గృహావసరముల నిమిత్తం చేసిన ఎ యపె లోను ఉండిపోయింది కనుక దాని మీద ఆశ లేదు శాయశక్తులా తిరిగాడు ప్రయత్నించాడు ఓడిపోయాడు అందుకే - కొడుకు పైకి పోకుండా గెలుస్తాడేమో అని బయపడు తున్నాడు

రామారావ్‌కి మంచి రాంకే వొచ్చింది కానీ – ప్రభుత్వ కళాశాలలో కాక ప్రయివేటు కాలేజీలో చదవవలసి ఉంటుందని తెలిపోయింది కొచింగ్ తీసుకుని ఉంటే యింకా మంచి రాంకు వొచ్చి – ఫీజులు కట్టక్కరలేని ప్రభుత్వ యింజినీరింగ్ కళాశాలలో నే సీటు వొచ్చేది ప్రయివేట్ కాలేజి అంటే ఎడాది కెంత చచ్చుగా అయినా ఏడెనిమిది వేలు ఐదేళ్ళు అలాగ పెట్టుబడి పెట్టడం అప్పు చేసి చదివించడం తండ్రి తరం కాదని స్పష్టంగా చెప్పేశాక – రామారావు బుద్ధిగా డిగ్రీలో చేరిపోయాడు అసంతృప్తి నంతటినీ మనసులో దాచుకుని సీటు వొచ్చి చదవలేక పోయిన తన మీద నలుగురూ చూపే సానుభూతిని భరించడం అతనికి చాలా కష్టంగా ఉండేది కొన్నాళ్ళ వరకూ అక్కయ్య పెళ్ళికి పదిహేను వేలు కర్చు పెట్టగలిగిన నాన్న – తన చదువనేసరికి తన తరం కాదనేశాడన్న కసి– అతని గుండెలలో గూడు కట్టుకునే ఉంది మగపిల్లాడి చదువు తన యింజినీరింగ్ చదువు కంటె అక్కయ్య పెళ్ళి ఎక్కువైపోయింది నాన్నకి!

* * * * *

నిఖిల్‌ని మంచి కోచింగ్ సెంటర్‌లో చేర్పించినా ప్రత్యేకంగా చదివించినా చక్కని రాంక్ రాలేదు అతనికి కోచింగ్ కే చాలా ఖర్చయింది ప్రయోజనం లేకపోయింది ఐతే – వెంకటేశ్వరరావ్ ఊరుకోలేదు ఒక మంచి ప్రయివేట్ కాలేజిలో మినిస్టర్స్ కోటాలో సీటు ఏర్పాటు చేశాడు కాలేజి వాళ్ళడిగినంత డొనేషనూ కట్టేశాడు అలాగ– నిఖిల్ యింజినీరింగ్ స్టూడెంటయి పోయాడు కాలేజిలో చేర్పించి– తను వొచ్చేసే ముందు– వెంకటేశ్వరరావు తన అబ్బాయికి లా చెప్పారు నిఖిల్! ఇంజినీరింగు చాలా కష్టమట బాగా చదవాలిట నువ్వు మాత్రం ఎక్కువ శ్రమపడిపోకు చదువు కోసం ఆరోగ్యం అవీ పాడు చేసుకోకు లైట్‌గా చదువ్ చాలు నీకు ఎలాగూ డిగ్రీ వొస్తుంది తప్పదు నువ్వేమి ఉద్యోగం చెయ్యబోవడం లేదు అటువంటి కర్మ నీకు పట్టదు ఇంజినీరింగ్ డిగ్రీ నీకు అలంకారం మాత్రమే అంతకుమించి దాని అవసరం నీకేమి లేదు తెలిసిందా?


నిఖిల్ నవ్వేశాడు– మనసులో డాడీకి థాంక్స్ చెప్పుకుంటూ ఇంక ఫరవాలేదు ఇంజినీరింగులో కూడా లైఫ్ ఎంజాయ్ చేయొచ్చు అనుకున్నాడు మనసులో డాడీ– మినిస్టరౌతారు యిప్పుడే కాకపోయినా తను ఫైనల్ ఎగ్జామ్స్ రాసే సరికయినా

నిఖిల్ కింక నిశ్చింత ఐపోయింది అంత వరకూ అతను – ఇంజినీరింగు చదవడం పెద్ద బోర్ గానూ లైఫ్ లెస్‌గానూ భావించి చిరాకు పడ్డాడు

తండ్రి దర్మమా అని యింక బెంగలేదు

* * * *

తండ్రిని చూస్తుంటే బెంగపట్టుకుంది ఎంకటేసుకి తాగి తాగి ఆరోగ్యం పాడు చేసుకున్నాడు సంపాదనలో ఒక్క పైసా యింటికివ్వడం లేదు అమ్మ రోజూ అయ్యని



తిట్టిపొయ్యడమే తన సంగతి చూస్తే అంతా అయోమయంగా ఉంది అయ్యకు చెప్పాడొకసారి అయ్యా! నాకు వొయసుదాటి పోయిందట ఇంక కంపెనీ పనికి పనికిరానంటున్నారు ఎప్పుడు తీసేస్తారో ఏటో తెల్దు అన్నాడేం చెయ్య మంటావన్నట్టు

ఐతే నానేటి సేసేది? నన్నేం చెయ్యమంటావు? అడ్డాల్నాడు బిడ్డలు కాని గడ్డాలూ మీసాలూ వొచ్చాక బిడ్డలా? చెయ్యెత్తిదిగావు ఏటి సెయ్య మంటావయ్యా అని అడగడానికి సిగ్గులేదూ? నేనేటి సేత్తాను? ఏటి సెయ్యగల్ను? ఏటి సెయ్యను సెయ్య లేను నీ బతుకు దారి నువ్ జూసుకోవలసిందే గంయ్యి మన్నాడు– సింహాచలం

అదికాదయ్యా మనం ఎనక బడ్డోల్లంటకదా? ఏకౌన్సిలర్నో ఎమ్మెల్యేనో పట్టుకుంటే ఉజ్జోగం ఏయిస్తారెక్కడో మంచి చోట ఇలా తుమ్మితే ఊడిపోయే ముక్కులాటి దికాక నాలుక్కాలాలుండే పని మన కులపోల్లు ఎవరికాళ్ళో పట్టుకుంటే

పెటేల్మని ముకం మీద తంతారు ప్రపంచకం తెలీదునీకు ఏవిది కుక్క కావిది కుక్క పడదు మనం కడజాతి వాళ్ళమే ఎనక బడ్డోళ్ళమే పెబుత్వం మనకి సాయం(వు) జేస్తానంటుంది కాని– యిచ్చే పెబుత్వానికీ పుచ్చుకోవలసిన మనకీ మధ్య ఎన్ని అడ్డాలని!

మనవాళ్ళు మన కులపోళ్ళు

మనవాడే మారాజా అంటే మగ్రొండొడ్డించ మన్నాట్ట అసలు విషయం చెప్పేస్తా వినుకో బెమలెట్టు కొమాక మనం ఎనకబడ్డోళ్ళమే మన కచ్చురం ముక్కరాదు సదువూ రాతా తెల్దు మంచిగా మాటాడ్డం చేతకాదు అంచేత– మన తరపున– మనగురించి చెప్పి పన్దు చేయించి పెట్టేవాడుండాల

ఎమ్మెల్యే వొ ఎవడొ ఉన్నాడుగా మన కులపోడు?

ఉన్నాడు ఉంటే? ఆడు మనకెందుకి చేస్తాడు?

మరెవరికి చేస్తాడు?

ఎవరికి సెయ్యడు ఆళ్ళోళ్ళకి చేసేకుంటాడు ఆడికి మస్తుగా మేపేవోళ్ళకి చేసుకుంటాడు

మనం అంటే మన కులపోళ్ళు ఓటేస్తేనే కదా ఆడంత గొప్పోడయ్యాడు?

ఆశ్చర్యంగానూ అమాయకంగానూ చూశాడెంకటేసు

ఔననుకో కాని– రేపుదాటాక బొడిమల్లన్న ఇప్పుడు ఒట్లలచున్నలో నెగ్గి గొప్పోడయ్యాక వాడికి మనం ఆనం మనమంటే అసయ్యం వాడి సావాసాలూ సంబందాలూ యేరు అందుకే మనకి దూరంగా ఉంటాడు మళ్ళీ ఒట్లలచున్నొచ్చే దాకా మనం ఎనకబడ్డోళ్ళ(వే కాని మనని ముందుకి లాక్కెళ్ళడానికి మనవొడే చెయ్యివ్వడు మన కులానికి కాగితం యివ్వాలి మనం అర్జీ పెట్టుకుంటే దానిమీద ఆడే నని రాయాలి అడురాయడు గొప్పోళ్ళు గొప్పోళ్ళకే సాయాలు చేసుకుంటారు తిరిగి అళ్ళు చేస్తారు కదా అన్న ఆశకొద్దీ మనకి చేస్తే మనమేటి సెయ్యగలం? అయినా – నీ పని పోలేదుగా యింకా?

ఇప్పటికి పోలేదనుకో కాని ఏరోజు కారోజే బయంగా ఉంది కంపెనీలో పెద్దాళ్ళ నుండనివ్వరు పెద్దాళ్ళంటే పద్దెనిమి దేళ్ళొచ్చినవాళ్ళు

ముందు – జరిగినన్నాళ్ళు జరగనీ అనక ఏమయినా ఐతే అప్పుడు చూసుకుందారి అనేశాడు సింహాచలం

ఇంకేమి అనలేక పోయాడు ఎంకటేసు

నువ్వు మాత్రం కష్టపడి– వొళ్ళొంచి పన్జేయ్ బాగా పన్జేసే వాడిని ఓ పట్టాన వొగ్గరు

ఊఁ! అసంతృప్తిగా మూలిగాడు ఎంకటేసు వాడి బాదా బయమూ వాడివి ఈ కంపెనీ పని పోతే రిచ్చాలాగమంటాడేమో అయ్య? రిచ్చా లాగడం తన

పనంకాదు హాయిగా కూచుని చేసుకునే పనయితే ఎర్రేదు మరెలాటి లేబరయినా బాదలేదు రిచ్చా లాగడం మాత్రం శానా కష్టం

ఎం చెయ్యాలా అని ఆలోచించి ఆలోచించి చివరకేమి తెలక విసుగొచ్చేస – నిద్దరపోయాడు ఎంకటేసు ఈ మద్య నుంచి ఉజ్యోగం పోతుందన్న బయం పట్టుకున్నప్పటి నుంచి వాడిక నిద్దరా సరిగా పట్టడం లేదు

* * *

పాపారావ్ ఆర్ధిక పరిస్థితి మరి అధ్వాన్నమై పోయింది పెద్దమ్మాయి పెళ్ళికి చేసిన అప్పు మిద వడ్డీ తీర్చ వలసి వొస్తూంది నెలనెలా జీతంలో వడ్డీపోగా మిగిలిన దానితో సంసారం గడపడం అతి కష్టమూ మహాకష్టమూ ఐపోతూంది అతను- తన సరదాలని ఎనాడో వొదిలేసుకున్నాడు బార్‌కి వెళ్లడం మరిచిపోయాడు ఇల్లే బాబు సంసారమే సరదా అతను ఏభై మూళే నిండగా అరవయ్యాయిదేళ్ల ముసలివాడిలా కనిపిస్తాడు సంపాదనకి ఖర్చుకి పొంతన కుదరక చిరాకేస్తూ – సన్యాసుల్లో కలసిపోదామా అనుకుంటా డప్పుడప్పుడు అతనికి అలా బయటకెళ్లి గాలి పీల్చుకుని తిరిగివొచ్చే ఓపిక కూడా ఉంతడంలేదు ఆపిసుకి వెళ్లొచ్చి వాలు కుర్చిలో వాలిపోతాడు సర్వశక్తులూ ఉడిగిపోయినట్లు నిజమే మరి తినే తిండిలో బలమూ చేవా ఉంతవు మనసుని తినేసే చికాకులూ సమస్యలూ మనిషికక ఉత్సాహమూ శక్తి

దిష్టిబొమ్మ

నయనాలు ఇంద్రనీలాలు
పెదవులు పగడాలు
నవ్వితే చాలు నవరత్నాలు
అందంలో అపరంజిబొమ్మ
అయినా కట్నం మార్కెట్లో దిష్టిబొమ్మ!

—శ్రీమతి కె మీనాప్రసాద్

త్రివేణి

ఎం మిగులుతాయి'

అలాట సమయంలో రామారావ్ డిగ్రీ పూర్తి చేశాడు

ముందేం చెయ్యమంటావన్నట్లు తండ్రివేపు చూశాడు– మార్కుల లిస్టందిస్తూ ఆ మార్కులని చూస్తూనే అదిరిపోయాడు పాపారావ్ మామూలు ఎస్సెల్లాసేకాదు బి కామ్ లో దగ్గరగా ఎనభై శాతం మార్కులు' అసామాన్యమే చాలా గొప్పే

ఎమ్ కామ్ యిక్కడే ఉందిగా"

రామారావ్ మాట్లాడలేదు మార్కుల కాగితం తీసేసుకున్నాడు వెనక్కి అతనెంత నిరుత్సాహం చెందాడో అతని ముఖమే చెబుతోంది అతని కళ్లల్లో నిరాశలయిన ఎన్నో ఆశలు ఎగ్ యింజినీరింగో మెడిసినో చదవవలసినవాడు– కామర్స్‌లోకి రావలసి వొచ్చింది అందుకు కారణం తండ్రి

తనప్రేమ – వ్యావయాన్ని ఉండ ఉండి గాయంచేస్తూనే ఉంది జ్ఞాపకం వొచ్చినప్పుడల్లా తరచుగా ఆ జ్ఞాపకం వొస్తూనే ఉంది ఎప్పుడైతే తను బి కామ్ లో చేరాడో ఆనాడే తన భవిష్యత్తు మూసుకుపోయింది ఎమ్ కామ్ చేశాక మాత్రం ఎముంటాయి ప్రాస్పెక్ట్స్"

పోనీ – బియిడి చదువుతావా" అడిగాడు పాపారావ్

చచ్చినా బడి పంతులుద్యోగం మాత్రం చెయ్యను స్పష్టంగా చెప్పేశాడు

అదికాదు బతకలేక బడి పంతులన్నది పాతకాలపుమాట ఇప్పుడు టీచర్లకి మంచి స్కేల్సే యిస్తున్నారు పని తక్కువా శెలవు లెక్కువా ఆలోచించమన్నట్లు చూశాడు

కాని అందులో – పైకెపోయే అవకాశాలు పూజ్యం మహా అయితే రిటైరయ్యేనాటికి హెడ్‌మాస్టర్ కావొచ్చునేమో బి కామ్ బి యిడి

నిజమే అనుకున్నాడు పాపారావు అతనికి చాలా బాధగా ఉంది మనసులో. కొడుకు – తనతో అత్యవసరమయితే తప్ప మాట్లాడడు. తన మిద వాడి కోపానికి అర్ధమూ కారణమూ లేకపోలేదు. తనమిద కోపం తెచ్చుకోడం – న్యాయమే. కాని... తను ఏం చెయ్యగలడు? ఆర్ధిక అసమర్ధత మనిషిని జీవన్మృతుణ్నిచేసి వొదులుతుంది. అటువంటి జీవన్మృతుడే తను. తనమిద చూపవలసింది కోపంకాదు జాలి కాని వాడు రామం కుర్రాడు ఇలా ఆలోచించే వయస్సుకాదు వాడిది

మెల్లగా అన్నాడు ప్రభుత్వం మారింది కదా కొత్త ప్రభుత్వం పార్టీ వొచ్చింది కదా రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల్ని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల్ని ఏభయి ఐదుకే రిటైర్ చేస్తారనుకుంటున్నారు రూమర్లే అనుకో కాని అవే నిజం కావచ్చు సూచనగా అన్నాడు పాపారావ్

రామారావా సూచననందుకోలేదు ఎమ్ కామ్ లోనే చేరాడు మళ్లీ నలుగురూ అతని మార్కులమిద సానుభూతి చూపారు ఏ సి ఏ కో మంచి కోర్సుకో వెళ్లాల్సింది

నేను వెళ్లలేను మా నాన్న పంపడు అతి చవకయిన చదువే చదివిస్తాడు ఉన్న వూరు దాటివెళ్లే అవకాశం లేదు నాకు నాగతి యింతే నామిద నాకే సానుభూతి లేదు మిరెందుకలా జాలిపడతారు? – అని అరవాలనిపించేది ఎలాగో ఆవేశాన్ని నిగ్రహించుకునేవాడు

(ఇంకా వుంది)

బాంబినో చికెన్

1 ప్యాకెట్ బాంబినో
2 కప్పుల నీళ్లు
1/4 కి ముక్కలుగా కొట్టిన చికెన్
2 తరిగిన పెద్ద ఉల్లిపాయలు
1 చెంచా గరమ్ మసాలా
1 చెంచా ఎండు మిరప్పొడి
5 లవంగాలు
5 ఏలక్కాయలు
1 1/2 చెంచాల వెల్లుల్లి అల్లం ముద్ద
8 చెంచాల రీఫైన్డ్ ఆయిల్
10 జీడిపప్పు బద్దలు
1 కొత్తిమీరి కట్ట

చికెన్‌ను మిరప్పొడితో గరమ్ మసాలా వెల్లుల్లి అల్లం ముద్దతో బాగా ఎండాలి బాగా ఉడికిన తర్వాత పెనంలో నూనె వేసి వేయించాలి నూనె ఆరిపోవాలి ఇది వేరే ఉంచి జీడిపప్పు అల్లం వెల్లుల్లి ముద్ద ఉల్లిపాయిలు వేయించాలి నీళ్లు పోసి బాగా ఉడకబెట్టాలి అరిన చికెన్ బాంబినో వెయ్యాలి బాంబినో ఉడికేవరకు ఉంచాలి దానిపైకొత్తిమీరి అందంగా అమర్చండి




చచచ... చలికాలం
రవి
ఓసోస్ ఫ్యాన్ను తప్ప మరొక ఫ్యాన్స్ వెయ్యలేకుంటున్నారు హీరో హీరోయిన్లు
ఏం పర్లేదు అసలే చలికాలం మొన్నే పెళ్ళయిందిలే
చూడండి నేనేం మిమ్మల్ని చూసి భయపడట్లేదు చలిగా ఉంటేనూ
ఇంత చలిలో ఆ బోర్డ్ రాయక పోతే తర్వాత రాయొచ్చుగా.
అర్చన బుక్ స్టాల్
అన్ని పుస్తకాలు
ఏంటీ మరీ అంతెక్కువగా మీ ఆఫీస్‌లో A C ఆన్ చేసారా
ఎంత చలిగయితే మాత్రం ఆఫీసుకు అలా రగ్గు కప్పుకెళ్ళడం ఏం బావుంటుంది

లోకం పోకడ

కె. గురుమూర్తి

మధు అంటే రావుకు ప్రాణం రావును చూడకుండా మధు వుండలేక పోయేవాడు చదువుకునేప్పుడు ఇద్దరూ క్లాసుమేట్సు ఇప్పుడు వొక ఆఫీసులో నే పని కూడా చేస్తున్నారు ఆదివారం వొచ్చిందంటే మధు వచ్చి భైరాయించేవాడు రావు తల్లి మహాలక్ష్మమ్మగారికి కూడా మధు అంటే మంచి అభిమానం వుండేది కాని ఆదివారం రాగానే ఇంచుమించు ఆ స్నేహితుడే ఆక్రమించుకోవడం శశికి అదోలా వుండేది

శశి తగుమాత్రం చదువుకున్న పిల్ల పద్ధెనిమిదో యేట పెళ్ళి అయింది భర్త బి ఎ ప్యాసై ఎదో వుద్యోగం చేస్తున్నాడు చిన్నవాడే ఇంకా పైకిపోగల అవకాశం వుంది పెళ్ళికి ముందు శశి ఎన్నో కలలు కన్నది ఎధైనా పెద్దవాళ్ళు చూసి చేసిన సంబంధమే వారి ఆశస్సులు అందుకుని అత్తింటికి వచ్చింది

తెరవెనుక గాజుల గలగల రావు లేచివెళ్ళి శశిచేతిలోంచి రెండు కప్పులు అందుకుని తెర తోసుకుని వచ్చాడు కాఫి సేవించి ఇక వెళ్తా బ్రదర్ అని లేచాడు మధు

మళ్ళీ ఎప్పుడు ' అని అడిగాడు రావు

మళ్ళీ ఆదివారమే' గుడ్‌బై' అని నిష్క్రమించాడు మధు

మధు వెళ్ళగానే మళ్ళీ తెరవెనక గాజుల ధ్వని వినిపించింది

జామవేషం బయటికి రా వచ్చు అన్నాడు రావు శశి చిరునవ్వుతో రావు వున్నగదిలోకి వచ్చింది

శశి' నాకు యీ ఘోషా యేమి నచ్చలేదు నా స్నేహితుడి ఎదుటికి వచ్చి ఆ కాఫి అందిస్తే ఎం పోయింది? అన్నాడు రావు

మీరు ఇమ్మంటే అలాగే యిస్తాను అంది శశి ఇంతలో అమ్మ శశ అని పిలిచింది వొస్తున్నా అని వెళ్ళిపోయింది శశి

2

మహలక్ష్మమ్మగారు మంచి మనిషి అత్త గార్నిగదా అని కోడల్ని రాచి రంపాన పెట్టేదికాదు కాపరానికి వచ్చి సంవత్సరం దాటినా శశి చిన్నపిల్ల అప్పుడే ఎం చేసుకుంటుంద ని తానే యింటి పనులన్నీ చక్కపెట్టుకునేది అమ్మ తత్వమే వేరు అమ్మా' అని పిలిస్తే చాలు తన పిల్లలే అనుకునేది చిన్నప్పట్నుంచి అబ్బాయితో కూడా చదువుకున్న మధుని రెండో కొడుకులా చూచుకునేది ఆమె కోసమైనా ఆదివారం రాగానే మధు హాజరు

ఇక ప్రతి ఆదివారం శశికి తెరచాటులేదు కాపి స్వయంగా తెచ్చి యిచ్చేది ఇద్దరు స్నేహితులకి దాంతో కొత్త కూడా తీరిపోయింది శశికి మధు దగ్గిర రావు యింట్లో లేనప్పుడు మధు వచ్చినా ఋద్దన మాట్లాడేది వుంటే వున్నార ని లేకపోతే ఇంట్లో లేర నీ చెప్పేది రావు వొచ్చేదాకా మధు కూర్చున్నా శశి కొంచెం సేపు మాట్లాడుతూ కూర్చునేది ఇక మధు ఆమెకు వదిన వరస పెట్టేశాడు

మధుకి ఆ యింట్లో అతి స్వేచ్ఛ మహలక్ష్మమ్మ గార్ని అమ్మా' అని పిలవడం అలవాటైపోయింది ఆ యింట్లో వున్న చనువు ఇంకెక్కడా లేదు మధుకి మధులేనప్పుడు అమ్మతో కూడా మాట్లాడుతూ కూర్చునేవాడు వంటింట్లో ఆమె ఎమన్నా చేస్తే మధుభాగం మధుకి వుంచిపెట్టేది కాని మధు కూడా వో యింటివాడు కాలేదన్న కించె మాత్రం వుండేది అమ్మకి ఇప్పుడే తొందరేమిటి' అనేవాడు మధు అది కాదు నాయనా' బెండకాయ ముదిరినా బ్రహ్మచారి ముదిరినా పనికి రారు అన్నది అమ్మ చూద్దాంలే అన్నాడు మధు రావు ఇంకా రాలేదని మధు వెళ్ళిపోయాడు

3

మధు యిలా వెళ్ళాడో లేదో రావు యింట్లో ప్రవేశించాడు మొహం అదోలా వుంది రాగానే శశిని పలకరించలేదు చరచరా వెళ్ళి టవల్ తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళిపోయాడు మందహాసంతో ఆహ్వానిస్తున్న శశి అలాగే నిలబడిపోయింది భర్త స్నానంచేసి వొచ్చే లోపల భోజనానికి అన్నీ సద్దం చేసింది

అమ్మే వొడ్డిస్తుంది రోజూ అలాగే ఈ రోజు కూడా వొడ్డిస్తోంది రావు స్నానంచేసి వొచ్చి గబగబా రెండు మెతుకులు తిని వెళ్ళిపోయాడు శశి అలాగే గుమ్మంపట్టుకు నుంచుంది ఆయనగారి ప్రవర్తన ఎవిటో అర్ధంకాలేదు గదిలోకి వెళ్ళి పాన్‌కట్టి పళ్ళెంలో పెట్టింది రావు ఎందుకో ఆ రోజు తాంబూల చర్వణానికి వుత్సాహం చూపలేదు వెళ్ళి మాట్లాడకుండా పడుకున్నాడు శశి వంటింట్లోకి వెళ్ళింది

ఎమిటే అలా వున్నాడు అబ్బాయి? అంది అత్తయ్య

ఎమో అలా వున్నారు అన్నది కోడలు

ఎమి అనుకోలేదు కద ఇద్దరూ?

నేనేమి అనలేదు

వాడేమన్నా అన్నాడా?

వారూ ఎమి అనలేదు

మరి?

ఎమో'

సరె భోంచెయ్యి నువ్వు

శశికూడా సయించనట్లే రెండు మెతుకులు తిని వెళ్ళిపోయింది

4

రాత్రి యెలాగో గడిచింది రావు శశితో యేమన్నాడో వాళ్ళిద్దరికి తప్ప మూడో ప్రాణికి తెలీదు శశి తన చీరెలు రవికలు కొన్ని లెదరు సూటుకేసులో సర్దుకుంది కిందికివెళ్ళి స్నానం చేసి అత్తగారిచ్చిన కాపి తాగి మేడమిదికి వొచ్చేసింది టాయిలెట్టయి ప్రయాణానికి సిద్ధమయింది అత్తయ్యతో చెప్పి రావడానికి కిందికి వెళ్ళింది

రావు కాపి అయిం తర్వాత అలాగే పేపరు తిప్పుతూ కూర్చున్నాడు పేపర్లో విశేషాలేవిటి అంటే ఇప్పుడు చెప్పలేడు ఏదో ఆలోచనతో సతమతమవుతున్నాడు ప్రయాణమంటే ఎందుకు అంటుందేమో శశి అనుకున్నాడు కాని ఆమె అలా అనలేదు అలాగే అంది ఎందుకు అనలేదు మీ వాళ్ళింటికి అన్నాడు రావే ఇప్పుడెందుకు? అని కూడా అడగలేదు శశి సిద్ధమై కూర్చుంది రావు కేమి పాలుపోవడంలేదు అన్నాడే కాని శశిలేకుండా తనకి పొద్దు పోతుందా ఆ యింట్లో అంత త్వరగా ఆకోపం ఎందుకొచ్చిందో అతనికే తెలీదు ప్రయాణం ఆపుచేద్దామనుకున్నాడు మళ్ళీ – కాని ఒక నిర్ణయానికి వొచ్చిం తర్వాత మళ్ళీదాన్ని ఆపుచేస్తే అభిమానం దెబ్బతింటుంది అది రావుకి యిష్టంలేదు తను ఆ యింటికి అధికారి తనమాట నెగ్గవలసిందే

శశి కిందికి వెళ్ళి మా వాళ్ళింటికి వెళ్తున్నా అంది అత్తయ్యతో

అత్తయ్య ఆశ్చర్యానికి అంతులేదు వున్నచోటే నిలబడిపోయింది ఇప్పుడెక్కడికి? అబ్బాయి వెళ్ళమన్నాడా? అని అడిగింది వారే వెళ్ళమన్నారు అంది శశి కారణమేమిటో శశిని మాత్రం అడగలేదు అత్తయ్య అమ్మ మేడమిదికి వెళ్ళి అబ్బాయ్' అంది రావు గతుక్కుమన్నాడు అమ్మ యిప్పుడు వస్తుందనుకో లేదు కాని వొచ్చేసింది శశిని ఇప్పుడెందుకురా పుట్టింటికి పంపడం? వాళ్ళేమనుకుంటారు? అంది లేదమ్మా అందర్నీ చూడాలని వున్నదంటోంది వెళ్ళనీ అన్నాడు రావు అమ్మ అబ్బాయిని యింకా తరచి అడిగినా సరైన జవాబు వచ్చేట్టు లేదు అమ్మ

మాట్లాడకుండా కిందికి వెళ్లిపోయింది

రావు ట్యాక్సీ తీసుకొచ్చి శశిని ఎక్కించాడు తనూ యెక్కాడు స్టేషనుకు చేరి టిక్కెట్టు కొన్నాడో లేదో రైలు ప్లాటుఫారం మీదికి వొచ్చేసింది శశిని లేడీస్ కంపార్టుమెంటులో కూర్చోపెట్టాడు మిరు ఎక్కడ కూర్చుంటారు? అంది శశి నేను రావడంలేదు నీవు ఫలానా రైల్లో వొస్తున్నావని మీనాన్నగారికి టెలిగ్రాం యిచ్చాను వొచ్చి దింపుకుంటారు నిన్ను అన్నాడు రావు శశి గుండెల్లో యేదో చెరువు కట్ట తెగినట్టయింది రెండు చుక్కలు కొలుకుల్లో మెరిశాయి సరే అని వూరుకుంది రైలు కదిలింది రావు ప్లాటుఫారంమిదే మిగిలిపోయాడు

★ ★ ★

రావు యింటికి తిరిగి వొచ్చినా మనస్సు శశితోనే రైలెక్కింది మాట్లాడకుండా మేడమిదికి వెళ్లిపడుకున్నాడు అమ్మకు ఇదంతా యేదో అయోమయంగా వుంది పోయిన వాళ్ళుపోగా యీ నలుసు వొక్కడూ మిగిలాడు ఏమంటే వాడి మనస్సు కలుక్కుమంటుందో అన్న బయంతో ప్రవర్తించేది అమ్మ వొచ్చినప్పుడే వొడ్డించేది చెప్తేనే వినేది తనేమన్నా అడిగినా ఇచ్చిన సమాధానంతోనే సంతృప్తి చెందేది – బొజనం టైము కూడా మించిపోయింది వెళ్లిఎలవాలని నిశ్చయించుకుంది వెళ్లి మెల్లిగా అబ్బాయి వడ్డించనా? అంది ఉ అన్నాడు గబగబా వెళ్లి వడ్డించి నిరిక్షిస్తోంది రావు లేచి వెళ్లి రెండు మెతుకులు తింటూ తక్కింది ఇటూ అటూ తోసేస్తున్నాడు అమ్మ వడ్డిస్తోందే కాని అబ్బాయిని వెయ్యికళ్లతో కనిపెడ్తోంది చివరి అయిటం పెరుగులోకి వొచ్చాడు

అబ్బాయి నాతో చెప్పు నాయినా పెద్ద ముండను యింకా బతికే వున్నానుగా అంది అమ్మ అమ్మ అలా ఎప్పుడూ అనలేదు రావుకి కొంచెం కష్టంవేసింది అమ్మా ఎమిలేదు అనవసరంగా నువ్వెందుకు కష్టపడతావు అన్నాడు రావు మరి యెమిటిదంతా? నన్ను చంపుకున్నట్టే చెప్పవూ? అంది అమ్మ అమ్మను కష్టపెట్టడం రావుకి యిష్టంలేదు

ఏమి లేదమ్మా ఈ శశి అంత విచ్చల విడిగా వుండడం

నాకు యెట్లాగో వుంటుంది అన్నాడు అమ్మకేమి అర్థంకాలేదు అబ్బాయి శశి విచ్చల విడిగా తిరగడమేమిటి! సంవత్సరంనుంచీ చూస్తున్నాను ఇల్లు కూడా దాటి యెరగదే

అందుకు యిల్లు దాటాలా?

మరి యింట్లో నేనున్నానుగా? దాని ప్రవర్తన్లో నాకేమి లోపం కనపళ్లేదు

నాకు కనపడింది మదు యెంతైనా పరాయివాడు

పరాయివాడి యెదుట అంత స్వేచ్ఛ పనికి రాదు

రావు బొజనం పూర్తిచేసి వెండి కంచంలో చేయి కడుక్కొని మేడమిదికి వెళ్లిపోయాడు

అమ్మ లోలోపల నవ్వుకుంది శశి లోకంపోకడ తెలియని ఎల్ల అన్నమాట నిజమే కాని అంత ప్రవర్తన యెరగని పిల్లమాత్రం కాదు మదుకి తప్పు అంటగట్టటం ముత్యానికి మసి పూయడమే మదు స్వబావం అమ్మకు అంతుబట్టినట్టు రావుకి అవగాహన కాలేదు

మదు వొచ్చి కూడా చాలా రోజులైంది ఎప్పుడో వూడిపడతాడనుకుంటూనే వుంది అమ్మ ఆ రోజు ఆదివారం కూడాను అంతలోనే ప్రత్యక్షమయ్యాడు మదు అమ్మ వొక్కమారు చూసి వూరుకుంది మదుకి అదోలా అనిపించింది ఇవాళ అమ్మ ఆప్యాయంగా పలకరించకపోవటం వింతగా తోచింది మదుకి అమ్మా! వొంట్లో బాగాలేదా? అన్నాడు

బాగానే ఉంది కూర్చో నాయనా అన్నది అమ్మ పీట ముందుకు తోస్తూ మదు కూర్చున్నాడు అమ్మ మనసు ఎందుకో కష్టపడుతోందని గ్రహించాడు వడ్డిస్తావా అమ్మా? అన్నాడు అమ్మ కళ్లల్లో కన్నీరు గిర్రున తిరిగింది కళ్ళు తుడుచుకుని వొడ్డించింది మదు చూడ లేదనుకుంది గాని చూడనే చూశాడు

వొదిన మేడమిద ఉందా? అన్నాడు

లేదు పొద్దున బండికి పుట్టింటికి వెళ్లింది అన్నది అమ్మ

వాడు కూడానా?

మేడ మిద వున్నాడు

ఒక్కర్తే వెళ్లిందా?

అవును

మదుకి తలా తోకా అందలేదు అమ్మా! నువ్వేదో బాదపడుతున్నావ్ మనస్సులో నువు చెప్పకపోతే ముద్ద యెత్తను అన్నాడు మదు

ఎమిలేదు నాయనా ఇంత ఆప్యాయంగా అడిగి బొంచేసేవాడు దొరకడం నా అదృష్టం కదా అని సంతోషిస్తున్నాను అంది అమ్మ

నువు దాచి పెడుతున్నావు అయితే లేచిపోతా

అలాగే చెప్తా బొంచెయి

అమ్మను సంతోష పెట్టడానికే గాని ఆకలివేసి రాలేదు బొజనానికి మదు గబగబా రెండు మెతుకులు తిని అయింది ఇక చెప్పు అన్నాడు

ఎమిలేదు శశి ఎదో కాస్త స్వేచ్ఛగా తిరుగుతోందిట అబ్బాయికి ఎందుకో కోపం వచ్చినట్టుంది - అందరి మిద అంది అమ్మ


ఎపల్లింటో వాళ్ళు స్వేచ్ఛగా వుండడం తప్పా? వీడు క్రాకు ఒక్కొక్కప్పుడు ఇలాగే బిహేవు చేస్తాడు అందరి మిద అంటే నా మిద కూడానా? అన్నాడు మదు

అమ్మ మాట్లాడలేదు తన మిద కూడా కోపం వచ్చిందని గ్రహించడానికి ఎక్కువకాలం పట్టలేదు మదుకి ఇంట్లో వాళ్ల నుంచి తనను వెలి వేస్తున్నట్టు స్పష్టమయిపోయింది ఆ యింట్లో తాను అంత చనువు తీసుకోకూడదేమో అనిపించింది

అమ్మా! అంతా అర్థమయిపోయింది మేడమిద వున్నాడుగా చెప్పి వెళ్లిపోతాను అని చరచరా మేడమిదికి వెళ్లాడు

రావు పరుపు మిద పడుకుని ఏదో చదువుతున్నట్టు నటిస్తున్నాడు

ఒరే రావ్! అన్నాడు మదు



రావు ఒక్కమారు మదు వేపు చూశాడు మళ్ళీ పుస్తకం వేపు దృష్టి మళ్ళించాడు మదుకి ఆవేశం ఆగడంలేదు మళ్ళీ అన్నాడు

బ్రదర్ బాల్యం నుంచి స్నేహితులమయినా అమ్మ నన్ను అర్థం చేసుకున్నట్లుగా నీవు నన్ను అర్థం చేసుకోలేకపోయావు అమ్మ అంతా చెప్పేసింది ఆమెకు నా మీద వున్న వాత్సల్యం అలాంటిది ఈ యింట్లో నేను అంత చనువుగా వుండటం నీ అనుమానానికి హేతువయిందని గ్రహిస్తున్నాను నీ సంకుచిత హృదయం నన్ను ఎంతగా అర్థం చేసుకోలేక పోయిందో వొదిన్ని కూడా అంతగానే అర్థం చేసుకోలేకపోయింది మనుష్యుల్ని తిన్నగా అర్థం చేసుకోవడం నేర్చుకో నేను మీ యింటికి రావడం యిదే ఆఖరుసారి వెళుతున్నాను

అని మెట్లు దిగుతున్నాడు మదు మదూ అన్నాడు రావు

మదు వెనక్కి కూడా తిరిగి చూడకుండా వెళ్ళిపోతున్నాడు మదూ అని పిలిచింది అమ్మ

మదు ఆమె వేపు ఒకమారు చూసి బయటికి వెళ్ళిపోయాడు

అమ్మ ఆవేదనతో అశ్రుకణాలు రాల్చింది

★ ★ ★ ★ ★

శశి ఇంత తొందరగా వొంటరిగా రైల్లో రావడం శశి నాన్నగారికి అర్థం కాలేదు అయినా టిలిగ్రాం రాగానే

లోకం పోకడ

ఆ బండికి స్టేషన్‌కు వెళ్ళి శశిని దింపుకుని ఇంటికి తీసుకువొచ్చారు శశి అమ్మకు చెల్లాయిలకు కూడా ఆశ్చర్యం కళ్ళల్లోనే కనిపిస్తున్నా శశి నిండు కుండగా పైకి ఏమి తొణకలేదు

అందర్ని చూద్దామనుకున్నాను వారికి సెలవులేదు

దగ్గరే కదా అని పగలే కదా అని వొకమారు ధైర్యంగా వస్తే యిక ఎప్పుడు వచ్చినా ఇబ్బంది వుండదని వొచ్చేశాను అని సర్దేసింది శశి శశి వొచ్చిందనగానే ఇరుగు పొరుగువాళ్ళు కూడా వొచ్చి వో మారు పలకరించి పోయినా కనుబొమలు పైకి నెట్టి మాట్లాడారు వొంటరిగా రావడమెందుకో! అని వారి దృష్టిలో ద్యోతకమవుతూనే వుంది

శశి వచ్చినప్పటి నుంచి ఇంట్లో అందరికి సంతోషంగానే కాలం గడిచిపోతోంది కాని వారి దగ్గర నుంచి వొక వుత్తరం కూడా రాలేదు నాన్నగారితో చెప్పాలంటే యేమని చెప్పడం? శశి సందిగ్ధంలో పడిపోయింది ఇంతలో గేటు దగ్గర ఆడుకుంటూన్న చిన్న చెల్లాయి అక్కకి ఉత్తరం అక్కకి ఉత్తరం' అంటూ వో కవరు పట్టుకు పరుగెత్తుకు వచ్చి అది అక్క మీద విసిరేసి పారిపోయింది బెడ్‌రూంలోకి పోయి కవరు చించి వుత్తరం పైకి తీసింది గుండెలు కొట్టుకుంటున్నాయి చదువుతూన్నకొద్దీ ఆశ్చర్యం వేసింది!

శశీ! నెల్లాళ్ళు దాటినా నీ దగ్గర నుంచి ఉత్తరమేమి రాలేదు ఈ ఎడబాటుతో పిచ్చెత్తినట్లుగా వుంది అందువల్ల నేనే రాస్తున్నాను కూలేగా కూర్చుని ఆలోచించుకున్న తర్వాత నాదే పొరపాటు అని గ్రహించాను నీ సహనాన్ని అబినందిస్తున్నాను ఇలాంటి శశిని వొదిలి వుండలేకపోతున్నాను ఈ ఉత్తరం అందగానే అర్జంటుగా ఏ రైలు వుంటే ఆ రైలుకు ఇక్కడికి చేరాలి నువ్వు నేనూ మదూ స్టేషనుకు వొస్తున్నాం వొదిన చెప్పకుండా వెళ్ళిపోయిందని మదుగాడు చాలా అల్లరి చెస్తున్నాడు ఇవీ సంతులు"

శశికి అప్రయత్నంగానే రెండు కన్నీటి చుక్కలు రాలాయి

ఇంతలో ఏమిటే వుత్తరం వొచ్చిందటా ఎక్కణ్ణుంచి అంటూ శశి అమ్మ వొచ్చింది

వారి దగ్గర్నుంచే అంతా కులాసాగానే వున్నారుట రేపు పొద్దున బండికే నే వెళుతున్నాను అంది శశి

రేపు పొద్దునే!

రేపు పొద్దునే

పాపశమనీ "యమునోత్రి"

హిమాలయాల్లో యమునానది పుట్టిన తీర్థస్థానాన్ని యమునోత్రి అంటారు 4421 మి ఎత్తుగల కళింద పర్వతమున యమునా దేవి మందిరం నిర్మించ బడింది ఇది హనుమాన్ గంగ టాన్స్ నదుల సంగమ క్షేత్రం కూడ అక్షయ తదియనాడు తెరిచిన మందిరము తిరిగి దీపావళి నాడు మూస్తారు మే నుండి అక్టోబరు వరకు ప్రతిరోజు వేలాది యాత్రికులు వస్తుంటారు ఈ పుణ్యక్షేత్రం హరిద్వార్‌కు 246 కి మి దూరంలో ఉంది

స్థల పురాణం

కొన్ని యుగాల పూర్వం అసితుడు అనే మహర్షి యిక్కడ తపస్సు చేసుకుంటూ ప్రతి రోజు గంగ యమున నదులలో స్నానం చేసేవాడు వృద్ధాప్యం పైబడగా మహర్షి గంగోత్రి క వెళ్ళి స్నాన మాచరింపలేక పోయాడు మహర్షి సౌలభ్యార్థం యమునోత్రి శిలల మధ్యగా గంగోదకం పొర్లిందని స్థలపురాణ కథనం

దర్శనీయ స్థలాలు

మంచుతిన్నెల మధ్య రక్తము గడ్డ కట్టే చలిలో మసలే నీటిప్రవాహాలు యాత్రికులకు ఆహ్లాదంతో పాటు ఆనందాన్ని కలుగ చేస్తాయి వీనిలో సూర్యకుండ్ ప్రశస్తమైనది బియ్యము బంగాళా దుంపలు బట్టలో మూటగాకట్టి కొన్ని క్షణాలు సూర్యకుండ్‌లో ముంచి తీస్తే చక్కగ ఉడికిపోతాయి దానిని యాత్రికులు ప్రసాదంగ తెచ్చుకుంటారు కుండ్ ప్రక్కనగల దివ్యశిల ను అర్చించిన తర్వాత మందిరంలో పూజలందజేస్తారు

పురాణ ప్రాశస్త్యం

యమున సూర్యుని కొమరిత సూర్యనాడిగా యోగుల బావన రాదాకృష్ణుల దివ్యలీలలకు కేంద్ర



టిహరి నుండి నయనానందకర
హిమగిరి దృశ్యం

భూమిగా బాగవత ప్రశంస కళింద పర్వతములలో పుట్టినది కనుక కాళిందిగా ఖ్యాతి గాంచింది కాళీయుడు బహుకాలంగ కటుంబముతో సహా అందులో ఉన్నందున నల్లగా నల్లత్రాచులాగ ఉందంటారు కళింద పర్వతము అతి వినీలము కనుక కాళిందికి కూడ ఆ రంగు వచ్చినది కృష్ణపరమాత్మ దివ్యదేహమునకు మరింత నైగ నిగ్యమును కలిగించుటకై నీలివర్ణమును కూడబెట్టుకున్నదని కవిబావన

సూర్యుని బార్య చాయాదేవి నలుపుకు ప్రతీక కావున యమున యముడు– ఉభయులు నల్లనివారుగ ప్రస్తుతింపబడుచున్నారు

యమునా పాపశమనీ
యథా గంగేవ పావనీ
అని ఆర్యవాక్కు


మార్గంలో

ఋషికేశ్ నుండి 16 కి మి దూరంలో నరేంద్రనగర్ వస్తుంది ఇక్కడ రాజమహలు చూడతగినది మరి 42 కి మి వెళితే చంబా ఆ తర్వాత 17 కి మి ప్రయాణించాక దాబాతా పట్టణాలు వస్తాయి మరి 4 కి మి వెళితే టిహరి వస్తుంది ఇక్కడ బిలాంగన నది బాగిరథితో కలుస్తుంది దేవప్రయాగ ఉత్తరకాశీ శ్రీనగర్ తిల్వారా నగరాలకు యిది కూడలి వాహనాలకు పెట్రోలు కూడ యిక్కడే పట్టించుకుంటారు ఇక్కడనుండే హిమాలయ మనోహరశోభ సాక్షాత్కరిస్తుంది ఆపై మార్గంలో దరసు బ్రహ్మకమల్ బర్కోట్ సయానాచట్టి హనుమాన్‌చట్టి జానకిబాయిచట్టి ప్రదేశాలు చూడవచ్చును హనుమాన్‌చట్టి వరకు బస్సు వెళుతుంది ఆ తర్వాత 7 కి మి నడిచి జానకిబాయిచట్టి చేరి కొంత విశ్రాంతి తర్వాత 6 కి మి నిటారు పర్వతారోహణ తర్వాత యమునోత్రి చేరతారు అక్కడ అటవీశాఖవారి విశ్రాంతి గృహము లేక యితర దర్మశాలలలో విశ్రమించ వచ్చును


నీలాకాశం క్రింద పచ్చని దేవదారు వక్షాలు నల్లని శిఖరాలపై మనోహరమైన దవళకిరీటాలు లోయలలో పరుచుకున్న వివిధ పుష్పజాతుల ఘుమఘుమలు సరితల స్వచ్ఛంద ప్రవాహాల కలకల కమనీయ నాదములు యాత్రికుల నడుస్తున్న శ్రమను తగ్గించి అత్యంత ఆనందాన్ని కలుగ చేస్తాయి

వ్యాసం ఫొటోలు
—కెప్టెన్ షేక్ మౌలాలీ

యమునోత్రి మందిరము



తెల్లని మంచులో పచ్చని దేవదారులు



వ్యక్తిగతం



ప్రొఫెసర్ యుటాకా ఇవమోటో జపాన్‌కి చెందిన సంస్కృత పండితులు ఈయన తమ చిన్నతనంలోనే తండ్రినించి వారసత్వంగా వచ్చే బౌద్ధ భిక్షువు సంప్రదాయాన్ని తిరస్కరించారు అయినా వేదాధ్యయనం కోసం సంస్కృతం నేర్చుకున్నారు సంస్కృతం అధ్యయనం చేయడంవల్లనే తమ జీవితానికి సార్థకత లభించిందని ఈయన అంటున్నారు వేదాంత సారాన్ని వివరిస్తూ 15 ఏళ్ళ పాటు ఈయన చేసిన కృషి అంతా రెండవ ప్రపంచ యుద్ధంలో కాలి బూడిదైపోయింది మిగిలిన ఆయన వేదాంతాన్ని అంతటితో వదలి పెట్టి సంస్కృత భాషలోని అద్భుతాలని వెలికి తీయడానికి నిశ్చయించుకున్నారు వాత్స్యాయన కామ సూత్రాలని అనువదించి ఆ డబ్బుతో అనేక సంస్కృత గ్రంథాలు కొన్నారు ప్రస్తుతం ఈయన వాల్మీకి రామాయణాన్ని సులభ గ్రాహ్యంగా ఉండే జపాన్ భాషలోకి అనువదిస్తున్నారు 7 సంపుటాల ఈ గ్రంథంలో బాలకాండ అయోధ్య కాండలు ఇంతకుముందే వెలువడినాయి అరణ్య కాండని ప్రస్తుతం రాస్తున్నారు అందుకు కావలసిన అంశాలని సేకరించడానికి ఈయన భారతదేశం వచ్చారు ఇప్పటి వరకూ ఈయన ఉపనిషత్తులు కథాసరిత్సాగరం శూద్రకుని మృచ్ఛ కటికంతో సహా 16 గ్రంథాలని అనువదించారు బౌద్ధ మతానికి సంబంధించిన విషయాలపై 20 పుస్తకాలు రచించారు హిందూమతం అన్నది ఒక మతం కాదని భారతీయ జీవనానికి పద్ధతులకి ఆచార వ్యవహారాలకి అది చిహ్నం అని ఈయన అంటారు

రామాయణం జపాన్ భాషలో అనువదింప బడటం ఇదే మొదటిసారి ఆసియా అంతా అది విస్తరించి ఉన్నా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా ఉన్నదని పాత్రలలో కూడా తేడాలు కనిపిస్తాయని ఆయన అన్నారు జపాన్‌లో చాలామందికి రామాయణం పేరు తెలుసుకాని అందులో విషయం తెలియదని ఇప్పుడు తమ అనువాదం ఆ లోటుని భర్తీ చేస్తుందని అన్నారాయన తమకి సంస్కృతం పై తప్ప మతంపై విశ్వాసం లేదని ఆ భాషలో ఉత్తమ సంస్కృతి ఉన్నతమైన ఆధ్యాత్మిక విలువలు ఉన్నాయని అంటారాయన ప్రొ యుటాకా ఇవమోటో (75) టోక్యోలోని సోటో విశ్వవిద్యాలయంలో సంస్కృతం భారత- ఆసియా సంస్కృతి ఆచార్యులుగాపని చేస్తున్నారు □

వారఫలం

24-1-1986 శుక్రవారం మొదలు 30-1-1986 గురువారం వరకు

★ **మేషం** మీకు గ్రహానుకూలత గలవారం అధిక విద్యార్జనకు పాటుపడేవారికి ఆదాయానికి యత్నించేవారికి వ్యాపారాన మేలు పొందదలచిన వారికి నూతనంగా జారీ వ్యాపారం ఆరంభించాలనుకొనే వారికి బాగా అనుకూల సమయం స్త్రీలకు సుఖశాంతులు కుటుంబానందానికి యోగ్యకాలం

★ **వృషభం** మీతో మంచితనంగా ఉంటూ ఏదో అపకారం తలపెట్టే వారున్నారు కొందరకు స్త్రీ మూలకంగా ఇబ్బందులు రాగల సమయం యధాప్రకారం జరిగే వ్యాపారాన్ని మార్పులు చేర్పులతో సాగించాలని కొందరి యత్నం అభిప్రాయం మంచిదే? జరగాలిగా! స్త్రీలకు సాహితీపరంగా ఉత్తమ ఫలితాలుంటాయి

★ **మిధునం** నూతన సంస్థయందు ఉద్యోగయత్నం సానుకూలం కాగలదు ఆటపాటల్లో కొందరకు ప్రసిద్ధి ఏర్పడగల అవకాశమున్నది చాలామందికి ప్రయాణ సూచన గలవారం చిక్కులు నివృత్తి అయ్యే సమయం బాగా ఓర్పు వహించి కృషి చేయాలి స్త్రీలకు ఉత్సాహ జనకమైన వారం ఉద్యోగంలో పేరు పెంపులు వృద్ధి కాగలవు

★ **కర్కాటకం** దూరపు ప్రయాణాలు సుకరంగా నెరవేరుతాయి అధికారులవలన మేలు చేకూరుట నిశ్చయం మీరు సేకరించియున్న సరకునకు అధిక వెల సంక్రమించుటతో బాగా గడింపగలుగుతారు అధికారుల మూలంగా ఆదరణ లభ్యమయ్యేవారం స్త్రీలకు కుటుంబమందు శుభ ప్రస్తావన లుండటంతో హడావిడి అధికం కావటం వారఫలం

★ **సింహం** కృతియందు పెంపు చేకూరుతుంది కొందరకు రాజకీయంగా అనుకూలకాలం శని గ్రహం అనుకూలుడు కానందున చాలమంది ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడవలె గ్రహశాంతి అవసరం స్త్రీలకు కొందరకు హటాత్తుగా ఆరోగ్య భంగం అయినవారితో మాట పట్టింపులు

★ **కన్య** నూత్న విధాన కొందరకు ఆదాయం ఏర్పడనున్నది ఉన్నతస్థితి నందుకొనుటకు కొందరు గావించే యత్నాలు ఫలదాయకాలు మీకు రావలసిన డబ్బు వారాంతానికి అంది పుచ్చుకొన్నట్లు అందటం అవసరాలు తీరటం గ్రహింప గలుగుతారు స్త్రీలకు దూరబారాలకు ప్రయాణించు అవకాశాలు కొందరకు శుభ ప్రస్తావనలు కొందరి విషయంలో చెప్పదగిన అంశాలు

★ **తుల** ఏమో అనుకొంటారు ఎన్నెన్ని విధాలనో యోచిస్తారు ధనం గడించాలని ఎన్నో ఎత్తులు వేస్తారు ఏవి ఫలిస్తాయో ఏవి రావో మీరే ఊహించలేకపోతారు రాజకీయాలందు ఎక్కువ ఆశలు పెట్టుకొనుట క్షేమకరంగాదు స్త్రీలకు విలువగల వస్తువాహనాలు సమకూర్చుకోవటంతో ముఖ్యులతో సంభాషించుటతో వారం గడిచిపోతుంది

★ **వృశ్చికం** ప్రజారంగంలో కొందరకు ప్రసిద్ధి ఏర్పడుతుంది కొందరకు వ్యాపారంలో అనుకూలత సిద్ధిస్తుంది వృత్తియందు క్రితం కొన్ని వారాలకన్నా స్వల్పంగా మెరుగు కనిపించటం గ్రహించగలుగుతారు స్త్రీలకు వస్తుసేకరణకు అవకాశం లాలాదేవిలందు సుముఖత స్వల్పంగా ఆదాయం ఏర్పడగల సమయం

★ **ధనుస్సు** చాలా మందికి ఆరోగ్యరీత్యా హెచ్చరిక రాశికి వ్యయమందు స్థితములైన గ్రహాలవలన చాల విధాల ఇబ్బందులు ఏర్పడవచ్చు కోరి కోరి కష్టాలు తెచ్చుకోవట శ్రేయంగాదు చిరకాలంగా స్నేహంగా ఉ మిత్రులు మాట పట్టింపుతో దూరమవుతారు స్త్రీలకు ఎంతో కాలంగా వెన్నాడుతున్న చిక్కులు క్రమంగా విడిపోవటం గమనించగలుగుతారు

★ **మకరం** ఆదాయమున్నది హితుల సంపర్కం ఏర్పడనున్నది ఉద్యోగరీత్యా మీరు గావించిన యత్నాలు సుకరంగా నున్నవి మంచి ఫలితాలను అందుకోగలరు వ్యవహారం ఏదయినా మిగిలి ఉంటే ఈ వారం సానుకూలం కాగలదు స్త్రీలకు అవసరాలకు డబ్బు అందటం గమనించ గలుగుతారు వస్త్రలాభం కూడ చేకూరుతుంది

★ **కుంభం** ఇటీవల దూరమయినవారు యింటికి రానున్నారు తలవని తలంపుగా శుభ ప్రస్తావనలుంటాయి వీలైనంత వరకు ప్రయాణం చేయకుండటం మంచిది లేదా తగ్గించటం మంచిది ఈ వారమంతా నోత్ర పారకుల తాకిడి ఉంటుంది గమనించి మెలగండి స్త్రీలకు కొందరకు ఉద్యోగరీత్యా ప్రమోషన్ ఆశించవచ్చు

★ **మీనం** నలుగురిలో మాటకు అధిక ఆదరణ ఏర్పడుతుంది చాలమందికి రాజకీయంగా మేలైనవారం ఆరోగ్యలోపం కొందరపట్ల తీవ్రరూపం దాల్చనున్నది ఆస్తి సంబంధమైన చర్చలకు దారితీయగల వారం మిశ్రమ వారఫలాన్ని అనుభవించనున్నారు స్త్రీలకు స్థిరచరాస్తులనుగూర్చిన చర్చలుంటాయి ధనలోపం ఉండనే ఉన్నదిగదా!

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ప్రశ్నావళి



\- కె.రామలక్ష్మి

జి వి భద్రాచలం

★ ప్రశ్నావళి శీర్షిక నేను చదువుతాను మీరు చెప్పే జవాబులు చాలా బాగుంటాయి కొన్ని జీవిత సమస్యలకు మంచి పరిష్కారం కూడా సూచిస్తున్నాయి నేను బి ఎ పాసై ఉద్యోగం చేస్తున్నాను అతను అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు మేం పెళ్లి చేసుకోవాలనుకున్నాం అతని తల్లి తండ్రుల అభ్యంతరం లేదు నా తల్లి తండ్రులు అంగీకరించరు నాకోసం ఎన్నేళ్లయినా వేచి వుంటానంటున్నాడు

● ఎం లాభం ? మీరు తేల్చుకోలేని స్థితిలో ఉన్నన్నాళ్లూ ఈ సమస్య పరిష్కారం కాదని తెలియడం లేదా? ముందు మీ తల్లితండ్రుల అభ్యంతరాలకి కారణాలు ఏమిటి? డబ్బా? అయితే మిమ్మల్ని మీరే రక్షించుకోవాలి కులం గోత్రం- ఎమైనా సరే- మీరు వారిని ఒప్పించడానికి ప్రయత్నించండి ఇక నువ్వు పెళ్లి చేసుకుని నీ దారి నువ్వు చూసుకుంటావుటే? అనే మాటలకి విలువ పోయింది ఆ మాటకి అర్థం - మాకెలాగ? అని ఆడపిల్ల సంపాదన మరిగిన తల్లి తండ్రులు సులభంగా దాన్ని ఒదులుకోలేరు ముందు సంబందాలు చూడరు తరవాత యింకేం సంబందాలొస్తాయి?అనేస్తారు ఎందరో అమాయకులైన ఉద్యోగినులి లాంటి కన్న వారి కంటికి తెలియని మోసానికి బలి అయిన వాళ్లు నాకు తెలుసు మీరుబయులూ కూర్చుని మీ వారితో చర్చించండి పరిష్కారం అదే దొరుకుతుంది

ఎ హెచ్ ఎన్ ఆర్ సత్తెనపల్లి

★ ఆరుద్రగారు డాక్టరేట్ బిరుదు అందుకొన్నారని మీరు బాదపడకండి మీరు మిసెస్ డాక్టర్

● బాదపడడంలేదు మిసెస్ డాక్టర్ అంటారని కాదు ప్రతి డాక్టరుకి ఓ కాంపౌండరు కావాలని!

★ అనేక సినీ శాఖలు ఒకేవ్యక్తి నిర్వహించడం వల్ల చిత్రములలో విలువలు కొంత తగ్గును కదా?

● లేకపోతే మహ వుంటాయని ఆశా! ఒక్కొక్క శాఖని నల్గురేసి మోసినా పలితం అంతే

★ ఆడపిల్లల తల్లి అనే నవల మీ కలం నుండి వెలువడి పాఠకుల మెప్పు పొందే అవకాశం వుంది ఎప్పుడో మీ?

● నేను ఆడపిల్లల తల్లిని కాదు ఎల్లల తల్లిని మద్య నిన్ను పాలో అవడమేమిటి అసహ్యంగ!!

కె కె ఎమ్ బెల్లంపల్లి

★ మీరిలా చెత్త ప్రశ్నలకు సమాదానమిస్తూ విలువైన కాలాన్ని వృదా చేయకపోతే సమాజంలో నలుగురికి పనికివచ్చే పనేదైనా చెయ్యవచ్చుగా?

● చెయ్యడం లేదని మీ నమ్మకమా?! మీకు చెత్త యింకొంకరికి విలువైనది కావచ్చేమోనన అనుమానం కూడా రాని బుర్ర ఎం ఒ కృష్ణమూర్తి?

కె కె కొప్పర్రు

★ మీ ప్రశ్నావళి అంటే నాకు చాలా యిష్టం పత్రికవస్తే ముందు చదువుతాను మగవాళ్లను దుయ్యబట్టడమే చాలా బాదగా ఉందండి

● నేను దుయ్యపడుతున్నానా? కాస్త నిజం చెప్పంటే!

ఎస్ వి వడ్లమూడి

★ మీలా పత్రికలో సమాదానాలివ్వాలంటే ఎంచెయ్యాలి?

● మీరేం చెయ్యక్కరలేదు పత్రికలవారే మిమ్మల్ని అడుగుతారు

★ పేపరు చదవనివాడు రాజకీయ నాయకుడైనట్లు సినిమాలు చూడని వాళ్లు పిల్మ్ సెన్సారు మెంబర్లు అవుతారనుకుంటా

● దానికేం బాగ్యం తెలుగు చదవనూ రాయనూ కొండొకచో మాట్లాడనూ రానివాళ్లు కూడా సభ్యులయ్యారు!

కె హెచ్ వేమూరు

★ మీరెంత వరకు చదువుకున్నారు?

● నేనేం చదువుకోలేదు

కె వి ఆర్ కె విజయవాడ

★ జీవితం అంటే?

● చక్కని చిత్రం వేయడం లెక్క చెయ్యడం కాదు! □

పరిపూర్ణ వ్యక్తిత్వాన్నిచ్చే బట్టలు



శ్రీ పాళాల వేంకటేశ్వరరాజు –

కళ కళకోసమా సంఘ శ్రేయస్సుకా అన్న ప్రశ్నకు శ్రీ పాళాల వేంకటేశ్వరరాజు సమాధానం నాకు చాల నచ్చింది ఈ విషయమై చాల వాదవివాదాలు జరిగాయి పలువురు కళాకారులు కళ కళకోసమే అనే అభిప్రాయ పడ్డారు పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవానికి ముందు కళ కళాకారుని భావాభివ్యక్తి కన్నా సమాజావసరాలకే వినియోగ పడింది కళాకారుడు తాను సభ్యుడుగా వున్న సంస్కృతికి సంబందించిన వివిద సంస్థల అవసరాలకోసం తన పద్ధతులను మలచుకోవలసి వచ్చింది అప్పుడు కళ సంఘానికి చెందిన సాంస్కృతిక సౌందర్య భావనల చెప్పు చేతలలో వుండవలసి వచ్చింది నేడు ప్రజాసామాన్యాన్ని ఆనందింప జేసే కళకు ఇతర కళకు కమర్షియల్ ఆర్ట్ అని కమ్యూనికేషన్ ఆర్ట్ అని వ్యత్యాసం వుంది గనుక కళాకారుడు తన భావవ్యక్తీకరణకు వైయక్తికంగా ప్రయత్నించ ఉన్నత స్థాయికి వెళ్ళ వచ్చు– అంటారు శ్రీపాళాల వేంకటేశ్వరరాజు– వి ఆర్ పాళాల మరి కళాకారుడు తన భావాలను



అమెరికాలోని సాన్ డయిగోస్టేట్ యూనివర్సిటీ ఆప్ కాలిఫోర్నియా ప్రొఫెసర్ శ్రీపాల్ లింగ్రెన్‌తో శ్రీ వి ఆర్ పాళాల

ప్రజలకు వ్యక్తీకరించదలచినప్పుడు తన ఆనందం ప్రజలకు కూడ పంచి పెట్టదలచు కొన్నప్పుడు దానిని అనుభవించడానికి కొన్ని మార్గాలు కూడా చూపాలి గదా లేకపోతే అతని ఉద్దేశం సఫలం కాదుకదా– అని ప్రశ్నించినందుకు శ్రీ పాళాల ఔనన్నట్లు తల ఊపారు కళాకారుని ఉద్దేశం సందేశం సహృదయులకు తెలియడానికి కొంత స్పష్టత అవసరమని అంగీకరించారు శ్రీపాళాల సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ పి ఆర్ రాజు కుమారుడు ఆశావిశ్వాసాలు పెనగొన్న ఉత్సాహంతో పొంగి పోతున్న పహలాపచ్చిస్ యువచిత్ర కారుడు ఇప్పుడు సామాన్యంగా తండ్రి వృత్తిని ఎవ్వరూ అనుసరించడం లేదు ఉపాధ్యాయుడు తన కుమారుడు ఏ డాక్టరో ఇంజనీరో కావాలని కోరుకుంటాడు అలా కాక శ్రీ పాళాల తండ్రి వృత్తినే అవలంబించారు హైదరాబాద్‌లోని జవాహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలో చిత్రకళలో ప్రదమ శ్రేణిలో పట్టభద్రుడైన శ్రీ పాళాల గ్రాఫిక్ కళలో ఎంతో కృషి చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు

హైదరాబాద్ నోట్‌బుక్

చిత్రకళా శాలలో రెండవ సంవత్సరం విద్యార్థిగా వున్నప్పుడే 1981లో రాష్ట్ర లలితకళా అకాడెమి అవార్డు పొందారు 1983లో నవరంగ్ చిత్రకళానికేతన్ (వెల్లటూరు) వారి ప్రదమ బహుమతిపొందారు పెక్కు జాతీయ కళా ప్రదర్శనాలలో ఈయన చిత్రాలు ప్రశంసలందుకున్నాయి శ్రీ పాళాల మంచి వ్యవస్థాపకులు హైదరాబాద్‌లోని ప్రకాశంనగర్‌లో ఆర్ట్సుడి సర్కిల్ అనే చిత్రకళా పాఠశాలను 1983లో స్థాపించి ఎందరికో చిత్రకళ నేర్పారు ఈ పాఠశాల విద్యార్థులు ఎన్నో అఖిల భారతస్థాయి చిత్ర కళా ప్రదర్శనలలో బహుమతులు పొందారు న్యూయార్క్ విశ్వవిద్యాలయం గ్రాపిక్ విభాగం డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కృష్ణారెడ్డి పర్య వేక్షణలో నిరుడు ఇండియన్ కౌన్సిల్ పర్ కల్చరల్ రిలేషన్స్ వారు బెంగుళూరులో ఏర్పాటు చేసిన గ్రాపిక్ వర్క్‌షాపులో శ్రీ పాళాల గ్రాపిక్ కళలో ప్రత్యేక శిక్షణ పొంది మెలకువలు తెలుసుకున్నారు ఈ వర్క్‌షాప్‌కు ఎన్నికయిన తెలుగు కళా కారుడు ఈయన ఒక్కరే మద్రాసులోని యు ఎస్ ఐ ఎస్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గ్రాపిక్ వర్క్‌షాపులో కాలిఫోర్నియాలోని సాన్‌డయిగొ స్టేట్‌యూనివర్శిటి ప్రొఫెసర్ పాల్ లింగ్రెన్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందారు పాళాల కళానైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర లలిత కళా అకాడెమి గ్రాపిక్ చిత్రకళలో రిసెర్చి గ్రాంటు ఇచ్చింది గ్రాపిక్ చిత్రకళలో ఈ గ్రాంటు పొందిన తొలి తెలుగు వారు శ్రీ పాళాల ఈయన ముందు ఇంకా డెబ్బై ఐదేళ్ళు బంగారుబాటగా పరచుకొనివున్నాయి ఈయన చిత్రకళలో తన జీవితం సార్థకం చేసుకొని తండ్రిని మించిన కొడుకవుతాడని విశ్వసిస్తున్నాను

వర్ధమాన నర్తకి కుమారి వేటూరి చందన –

నాట్యాచార్యులు శ్రీ వి ఎస్ రామమూర్తి నిర్వహిస్తున్న రామనాటక నికేతన్ విద్యార్థినులలో ఒక విద్యార్థిని కుమారి వేటూరి చందన ఈ నాటక నికేతన్ వివిధ ప్రాంతాలలో ప్రదర్శిస్తున్న వివిధ ప్రదర్శనలలో పాల్గొని కుమారి చందన ప్రశంసలు పొందింది వాడిలోని ఎ సి సి అయ్యప్ప సమాజంవారు ఏర్పాటు చేసిన అయ్యప్ప మండలి పూజాసందర్భంలో రామనాటక నికేతన్ గడచిన డిసెంబర్ 24న ప్రదర్శించిన వివిధ నృత్యాలలోను నృత్య నాటికలలోను కుమారి చందన వివిధపాత్రలు నిర్వహించి ప్రశంసలు బహుమతులు పొందింది, ఈ నికేతన్ వారు అయ్యప్ప చరిత్ర నృత్య నాటిక త్యాగరాజుల నౌకాచరిత్ర కూచిపూడి భరతనాట్యం మున్నగునవి ప్రదర్శించింది అయ్యప్ప నృత్య నాటికలో నికేతన్ విద్యార్థినులలో కుమారి ఉదీర్ణారావు అయ్యప్ప తండ్రి పండలరాజన్ పాత్రను కుమారి సోమాసూర్ అయ్యప్ప సాకుడు తల్లి పాత్రను కుమారి వేటూరి చందన మహిషి పాత్రను కుమారి అతిని కే రాయ్ అయ్యప్ప పాత్రను చక్కగా నిర్వహించారు ఊత్తుక్కాడు సుబ్బయ్య బాలకృష్ణునిపై రచించిన పదాన్ని కుమారి నీరజా సేన్ అభినయించింది పిదప కుమారి అతిని కే రాయ్ మహిషాసుర మర్దని నృత్యం చేసింది కుమారి వేటూరి చందన అదిగో అల్లదిగో అనే అన్నమాచార్య కీర్తనను అభినయించింది కుమారి ఉదీర్ణారాయ్ దశావతారపదాన్ని కుమారి రజతారావు ఒక పరి ఒకపరి పదాన్ని అభినయించారు నౌకా చరితలో అందరూ వగ గా



తిల్లానాలో ఒక భంగిమలో
కుమారి వేటూరి చందన

ఆయా పాత్రలు పోషించారు కుమారి మణులు చందన నీరజ రజత తిల్లానాలో క్లిష్టమైన కరణాలు అభినయించి అందరి మెప్పు పొందారు నికేతన్ విద్యార్థులు పసివారైనా పెద్దలకన్నా గొప్పగా కళ ప్రదర్శించారని ఎ సి సి జనరల్ మేనేజర్ శ్రీ రమణమూర్తి ప్రశంసించారు గురువు శ్రీ రామమూర్తిని విద్యార్థినులను సన్మానించారు

ఉపశ్రుతి .–

ఏం సార్ అంతహడావుడిగా తిరుగుతున్నారేం?– అనడిగాను అటూ ఇటూ పరుగులు తీస్తున్న ఒక సంస్థ అధికారిని ఆ! ఏముంది! ఆర్థిక సంవత్సరం అయిపోవచ్చింది డబ్బు చాల మిగిలింది ఖర్చు చూపాలి అందుకని ఏదో సెమినార్ పెట్టే ప్రయత్నంలో వున్నాం అదీ సంగతి– అన్నాడు ఆయన

–తిరుమల రామచంద్ర

అవీ-ఇవీ-అన్నీ

నవరంగ్ చిత్ర కళానికేతన్ పోటీలు

అఖిల భారత స్థాయిలో బాలలలోను యువతరంలోను ఉన్న సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు 1986 మార్చి నెలలో వెల్లటూరులో నవరంగ్ చిత్రకళా నికేతన్ ఆధ్వర్యంలో 16వ అఖిల భారత బాలల చిత్రకళ పోటీలు మరియు 13వ ఔత్సాహిక చిత్రకళా పోటలు నిర్వహించడానికి నిర్ణయించారు బహుమతి పొందిన విజేతలకు మార్చి నెలాఖరులోగా ప్రదర్శనకు ఆహ్వానముతో బాటు ఫలితములను గూడ తెలియజేస్తారు

బాలల చిత్ర కళా విభాగమునకు వివిధ రాష్ట్రములకు చెందిన ఆరు నుండి 15 సంవత్సరముల లోపు బాలబాలికలు తాము స్వయంగా వేసిన వివిధ చిత్రములను పంపవచ్చును

అఖిల భారత స్థాయిలో ఉత్తమ చిత్రానికి ఒక స్వర్ణ పతకము రాష్ట్రముల వారిగా ఉత్తమ చిత్రాలకు రజిత పతకములు వయసుల వారిగా 10 ప్రథమ 10 ద్వితీయ 10 తృతీయ నగదు బహుమతులు మరియు అనేక ప్రత్యేక బహుమతులు ప్రశంసా పత్రములు ఇవ్వబడతాయి

ఔత్సాహిక చిత్రకళా విభాగమునకు 16 సం ల నుండి 34 సం లు దాటని యువ చిత్రకారులు తాము స్వయంగావేసిన వివిధ వర్ణ చిత్రములను పంపవచ్చును ఇందులో ఉత్తమ చిత్రాలను వేసినవారికి ఒక స్వర్ణ పతకము 10 ప్రథమ బహుమతులు (ఒక్కొక్కటి రు 50 లు) 10 ద్వితీయ బహుమతులు (ఒక్కొక్కటి రు 40 లు) 10 తృతీయ బహుమతులు (ఒక్కొక్కటి రు 30 లు) ప్రత్యేక రజిత పతకములు మరియు ప్రత్యేక కన్సొలేషన్ బహుమతులు బహూకరింపబడును పై రెండు విభాగములతో బాటుగా నికేతన్‌వారు 7వ ప్రాంతీయ ప్రౌఢ చిత్ర కళా ప్రదర్శనను కూడా నిర్వహిస్తారు దినిలో 35 సం లు దాటిన కళాకారులు తమ చిత్రాలను పంపవచ్చును

ఉత్తమ చిత్రానికి స్వర్ణ పతకము అనేక నగదు బహుమతులు కలవు

చిత్రములు పంపుటకు ఆఖరు తేది 31 1 86 పూర్తి వివరములకు ఎంట్రి ఫారములకు స్వంత చిరునామా గల కవరుతో శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ వ్యవస్థాపక కార్యదర్శి నవరంగ్ చిత్రకళా నికేతన్ వెల్లటూరు - 522257 వయా - తెనాలి గుంటూరు జిల్లా అను చిరునామాకు రాయవచ్చును

జ్యోతిర్మయి స్మారక అవార్డు

ఓ అమ్మ కథ మరో మలుపు రాధాకళ్యాణం పెళ్ళిచూపులు మూడుముళ్ళు దేవాంతకుడు చిత్రాలకు పాటలు దీప్తి బావన దివ్వెలు అనే కవితా సంపుటాలు సంగిత అనే పాటల పుస్తకం రాసిన కవయిత్రి కీ శే శ్రీమతి జ్యోతిర్మయి పేరిట స్మారక అవార్డును ఒక దానిని నెలకొల్పుతున్నట్లు ఆమె భర్త శ్రీ కొంపెల్ల విశ్వం తెలియజేశారు కవులు కవయిత్రులు 1983 – 84లో పుస్తక రూపంలో వెలువరించిన తమ కవితా సంపుటాలను మూడేసి ప్రతుల చొప్పున కొంపెల్ల విశ్వం 11 కోడంబాకం హైరోడ్ మద్రాసు –600034 అనే చిరునామాకి 31 జనవరి 1986 లోగా పంపాలి ఎంపిక చేసిన కవితా సంపుటికి జ్యోతిర్మయి స్మారక అవార్డు (వెయినూట పదహార్లు నగదు కవి ...తా ...ం) అందచేయబడుతుంది

కార్టూన్ల పోటీ

సింహపురి వ్యంగ్య చిత్రకారుల సమాఖ్య (నెల్లూరు) వారు ద్వితీయ కార్టూన్ల పోటి నిర్వహిస్తున్నారు ప్రవేశ రుసుములేదు కార్టూన్లు 10x8 అంగుళాలు సైజులో మూడు అంతకుమించి పంపవలసిందిగా కోరుతున్నారు ఒక మొదటి బహుమతి రు 150 రెండు రెండవ బహుమతులు ఒక్కొక్కటి రు 100 నాలుగు మూడవ బహుమతులు ఒక్కొక్కటి రు 50 ల చొప్పున నగదు బహుమతులు ఉంటాయి అవి కాక మరికొన్నింటికి ప్రశంసా పత్రాలు లభిస్తాయి కార్టూనిస్టులు తమ కార్టూన్లని జనవరి 31 లోగా కార్యదర్శి సింహపురి క్రోక్విల్లర్స్ 1 114 చిన్న పడుగుపాడు కొవ్వూరు - 524137 నెల్లూరు జిల్లాకి పంపవచ్చు

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ నాటిక పోటీలు

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ విశాఖపట్నం వారు డిశెంబరు 7 నుండి 10 వరకూ నిర్వహించిన నాటిక పోటీలలో అద్దం మీద ఆవగింజ ఉత్తమ ప్రదర్శన బహుమతిని పొందింది దీని రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు ఉత్తమ రచన బహుమతిని దర్శకత్వం వహించిన కె చంద్రమౌళి ఉత్తమదర్శక బహుమతిని అందుకున్నారు హెల్ప్ హెల్ప్ హెల్ప్ నాటిక ద్వితీయ బహుమతిని ఇల్లు అలికిన ఈగ తృతీయ బహుమతిని పొందాయి ఉత్తమ నటునిగా చలపతిరావు (హెల్ప్ హెల్ప్ హెల్ప్) ఉత్తమ హాస్య నటునిగా ఆర్ నర్సింగరావు (హెల్ప్ హెల్ప్ హెల్ప్) ఉత్తమ కేరక్టర్ ఏక్టర్‌గా బి వి సుబ్బారావు (ఈ రూపాయి చెల్లుతుందా?) ఉత్తమ సహాయ నటునిగా బి నాగేశ్వరరావు (గడిక తాళం) అవార్డులు పొందేరు ఉత్తమ రంగాలంకరణకు ఇల్లు అలికిన ఈగకు ప్రశంసలు లభించేయి □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 3, Editor S Radhakrishna
Phones Business 61247, 61248, Editorial 75667

బంగారం, సబ్బులలో బంగారం!
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్



సూపర్ 777 తో అన్నిటికంటే ఎక్కువ నురుగు, ఉతుకు, మెరుపు, తెలుపు, పరిమళం మరియు పొదుపు! అందుకే సూపర్ 777 డిటర్జెంట్ బార్ ఉతికే సబ్బులన్నిటిలో బంగారం!



ప్రపంచపు నం 1 పసుపు రంగు డిటర్జెంట్ బార్

సూపర్ 777

అన్నిటికంటే ఎక్కువ పొదుపు మరియు గొప్ప ఉతుకు
ఇస్తుందనే పొగడ్త కేవలం పొగడ్త కాదు హామీ కూడా!

ఎడద కోరికల భవంతి! ఎన్నో మమతల సంక్రాంతి!



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
21-30, January, '86

